


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 248 పేజీలు: 8+16 వెల: 6.50


ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే: ఖమేనీ 5లో

సిఎం నివాసం ఖాళీ చేసిన కేజ్రీవాల్

## తిరుమల లడ్డూపై స్వతంత్ర 'సిట్'



### కల్తీ నెయ్యి వివాదంపై తాజా దర్యాప్తు

ఐదుగురు సభ్యులతో ఏర్పాటుకు సుప్రీం కోర్టు ఆదేశం

సిబిఐ నుంచి ఇద్దరు, ఏపి ప్రభుత్వం నుంచి ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు

సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి. జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సిబిఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకు >>2

# దద్దరిల్లిన దండకారణ్యం

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



## 36 మంది నక్సల్స్ హతం



వార్షికోత్సవాల వేళ మావోయిస్టులకు ఎదురు దెబ్బ

ఎకె 47, పెద్ద సంఖ్యలో తుపాకులు, మందుగుండు స్వాధీనం

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటన

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని మావోయిస్టులకు కంచుకోట ప్రాంతమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో సుమారు 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొంతమంది మావోయిస్టులకు గాయాలైనట్లు తెలిసింది. మావోయిస్టులు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో ఆ దిశగా అడుగులు వేశారు. దండకారణ్యంలోని అటవీ ప్రాంతాలలో భారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ క్రమంలో అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో మావోల డెన్‌పై దాడికి దాగారు.

ఛత్తీస్‌ఘడ్‌లోని మావోయిస్టులపై మరోసారి భద్రతా బలగాలు విరుచుకుపడ్డాయి. నారాయణ్‌పూర్ దంతెవాడజిల్లా సరిహద్దు అటవీ ప్రాంతమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో నారాయణపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ కోబ్రా డీఆర్జీ బస్తర్ ఫైటర్స్ బలగాలు >>2

మావోయిస్టు ఖిల్లాను బద్దలు కొట్టిన పోలీసు బలగాలు 6లో

## రేపు హస్తినకు సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు4:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబరు 6న ఢిల్లీకి వెళ్లనున్నారు. వరద నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి మరోసారి సమగ్ర నివేదిక అందించనున్నారు. అనంతరం కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర హోంమంత్రుల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి సిఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే అవకాశం ఉంది. సమావేశం తర్వాత కాంగ్రెస్ పెద్దలను కలవనున్నారని తెలుస్తోంది. తెలంగాణలో సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు >>2

## ఒలింపిక్స్ లక్ష్యంగా కొత్త క్రీడా విధానం

- 14 క్రీడలతో స్పోర్ట్స్ వర్సిటీ
- 'స్కిల్' తరహాలోనే పిపిపి మోడల్‌లో నిర్వహణ
- యువతకు ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ
- కొత్త పాలసీ ముసాయిదాపై సిఎం రేవంత్ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు4:** అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టు కొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకో వాలని చెప్పారు.అధికారులు తయారు చేసిన కొత్త స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలకు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించారు. వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే



శుక్రవారం సచివాలయంలో కొత్త క్రీడావిధానంపై సమీక్ష జరుపుతున్న సిఎం రేవంత్. చిత్రంలో జితేందర్ రెడ్డి

క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పిపిపి మోడల్లో నిర్వహించాలన్నారు.ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి చైర్మన్ను నియమించాలని,యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలని సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 >>2

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ ముగిసింది. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వుచేసింది. గ్రూప్-1 నోటిఫికేషన్‌తోపాటు, ప్రిలిమ్స్ కీని సవాల్ చేస్తూ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు కాగా.. పిటిషన్లపై జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. గురువారం హైకోర్టులో జరిగిన వాదనల సందర్భంగా.. గ్రూప్-1 పరీక్షల కీపై అభ్యంతరాలను స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్టుల వారీగా నిపుణుల కమిటీకి పంపి.. వారు ఆమోదించిన తరువాతనే ఫలితాలను విడుదల చేసినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైకోర్టుకి నివేదించింది.

త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని, ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్రనష్టం కలుగుతుందని పేర్కొంది. గ్రూప్-1 పోస్టుల భర్తీ నిమిత్తం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్‌ను జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోక >>2

## క్రిమినల్ కేసుల విచారణలో సహకరించని తెలంగాణ సర్కార్

-'సుప్రీం' కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** క్రిమినల్ కేసుల విచారణలో తెలంగాణ సర్కారు సరైన సహకారం అందించడం లేదని సుప్రీం కోర్టు శనివారం నాడు విచారం వ్యక్తం చేసింది. బిఆర్ఎస్ హయాంలో తనపై కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ మాజీ నేత వట్టె జానయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ హృషికేష్ రాయ్, ఎస్‌విఎస్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఇటీవల సుప్రీం కోర్టు నోటీసుల నేపథ్యంలో శనివారం నాటి విచారణకు డిజిపి జితేందర్ వర్చువల్‌గా హాజరయ్యారు. ఛార్జిషీట్‌లో తేదీలను పేర్కొనకపోవడం వల్ల అధికారుల పొరపాటు జరిగిందని, అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని డిజిపి కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాసిక్యూషన్‌కు ప్రభుత్వ న్యాయవాదికి మధ్య కమ్యూనికేషన్ గ్యాప్‌ను పూడ్చడంపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా డిజిపి జితేందర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

# ధరణి రద్దు చేసి త్వరలో కొత్త చట్టం

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల పాలిట గుదిబండగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి త్వరలో కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. శుక్రవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా కొత్త చట్టాన్ని తెస్తామన్నారు. కొత్త ఆర్ఓఆర్ చట్టం రూపకల్పనలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గాలికి వదిలేసిందనీ, దసరా పండుగలోపే అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు చేశామనీ, ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈనెల 7వ తేదీతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు పూర్తి అవుతుందన్న మంత్రి పొంగులేటి రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలను డిజిటల్ కార్డుకు అనుసంధానం చేస్తామని వెల్లడించారు. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామనీ, రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదకు ఇల్లు అందిస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణి చేస్తామనీ, రుణ మాఫీ కాని రైతులకు త్వరలో రూ.13 వేల కోట్లను విడుదల చేస్తామని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ రైతులకు ఇచ్చింది రూ.15 వేల కోట్లు మాత్రమేననీ, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి విమర్శించారు.



## బాసర త్రిపుల్ ఐటీ చీఫ్ వార్డెన్‌పై వేటు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బాసర త్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న చీఫ్ వార్డెన్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఆయనపై వేటు వేస్తూ నిర్ణయం తీసుకుంది. విధుల నుండి తొలగించాలని ఈ మేరకు ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా బాసర త్రిపుల్ ఐటీలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటించింది. కనీస సౌరకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. అంతే కాకుండా ప్రధానంగా చీఫ్ వార్డెన్ పిల్లలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు చీఫ్ వార్డెన్‌పై అధికంగా ఫిర్యాదులు రావడంతో అతనిని విధుల నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక ట్రిపుల్ ఐటీలో ఫ్యాకల్టీ కొరతతో పాటు, సరిపడా కేర్‌టేకర్లు లేరని విద్యార్థులు కమిషన్‌కు వివరించారు. కాగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణకు వస్తున్నట్లుగా ముందస్తు సమాచారం అందించినా చీఫ్ వార్డెన్ గైర్హాజరు కావడాన్ని కమిషన్ సీరియస్‌గా తీసుకుంది.

# హైదరాబాద్‌కు నలుగురు మేయర్లు!

## జిహెచ్‌ఎంసి విస్తరణకు యత్నం

మూసీ ప్రక్షాళనకు వెయ్యి కోట్లు రుణం తీసుకున్న గత ప్రభుత్వం

అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌లో మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** మూసీని ప్రక్షాళన చేస్తామని జైకా నుంచి రూ.వెయ్యికోట్లు రుణం తీసుకున్న బిఆర్ఎస్ నాయకులు అధికారం పోగానే మూసి ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని రోడ్లుభవనాలు,సిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసిసి నోవాటెల్‌లో జరిగిన అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మూసి పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం తగదని హితవు చెప్పారు. స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం,రాష్ట్ర సుస్థిరాభివృద్ధికోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకొంటున్నామని అన్నారు. గత పదేళ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని ఆయన వివరించారు. ప్రపంచ >>2



శుక్రవారం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న మంత్రి కోమటి రెడ్డి



## మేడిగడ్డపై నేటి నుంచి విజిలెన్స్ విచారణ

హాజరు కావాలని ఇంజినీర్లకు నోటీసులు

ఆరు నెలలుగా స్తంభించిన విచారణ

**హైదరాబాద్, అక్టోబరు4,ప్రభాతవార్త:** మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ శనివారం నుంచి మళ్లీ మొదలు పెట్టేందుకు ఇంజనీర్లకు విచారణకు హాజరుకావాలని ఆదేశిస్తూ నోటిసులు జారీచేసింది. విజిలెన్స్ డిజి రాజీవ్‌రతన్ చనిపోవడంతో మేడిగడ్డపై విచారణ గత ఆరునెలలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. మేడిగడ్డ వైఫల్యంపై మధ్యంతర నివేదికను ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కోసం ఏర్పాటు చేసిన అసెంబ్లీ సమావేశాలలో రాజీవ్ రతన్ నివేదించారు. అనంతరం ఆయన ఆకస్మికంగా మృతి చెందడంతో పూర్తి నివేదికపై కూడా అనిశ్చితి ఏర్పడింది. కాళేశ్వరంపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కూడా విజిలెన్స్ నివేదిక కోసం సమన్ చేయగా విజిలెన్స్ ఇంచార్జీ ఆఫీసర్‌గాఉన్న సివి ఆనంద్ జస్టిస్‌కు అందజేశారు. ఇటీవల నగర కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డికి విజెలెన్స్ బాధ్యతలు అప్పగించడంతో ఆయన శనివారం నుంచి విచారణ మొదలు పెట్టారు. మాజీ ఇఎన్‌సి మురళీధర్, ఒ అండ్ ఎం ఇఎన్‌సి నాగేందర్‌రావు, సిడివో ఉండి ప్రస్తుతం ప్రాజెక్టుల చీఫ్‌గా శ్రీనివాస్, వర్క్ అండ్ అకౌంట్స డైరెక్టర్ ఫణిభూషణ్‌శర్మ, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అజ్మల్ ఖాన్‌లు శనివారం సోమవారం, మంగళవారం వచ్చి హాజరు కావాలని విజిలెన్స్ >>2



శుక్రవారం రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో బ్రహ్మకుమారీల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# నలుగురు మేయర్లు!

>> వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్‌కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన అవసరం ఉందని వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనడానికి దీటుగా మౌళిక వసతులు విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జిహెచ్‌ఎంసీలో జనాభా భారీగా పెరిగిందని, అందుకే మహానగరాన్ని విభజించి నాలుగు మేయర్ స్థానాలు ఏర్పాటు చేయాలనే అంశం పరిశీలనలో ఉందని కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ రూపురేఖలు మార్చేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకొందని మంత్రి చెప్పారు. రోడ్లు ఆర్‌ఒబి, ఆర్‌యుబి కొత్తలింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అర్బన్ ఏరియాలో కర్బన వ్యర్థ పదార్థల నిర్వహణ సవాల్ విసురుతున్నదని మురుగునీరు ఎస్‌టిపిలు నిర్మించి మెరుగైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఓ ఆర్ ఆర్ పరిధిలో దాదాపు 40శాతం జనాభా నివసిస్తున్నదని, 2028 నాటికి 50శాతం ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లో నివాసం ఉండే అవకాశం ఉందని చెప్పారు. దీనికి అనుగుణంగా హైదరాబాద్‌లో పట్టణ విస్తరన మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతలలో అపరిమిత ఫ్లోర్‌స్పేస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అందుకు అనుగుణంగా అగ్నిమాపక వ్యవస్థలు ఆధునీకరణ చేయాల్సి ఉందని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, మౌళిక వసుతుల సౌకర్యాల కల్పనఅంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నట్లు తెలిపారు.

ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మార్ట్ ప్రొయాక్టివ్ ఎఫిషియంట్ ఎఫెక్టివ్ డెలివరీ (స్పీడ్) వంటి 19 ప్రాజెక్టులను వేగవంతగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లుగా తెలిపారు. అందులో భాగంగానే మూసి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, కొత్త విమానశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్స్, మెట్రో విస్తరణ, జిహెచ్‌ఎంసి పునర్వ్యవస్థీకరణ సికిందరాబాద్ ఇతర నగరాలలో ఎలివేటెడ్ కారిడార్లు, రీజినల్ రింగ్‌రోడ్, ఉస్మానియా నూతన భవన నిర్మాణం పిపిపి మోడల్ పార్కింగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు, హైకోర్టు భవనం కొత్తది నిర్మించడం వంటి అనేక ప్రాజెక్టులు చేపట్టామని ఆయన వివరించారు.

హైదారబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత నివాస యోగ్యమైన ప్రాంతంగా మార్చడానికి 10వేల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టామని ఆయన తెలిపారు. నెట్ జిరో ఎమిషన్ లక్ష్యంగా హైదరాబాద్‌ను తీర్చి దిద్దడానికి వరల్డ్‌బ్యాంకు సహకారంతో చేపడు తున్నామని చెప్పారు. యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా రూపొందించి వారి ఆదాయామార్గాలను పెంచడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. స్కిల్‌సెంటర్లు ఏర్పాటు చేయడం ప్రజల జీవనప్రమాణాలు పెంచడం ప్రజలు వివిధ సంస్థల భాగస్వామ్యంతో సమిష్ఠిగా శ్రమించి తెలంగాణ ప్రగతి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా చీఫ్ పొలిటికల్ ఎకనామిక్ సెక్షన్ విభాగానికి చెందిన కాన్సులేట్ జనరల్ ఫ్రాంక్ పిటల్లూటో ఫోనిక్స్ గ్రూపు చైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ విసి పూనం కశ్యప్ రాంబాబు బురుగు, ఆసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్ పాల్గొన్నారు.

# కొత్త క్రీడా విధానం

>> కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో పొందుపరిచారు.

గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలున్నాయని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని అధునాతనంగా అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ స్పోర్ట్ హబ్ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ లాంటివన్నింటినీ గుర్తించి... ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారికి చదువులకు ఆటంకం లేకుండా... అటు జాతీయ స్థాయి... అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన ప్రావీణ్యం నేర్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మన ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితులతో పాటు... మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వాలని అప్రమత్తం చేశారు.

దేశ విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించా లని, అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోవాలని చెప్పారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పత కాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకా లకు స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీల్లో విజయం సాధించిన వారికి ఎంత ప్రోత్సాహకం అందించాలి. ఎవరికి ఉద్యోగం ఇవ్వాలి. అనే మార్గదర్శకాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. ముసాయిదాకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు మార్పులు చేర్పులను సూచించారు.

**సిఎం వద్ద జరిగిన సమాశంలో పాల్గొన్న సలహాదారులు, అధికారులు**

సిఎం వద్ద జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, జితేందర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, క్రీడలు, యువజన అభ్యున్నతి శాఖ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సిఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ తీర్పుపై

# రివ్యూ పిటిషన్ కొట్టివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు4:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ తీర్పుపై రివ్యూ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. తీర్పుని సమీక్షించాలని కోరుతూ 30 పిటీషన్లుదాఖలయ్యాయి. వాటిపైన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆ పిటీషన్లను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దాఖలైన అన్ని పిటిషన్లు పరిశీలించాం. తీర్పును సమీక్షించాల్సిన పరిస్థితులు కనిపించలేదు. అందుకే వాటిని కొట్టివేస్తున్నాం' అని కోర్టు పేర్కొంది. సిజేఐ నేతృత్వంలోని ధర్మాసనం 6:1 ఆధిక్యంతో తీర్పును వెలువరించింది.

ఎస్సీల వర్గీకరించి అదే వర్గంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక కోటాలు కల్పించడానికి పచ్చ జెండా ఊపింది. తీర్పును సమీక్షించాలని దాఖలైన పిటీషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## పాక్‌లో ఇంటర్నెట్‌సేవలు బంద్

**ఇస్లామాబాద్, అక్టోబరు 4:** పాకిస్థాన్ వ్యాప్తంగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కి మద్దతుగా ఆయన విడుదలను కోరుతూ పెద్ద ఎత్తున ఆందోలనచేసే అవకాశం ఉండటంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లుచేసింది. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులురాజధాని ఇస్లామాబాద్‌లోకి రాకుండా నిరోధించేందుకు శుక్రవారం బందోబస్తు నియంత్రణ చర్యలుచేపట్టారు. అంతేకాకుండాఇంటర్నెట్ సేవలు కూడా బంద్‌చేసారు.




శుక్రవారం ఇండో-పసిఫిక్ ప్రాంతీయ చర్చలలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# లడ్డూపై స్వతంత్ర 'సిట్'

>> న్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. మొత్తం అంశాన్ని పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు చెందిన విషయం, దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు. కాబట్టి సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది అని చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన వైకాపా ఎంపీ, టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనపై విజిలెన్స్ విచారణ అంశాన్ని దాచిపెట్టారు. విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకు ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విక్రమ్ సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపైం కేంద్ర తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30 కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దేశ సర్వోన్నత న్యాయస్దానం ఆదేశాలను అనుసరించి నూతనంగా స్వతంత్ర విచారణ కోసంగా సిట్‌ను ఈ రాత్రికే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది.

# 36 మంది నక్సల్స్ హతం




ఎటపాక మండలంలో వెలసిన పోస్టర్

>> సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు సమావేశం అయిన ప్రాంతానికి చేరుకోవడంతో భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు కాల్పులకుదిగడంతో ప్రతిగా భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురు మధ్య సుమారు రెండు గంటలకు పైగా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన పోలీసులు 36 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. ఒక ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందుగుండి సామాగ్రి నిత్యావసర వస్తువులు లభించాయి. ఈ ఎదురుకాల్పుల్లో మరికొంతమంది మృతిదేహాలు లభించే అవకాశం ఉందని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ మీడియాకు తెలిపారు. తప్పించుకున్న మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మరికొంతమంది గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజీ ఐజీ సుందర్‌రాజ్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**కలకలం రేపిన వాల్‌పోస్టర్‌లు**

తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు మండలం అయిన ఎటపాక మండలంలో మావోయిస్టు వాల్‌పోస్టర్‌లు కలకలం రేపాయి. మావోయిస్టు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని వాల్‌పోస్టర్‌లో పేర్కొని ఉంది. భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో మావోయిస్టు పోస్టర్‌లు వెలవడం అలజడి నెలకొంది.

# సిఎం రేవంత్

>> వరదలు రావడంతో రూ.10వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం తేల్చింది. కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటించింది. తక్షణ సాయం కింద తెలుగు రాష్ట్రాలకు కలిపి రూ.3300 కోట్లు రిలీజ్ చేసింది. మళ్లీ ఇటీవల కేంద్రం 14 రాష్ట్రాలకు 5వేల 858 కోట్ల ఎన్డీఆర్‌ఎఫ్ నిధులు విడుదల చేసింది. అందులో తెలంగాణకు కేవలం వరద సాయం కింద రూ.416.80 కోట్లు విడుదల చేసింది. కేంద్రం తెలంగాణకు అరకొర వరద సాయం ప్రకటించడంతో సిఎం రేవంత్‌రెడ్డి మరోసారి కేంద్రానికి నివేదిక ఇవ్వడానికి ఢిల్లీ వెళ్లనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి,
స్వాతి రా.9.02,
వర్జ్యం రా.3.45-5.32
దు.ఉ.6.06-7.42,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.15-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

# హైకోర్టులో తీర్పు రిజర్వు

>> పోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వాటిపై న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్ రెడ్డి, టీజీపీఎస్సీ తరపున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపిస్తూ పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6470 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించిందన్నారు. ప్రధానంగా ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకుని కమిటీ సిఫారసుల మేరకు రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేశారన్నారు. మిగిలిన వారు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా కోర్టును ఆశ్రయించారని తెలిపారు. రెండోసారి నోటిఫికేషన్ జారీని సవాల్ చేసిన అభ్యర్థితోపాటు కీని సవాల్ చేసిన పిటిషనర్లలో ముగ్గురు మెయిన్స్‌కి అర్హత సాధించారన్నారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా ఆలోచించి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని, ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులైనట్టు కాదన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని.. పిటిషన్లను కొట్టివేయాలని టీజీపీఎస్సీ తరపు న్యాయవాదులు కోరారు. వాదనలు పూర్తికాకపోవడతో తదుపరి విచారణను న్యాయమూర్తి శుక్రవారికి వాయిదా వేశారు. శుక్రవారం పిటిషనర్ల తరపున న్యాయ వాదులు వాదనలు వినిపిస్తూ.. 2022లో జారీ చేసి నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్‌ను జారీ చేయడం చెల్లదని, ప్రాథమక కీలో తప్పులున్నాయని వాటిని సవరించాలన్న అభ్యంతరాలను కూడా పట్టించుకోలేదని కోర్టుకు తెలిపారు. టీజీపీఎస్సీ వెలువరించిన తుది కీలో కూడా 7 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఉన్నాయని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ ప్రశ్నలను తొలగించి తాజా కీని రూపొందించి అభ్యర్థుల తుది జాబితాను సిద్ధం చేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది.

# నేటి నుంచి విజిలెన్స్ విచారణ

>> అదనపు ఎస్పీ సమన్‌లు పంపారు. నీటిపారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఈ లేఖను అందుకోగానే వారికి కూడా తమ తరుపున విచారణకు హాజరుకావాలని మరోరిమైండర్‌తో అలర్టుచేశారు. మేడిగడ్డకు మాత్రమే విజిలెన్స్ విచారణ ఇప్పటివరకు రాజీవ్ రతన్‌హయంలో జరిగింది. ఇప్పుడు పూర్తిగా కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ వైఫల్యంపై విచారణ జరిగే అవకాశం ఉంది. జస్టిస్ ఘోష్ కూడా విజిలెన్స్‌నుంచి మొత్తం మూడు బ్యారేజిల నివేదికను ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ మొదలు పెడుతూనే సీనియర్ ఇంజనీర్లను విచారణకు పిలిచింది. పూర్తి నివేదిక త్వరగా అందజేయాలనే జస్టిస్ పిసిఘోష్ సూచనమేరకు నీటిపారుదల శాఖలో కీలకమైన రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటి, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజనీర్లను విచారణ చేయాలని విజిలెన్స్ నిర్ణయించింది. మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్ కుంగడంపై విజిలెన్స్ ఇప్పటికే వివిధ అంశాలపై నివేదిక అందజేసింది. ముఖ్యంగా కాఫర్ డ్యామ్ శిథిలాలు తొలగించకపోవడం వాటి అవశేషాలతో నీటి ఒత్తిడిపెరగం, భూభౌతిక స్థితి పై కూడా సమగ్రంగా అంచనా వేయకపోవడం నిర్వహణ లోపాలు వంటి తొమ్మిది అంశాలలో వైఫల్యాలను అదే విధంగా కాంట్రాక్టు సంస్థకు పనిపూర్తిచేయ కున్నా పూర్తిచేసినట్లు ధృవీకణ ఇచ్చి బ్యాంకు గ్యారెంటీ తీసుకొనేందుకు సహకరించిన ఇంటి దొంగల తీరునుకూడా నివేదికలో సమగ్రంగా వివ రించారు. మిగిలిన అంశాలపైన విచారణ ముగించి, తుది నివేదికను ఇప్పటికే అందజేయ నుంది ఇందులోభాగంగానే స్టేట్‌లెవలన్ స్టాండింగ్ కమిటిలో ఉన్న మాజీ ఇఎన్‌సి మురళీధర్ ఓ అండ్ ఎం ఇఎన్‌సి నాగేందర్ మళ్లీమళ్లీ హాజరుకాబోతుం డటంతో ఆసక్తి నెలకొంది.

## వార్తాఫలం

**మేషం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్య కరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** అందరిని మాటలతో ఆకట్టు కొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**కర్కాటకం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**సింహం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు, వస్త్రాలాభాలు.

**కన్య :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 757704
2nd Prize Rs.7000/- 25810
3rd Prize Rs.3500/-
05054 07161 19146 19855 25468
31880 68407 68817 73545 94909
4th Prize Rs.200/-
0403 0818 0836 4298 4590
4728 7582 9070 9071 9791
5th Prize Rs.100/-
0104 1257 2251 4154 4839
4865 5995 6704 9379 9498
6th Prize Rs.50/-
0039 1281 4047 5301 6771 8520
0087 1439 4089 5344 6787 8555
0113 1648 4210 5565 6789 8568
0125 1683 4306 5783 6816 8706
0258 1762 4337 5921 7055 8858
0311 1863 4362 5950 7098 8899
0312 2099 4417 6025 7118 8904
0333 2185 4572 6074 7174 9496
0381 2343 4635 6113 7361 9552
0481 2765 4639 6180 7503 9568
0585 3008 4642 6295 7565 9796
0646 3261 4976 6368 7623 9799
0695 3275 5076 6472 7803 9833
0730 3474 5116 6540 7883 9955
0936 3509 5244 6614 8246 9964
0998 3712 5272 6652 8353
1106 3808 5292 6697 8498

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 813018
2nd Prize Rs.7000/- 79137
3rd Prize Rs.3500/-
02765 06857 08800 09788 29537
34464 43021 47806 51524 79362
4th Prize Rs.200/-
0339 2261 2426 5625 6947
7034 7884 8027 8748 9533
5th Prize Rs.100/-
0477 0596 1394 1797 3755
5052 7056 8036 9051 9861
6th Prize Rs.50/-
0084 1504 3080 5129 7088 8109
0090 1518 3214 5436 7097 8293
0179 1618 3302 5453 7223 8578
0405 1655 3381 5486 7252 8701
0582 1720 3489 5509 7287 8923
0681 1726 3513 5674 7389 8959
0718 1905 3634 5786 7421 9021
0755 2282 3772 5798 7431 9023
0813 2350 4204 6041 7436 9030
0821 2371 4305 6114 7566 9199
1006 2372 4418 6322 7613 9274
1111 2665 4430 6477 7622 9308
1116 2725 4542 6550 7732 9605
1151 2804 4720 6665 7744 9748
1175 2882 4734 6842 7843 9883
1364 2901 4743 6908 7864
1459 2997 5070 7059 7974

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 461381
2nd Prize Rs.7000/- 98039
3rd Prize Rs.3500/-
13395 13926 21008 38457 63553
67747 72861 75352 83468 92961
4th Prize Rs.200/-
0275 3161 3580 4095 4478
5733 6463 7873 7880 8784
5th Prize Rs.100/-
1177 2940 3656 3705 4040
5457 5796 6293 7622 8198
6th Prize Rs.50/-
0040 1334 3505 5424 6965 8380
0110 1379 3545 5512 6976 8382
0122 1884 3654 5672 7198 8446
0157 1937 3682 5756 7213 8606
0400 1954 3683 5771 7396 8754
0449 1998 3998 5893 7407 8842
0596 2141 4053 5910 7420 8881
0639 2265 4185 5960 7447 8902
0662 2354 4266 6207 7588 9025
0727 2418 4444 6247 7771 9036
0806 2618 4511 6329 7787 9140
0837 2688 4680 6336 7823 9427
0871 2868 4759 6343 7857 9486
1129 2890 5046 6376 7936 9539
1221 2943 5059 6632 8116 9961
1222 3169 5244 6703 8224
1237 3463 5263 6836 8257

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 577638
2nd Prize Rs.7000/- 67559
3rd Prize Rs.3500/-
01637 22333 23909 37261 55091
56168 58214 63292 64658 95384
4th Prize Rs.200/-
1520 1617 2719 4420 6292
7523 8022 8272 8690 8991
5th Prize Rs.100/-
0094 0642 4540 4813 7137
8966 9235 9261 9346 9364
6th Prize Rs.50/-
0122 1842 4260 5843 7339 8993
0146 2131 4322 5961 7368 9021
0165 2254 4580 6110 7380 9076
0179 2520 4608 6122 7396 9122
0240 2571 4628 6224 7507 9145
0339 2588 4924 6397 7750 9317
0409 2725 5094 6548 7772 9377
0414 2780 5133 6660 7816 9466
0790 2845 5170 6673 8006 9623
0915 3086 5228 6678 8129 9625
0942 3186 5325 6764 8230 9775
0982 3336 5399 6794 8303 9882
1420 3468 5461 6916 8361 9921
1490 3650 5671 7152 8582 9923
1497 3673 5766 7186 8725 9998
1609 3894 5771 7276 8736
1755 4146 5773 7280 8890

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 296724
2nd Prize Rs.7000/- 83692
3rd Prize Rs.3500/-
10297 20254 45956 55493 68410
71543 78266 80173 88061 96607
4th Prize Rs.200/-
2988 6092 7149 7517 7886
8481 9021 9114 9855 9862
5th Prize Rs.100/-
0129 1051 1335 2427 2597
3537 3932 5776 5859 5897
6th Prize Rs.50/-
0014 1293 2584 3793 6171 8190
0065 1301 2642 3813 6196 8566
0171 1740 2777 3957 6429 8597
0189 1805 2888 4110 6539 8664
0195 1828 2957 4468 6639 8841
0270 1844 3050 4508 6667 8857
0366 1856 3075 4626 6717 8913
0540 1889 3194 4694 6837 8917
0599 2040 3301 4828 6851 9157
0862 2048 3441 4898 6990 9317
0904 2071 3463 5024 7669 9695
1027 2093 3480 5418 7694 9712
1034 2121 3502 5459 7923 9739
1057 2164 3647 5867 7984 9766
1084 2347 3659 5899 8120 9922
1090 2412 3703 6150 8129
1240 2476 3786 6165 8179

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 178582
2nd Prize Rs.7000/- 90897
3rd Prize Rs.3500/-
06877 13026 17669 21226 30291
62539 78108 86165 92487 99104
4th Prize Rs.200/-
1302 1853 2856 4138 4227
4350 4802 7808 8866 9344
5th Prize Rs.100/-
0577 2008 4025 4204 4583
6466 7235 9000 9345 9539
6th Prize Rs.50/-
0011 1435 2918 4433 6321 7928
0217 1633 2930 4867 6406 8318
0327 1804 3178 5069 6535 8377
0364 2076 3311 5098 6701 8532
0443 2136 3468 5149 6732 8569
0474 2146 3603 5193 6818 8580
0508 2322 3617 5230 6841 8691
0648 2408 3656 5231 6993 8756
0784 2515 3684 5374 7228 9040
0788 2699 3767 5440 7320 9054
0829 2707 3779 5478 7356 9106
0871 2736 3873 5764 7388 9287
0936 2749 4014 5841 7422 9654
1056 2759 4029 5885 7489 9734
1280 2805 4054 5920 7827 9869
1317 2872 4385 5923 7884
1325 2877 4409 6234 7918

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 955341
2nd Prize Rs.7000/- 07920
3rd Prize Rs.3500/-
05616 21447 27679 32567 68861
71297 75212 87534 98378 99571
4th Prize Rs.200/-
0194 0323 0996 2365 4147
4932 7028 7105 7186 7486
5th Prize Rs.100/-
0046 0687 1812 2322 2402
2564 3169 3661 5240 7907
6th Prize Rs.50/-
0004 1499 3590 5342 7222 8850
0010 1628 3634 5527 7228 8875
0013 1705 3712 5612 7270 8971
0140 2008 3827 5617 7339 9152
0297 2258 3981 5714 7428 9201
0326 2291 4034 5836 7590 9352
0372 2476 4162 5908 7674 9356
0438 2636 4184 5963 7676 9572
0455 2736 4490 6065 7755 9612
0658 2811 4594 6158 7793 9655
0897 2851 4685 6265 7805 9669
0943 2877 4710 6311 8073 9778
1007 2903 4870 6422 8248 9817
1227 2929 4950 6530 8278 9946
1325 3060 4959 6870 8597 9955
1416 3159 5017 7112 8622
1495 3314 5182 7217 8787

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 156281
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
02792 11564 22570 45272 62989
72872 86262 88524 94353 97115
4th Prize Rs.200/-
1229 4234 4368 5486 5750
6695 7388 9125 9579 9600
5th Prize Rs.100/-
0462 0558 2258 5421 5660
7376 9117 9570 9684 9996
6th Prize Rs.50/-
0195 2011 3657 5417 7162 8582
0198 2112 3681 5504 7198 8783
0270 2141 3763 5509 7278 8859
0274 2334 3793 5622 7297 8878
0326 2563 3918 5700 7587 8918
0337 2606 4309 6056 7613 8974
0341 2621 4452 6148 7758 8980
0412 2632 4497 6167 7771 9382
0576 2728 4584 6173 7786 9602
0586 2863 4731 6187 7882 9621
0780 2975 4782 6282 7898 9675
0996 3069 4814 6365 8025 9820
1199 3256 5049 6394 8147 9870
1275 3402 5178 6527 8273 9889
1285 3472 5183 6541 8448 9941
1557 3532 5246 7042 8464
1670 3540 5264 7071 8580

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 147994
2nd Prize Rs.7000/- 80028
3rd Prize Rs.3500/-
02592 15118 23434 47585 50754
65843 71458 77102 93828 95780
4th Prize Rs.200/-
0054 1525 1552 4161 5365
5812 7502 8193 8330 9502
5th Prize Rs.100/-
1059 2191 2427 3859 4368
5025 5956 7019 8392 8830
6th Prize Rs.50/-
0096 1704 3202 4365 6106 8247
0123 1724 3208 4369 6346 8554
0184 1930 3215 4388 6807 8636
0213 1931 3458 4575 6811 8736
0273 1950 3478 4656 6862 8778
0287 1997 3543 4950 6981 8843
0303 2177 3575 4976 6983 8972
0387 2180 3616 5153 7264 9085
0816 2195 3698 5249 7456 9116
0918 2369 4038 5457 7459 9230
0949 2513 4040 5468 7478 9475
0958 2699 4124 5475 7548 9542
1056 2816 4168 5616 7728 9572
1076 2835 4177 5850 7748 9626
1099 2933 4264 5896 7851 9943
1335 3082 4308 6030 7896
1646 3153 4339 6093 8062

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 653372
2nd Prize Rs.7000/- 48267
3rd Prize Rs.3500/-
14422 16612 16868 31585 45528
52468 58081 78814 85318 97619
4th Prize Rs.200/-
0029 3403 4306 5058 5115
5402 5739 7168 8765 9942
5th Prize Rs.100/-
0727 1223 1688 2008 2296
2362 6494 6529 7275 8960
6th Prize Rs.50/-
0046 1787 3532 5281 6683 8567
0166 1820 3707 5330 6855 8703
0175 1888 3762 5373 6897 8894
0179 1996 3942 5384 6988 8997
0314 2048 4089 5644 7289 9072
0498 2111 4121 5714 7333 9158
0594 2177 4256 5796 7417 9161
0678 2375 4290 5970 7657 9244
0796 2538 4374 6036 7796 9301
0926 2648 4379 6074 7965 9423
1000 2689 4796 6376 8173 9461
1147 2805 4906 6387 8194 9502
1257 3322 4958 6507 8264 9632
1258 3380 4960 6596 8372 9710
1595 3444 5053 6646 8444 9879
1723 3466 5086 6673 8559
1767 3482 5198 6677 8561

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 735345
2nd Prize Rs.7000/- 68202
3rd Prize Rs.3500/-
13859 24856 35697 46120 46635
57407 79229 81319 81972 92561
4th Prize Rs.200/-
0356 0685 1041 1088 1977
1985 3379 4466 8816 8951
5th Prize Rs.100/-
0408 0550 0859 0959 1523
1692 5133 6384 6929 8868
6th Prize Rs.50/-
0032 2097 4521 6073 7555 9218
0171 2206 4551 6139 7613 9280
0173 2257 4574 6194 7879 9295
0180 2356 4662 6215 8121 9348
0208 2436 4947 6639 8317 9376
0226 2661 4954 6886 8404 9439
0572 2755 4964 6920 8523 9490
0598 3094 4973 6923 8543 9522
0650 3365 5189 6958 8595 9676
0658 3456 5221 7024 8597 9684
0997 3980 5237 7116 8696 9718
1511 4061 5279 7120 8699 9845
1619 4217 5542 7176 8797 9901
1643 4238 5676 7194 9090 9959
1689 4251 5753 7369 9106 9960
1751 4252 5905 7505 9196
2050 4477 6060 7527 9207

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 434237
2nd Prize Rs.7000/- 45725
3rd Prize Rs.3500/-
12847 23647 34493 45268 56842
78727 89221 89637 91364 91923
4th Prize Rs.200/-
0311 1388 2471 4430 5731
6033 6761 7830 9131 9814
5th Prize Rs.100/-
0357 0507 1389 2058 2673
2729 3431 3568 6585 9312
6th Prize Rs.50/-
0168 1679 3069 5097 6704 8373
0185 1680 3278 5222 6779 8386
0210 1719 3428 5340 6819 8441
0234 1772 3718 5368 6859 8502
0332 1916 3968 5389 6925 8591
0564 2008 3985 5485 7503 8687
0572 2413 4206 5667 7655 8879
0609 2552 4254 5795 7706 9059
0801 2591 4505 5969 7730 9068
0823 2594 4516 6059 7866 9433
0936 2635 4547 6297 7924 9492
1043 2785 4555 6309 8024 9665
1090 2821 4778 6316 8116 9849
1170 2840 4821 6367 8144 9864
1568 2848 4939 6450 8175 9925
1589 2898 4997 6513 8281
1609 3034 4999 6561 8352

# నకిలీ డాక్యుమెంట్ల తయారీతో స్థలాలు ఆక్రమించే ముఠా అరెస్టు

## బిఆర్ఎస్ మహిళా నేత కుత్బుల్లాపూర్ పద్మక్కసహా ఆరుగురి రిమాండ్

### మూడు పోలీస్‌కమిషనరేట్ల పరిధిలో ఆరు కేసుల నమోదు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఖాళీగా వున్న ప్రైవేటు స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లను తయారు చేయటమేకాక నిజమైన స్థల యజమానులను నయాన, భయాన బెదిరించి అందినకాడికి దండు కుంటున్న ముఠా ఆగడాలకు జీడిమెట్ల పోలీసులు చెక్ పెట్టారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క స్థానికంగా టిఆర్ఎస్ పార్టీలో నాయకురాలు. సుభాష్‌నగర్‌లోని ఓ ఖాళీస్థలంపై కన్నేసింది. నగరంలో నకిలీ డాక్యుమెంట్లను తయారీచేసే ముఠా నాయకుడు కరుణాకర్‌ను కలిసింది. సుభాష్‌నగర్‌లోని ప్లాట్‌నెంబరు 147 లో గల 200 గజాల ఖాళీస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి పద్మజారెడ్డి తన సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుతో ఈ డాక్యుమెంట్లను 2023 ఫిబ్రవరి22న తయారు చేయించుకుంది. ఈ డాక్యుమెంట్ల తయారీకి రు.లు.3లక్షల యాభైవేల రూపాయల వ్యయం ఒప్పందం కుదుర్చుకుంది. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ డాక్యుమెంట్‌లకు సంబందించిన సిసి కాపీలను పద్మజారెడ్డి పొంది సదరు సిసి కాపీలను కరుణాకర్ ముఠాకు అందజేసింది. ఈ ముఠా సిసి కాపీలకు నకిలీ డాక్యుమెంట్ల నమూనాలను నకిలీవి వినియోగించి ఒరిజినల్ డాక్యుమెంట్లుగా తయారు చేశారు. దీనితో సదరుప్లాటుకు సంబందించిన అన్ని డాక్యుమెంట్లు పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుపైకి మార్చబడ్డాయి. సదరు స్థలయజమాని లెంద్యాల సురేశ్ తనస్థలం కబ్జాకు గురయినట్లు గుర్తించి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

పాతనగరంలోని ఉప్పుగుడకు చెందిన లెంద్యాల సురేశ్ తనవద్ద ఉన్న అసలైన డాక్యుమెంట్లను పోలీసులను అప్పగించాడు .జీడిమెట్ల పోలీసులు విచారించగా పద్మజారెడ్డి ఆలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క లాడ్ మాఫియా ముఠాకు చెందిన కరుణాకర్ తన అనుచరులతో ఈ తతంగం నిర్వహించినట్లు పోలీసులు నిర్ధారించారు. నకిలీ డాక్యుమెంట్ల సృష్టిలో భాగస్వాములైన కరణాకర్ అనుచరులు గగనం నరేంద్ర, గట్టురవిశంకర్, మేకుల హరీష్‌లు ఈ ప్లాటుకు నకిలీ డాక్యుమెట్ల సృష్టించడంతో భాగమని తేలింది. జీడిమెట్ల పోలీసులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే ముఠాను అరెస్టుచేయడంతో మరికొన్ని ఆర్థిక నేరాలు జరగకుండా నిలువరించినట్లు బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ నకిలీ డాక్యుమెంట్ల ముఠా ఇప్పటికే జుబ్లీహిల్స్‌లో 1000 గజాల స్థలానికి, హాయత్‌నగర్‌లో 274 గజాల స్థలానికి, మైజాగ్ నగరంలో ఒకస్థలానికి నకిలీ డాక్యు మెంట్లను ఇప్పటికే సృష్టించి అమ్మేందుకు సిద్దంగా ఉన్నట్లు బలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబందించి పూర్తి విచారణ నిర్వహించి జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన నాగిరెడ్డి కోమలికుమారి(49), కుత్బుల్లాపూర్‌కు చెందిన పద్మజ (32), పెద్ద అంబర్‌పేట్ కళానగర్‌కు చెందిన గగనం నరేంద్ర అలియాస్ నందు, గుంటూర్ కొరటిపాడుకు చెందిన వరం రవిశంకర్(38), గుంటూరు కరటిపాడుకు చెందిన మేకల హరీష్(38), హయత్‌నగర్‌కు చెందిన రాపాక కరుణాకర్(34)ను దోషులుగా భావించి వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు . ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగుకుండా కేసును ఛేధించిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు ఆయన బృందాన్నిడిసిపి కె.సురేశ్‌కుమార్ అభినందించారు.




నకిలీ డాకుమెంట్ల తయారీ ముఠా వివరాలను మీడియాకు వివరిస్తున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తదితరులు



# కివు సరస్సులో పడవ బోల్తా

### 78 మంది మృతి

**బ్రెజ్జావిల్లీ, అక్టోబరు 4:** కాంగోలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా పట్టణం నుంచి గోమా పట్టణానికి 278మంది ప్రయాణీకులతో బయలుదేరిన పడవ ఓవర్‌లోడ్‌కారణంగా గోమా తీరానికి కేవలం 100 మీటర్ల దూరంలో బోల్తాపడింది. కివూ సరస్సులో జరిగిన ఈప్రమాదంలో 78 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 200 మందిని రెస్క్యూబృందాలు తీరానికి తీసుకురవచానచయి. ఈ పడవ ప్రమాదంలో మొత్తం 78 మంది అక్కడే చనిపోయినట్లు కాంగోప్రభుత్వంన ప్రకటించింది. మిగిలిన వారిలో కొందరు ఈదుకుంటూఒడ్డుకురాగా కొందరిని రక్షణదళాలు కాపాడినట్లు దక్షిణ కివూ ప్రావిన్స్ గవర్నర్ జీన్ జాక్వెస్ పురుషి తెలిపారు. అయితేమరణాలకు సంబంధించి ఖచ్చితమైన సంఖ్య తెలవడానికి మరో రెండురోజులు పడుతుందన్నారు. ఎందుకంటే రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని గల్లంతయిన 78 మందిలో అందరి మృతదేహాలు లభించలేదని అన్నారు. కాంగో ప్రభుత్వ బలగాలకు ఎం23 తిరుగుబాటుదారులకు మధ్య గడచిన మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధం కారణంగా పలు రోడ్డుమార్గాలను మూసివేసారు. గోమాకు చేరుకోడానికి చాలా మంది పడవల్లోనే వెళుతున్నారు. దీనితో క్రిక్కిరిసిన జనంతో పడవలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది.

# ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసు విచారణ వాయిదా

### వర్చువల్‌గా హాజరైన కల్వకుంట్ల కవిత, మనీష్ సిసోడియా

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం ఢిల్లీ సిబిఐ ప్రత్యేకకోర్టులో జరిగిన విచారణకు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితతోపాటు ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేత దుర్గేష్‌పాఠక్‌సహా మరో నిందితుడు విజయ్‌నాయర్ వర్చువల్‌గా వారివారి ప్రాంతాల నుంచి హాజరయ్యారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేశారు.



ఘటన వివరాలు తెలుసుకుంటున్న మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

# మంత్రాల నెపంతో మహిళ సజీవదహనం

### కాట్రియాలలో దారుణం.. విచారణ చేపట్టిన జిల్లా ఎస్పీ

**రామాయంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త :** మంత్రాలు చేస్తున్నారంటూ ఓ మహిళను కొట్టిచంపిన ఘటన మెదక్ జిల్లాలో సంచలనం సృష్టించింది. రామాయంపేట మండలం కాట్రియాలలో గురువారంరాత్రి దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ధ్యాగల ముత్తవ్వ (50)మహిళపై మంత్రాలు చేస్తున్నారని నెపంతో కొందరు వ్యక్తులు రాత్రి విచక్షణారహితంగా దాడి చేశారు. ఇంట్లో ఉన్న ఆమెను బయటకు తీసుకువచ్చి తలపై దాడి చేయడంతో కుప్పకూలింది. ఆ తర్వాత పెట్రోల్ తీసుకువచ్చి ఆ మహిళ ఒంటిపై పోసి నిప్పంటిచారు. అయితే గ్రామానికి చెందిన ఒక బాలుడు అనారోగ్యానికి గురికాగా అందుకు ముత్తవ్వ మంత్రాలే కారణమని ఆరోపిస్తూ మహిళపై అందరూ చూస్తుండగానే విచక్షణారహితంగా దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కొనఊపిరితో ఉన్న బాధితముత్తవ్వను రామాయంపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి కాట్రియాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షిస్తామని వారన్నారు.

# నేటినుంచి భారత్-బంగ్లా టి20 మ్యాచ్ టికెట్ల విక్రయం

### హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12వ తేదీన జరగనున్న భారత్ -బంగ్లాదేశ్ మూడో టి20 మ్యాచ్ టికెట్లను శనివారం నుంచి విక్రయించనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షుడు ఆర్శనపల్లి జగన్మోహన్‌రావు వెల్ల డించారు. టిక్కెట్ల విక్రయం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే విక్రయిస్తున్నామని, ఆఫ్‌లైన్ కౌంటర్లలో టికెట్లు అమ్మడం లేదని తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు నుంచి పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌లేదా వెబ్‌సైట్‌లో టికెట్లను బుక్‌చేసుకోవచ్చునని తెలిపారు. టికెట్లు ప్రారంభ ధర రూ.750 కాగా గరిష్ట ధర రూ.15వేలు వరకు ఉన్నాయని ,సామాన్య అభిమానులను దృష్టిలోపెట్టుకుని ప్రారంభ టికెట్‌ను రూ.750కే విక్రయిస్తున్నామని చెప్పారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసిన టికెట్‌లను ఈనెల 8నుంచి 12వ తేదీవరకు సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో రిడంషన్ చేసుకోవాలని చెప్పారు. ఉదయం 11నుంచి రాత్రి 7గంటలవరకు ఆన్‌లైన్ బుక్‌చేసిన టికెట్ ప్రింట్, ప్రభుత్వ గుర్తింపుగల ఐదైనా ఐడీకార్డు చూపించి తీసుకోవచ్చునని తెలిపారు.

# బోనస్‌తో రైతులకు రూ.2,445 కోట్ల ప్రయోజనం

### చివరి దశకు మార్గదర్శకాల కసరత్తు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుండి సన్న ధాన్యానికి బోనస్ అమలు చేయడం వల్ల రైతులకు దాదాపు 2,445 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూరుతుందని అంచనా. క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అమలు చేసే నిమిత్తం ఇప్పటికే కసరత్తు కూడా చివరి దశకు వచ్చింది. ఇందుకు విధి విధనాలు కూడా దాదాపు ఖరారు చేసింది. రైతులకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరను కల్పించడంతో పాటు, దానికి అదనంగా బోనస్‌ను చెల్లించనున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా సన్నాలకు సంబంధించి 88.09 లక్షల టన్నుల మేర దిగుబడి వచ్చే అవకాశం ఉందని లెక్క కట్టింది. ఇందులో 48.91 లక్షల టన్నుల చొప్పున రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తారని భావిస్తోంది. ఇక సాధారణ రకానికి క్వింటాలుకు 2,300 రూపాయలు, గ్రేడ్ ఎ రకానికి 2,320 రూపాయలుగా కేంద్రం మద్దతు ధరను నిర్ణయించింది. కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం విక్రయించే రైతులకు క్వింటాకు సాధారణ రకానికి 2,800 రూపాయలు, ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2,820 రూపాయలు చెల్లించనుంది.

### నా ఫాంహౌజ్ నిబంధనలు మీరితే

# సొంత ఖర్చుతో నేలమట్టం చేస్తా

### చెడ్డపేరు నా రక్తంలోనే లేదు..

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపి కెవిపి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** అజీజ్ నగర్‌లో తన కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఫామ్ హౌజ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు నిర్ధారణ అయితే స్వంత ఖర్చులతో 48 గంటల్లో కూల్చివేస్తానని కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు స్పష్టం చేశారు. ప్రభుత్వంపై పైసా భారం కూడా పడనివ్వకుండా కూల్చివేత మొదలు శిథిలాలను శుభ్రం చేసేంత వరకు అన్నింటినీ తానే భరిస్తానని తేల్చి చెప్పారు. శుక్రవారం ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కెవిపి నిప్పులాంటివాడని కాంగ్రెస్‌కు చెడ్డపేరు తేవడం తన రక్తంలోనే లేదని, తనలో కాంగ్రెస్ రక్తం ఉందని, సాధారణ పౌరుని విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే తన విషయంలో ఉండాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

మూసీ నది ప్రక్షాళనను స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. తన ఫాంహౌజ్‌లకు రెవెన్యూ అధికారులను పంపించి, సర్వే చేయించాలని సిఎంను కోరారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్నాయని తేలితే ఎలాంటి సంకోచం లేకుండా వాటిపై మార్క్ వేయాలని ఆ నిర్మాణాలను స్వంత ఖర్చులతో తానే కూల్చివేస్తానని ప్రకటించారు. చట్టం తన పని తాను చేసుకొని పోతూ ఉండాలని, దానికి మీరు గానీ నేను గానీ అడ్డు చెప్పకూడదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ అనో కాంగ్రెస్ నేతగానో ఏలాంటి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం లేదని రూల్స్ ప్రకారం అంతా జరగాల్సిందే అని సూచించారు. మూసీ ప్రక్షాళన విషయంలో పేదలకు ఏలాంటి నష్టం జరగకుండా వారి బాగు కోసం చేపట్టే ప్రభుత్వ పనులను స్వాగతిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటారని వారిని పట్టించుకోవద్దని తెలియజేశారు. పేదల కోసం చేసే మంచి పనులను దెబ్బతీసే విపక్షాల కుట్రలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# హైదరాబాద్- విజయవాడ రోడ్డులోని టోల్‌ప్లాజాలు నూతన ఏజన్సీలకు అప్పగింత

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టు మూడు సంస్థలకు అప్పగించింది. జిఎంఆర్ సంస్థకు 2025 వరకు ఈ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజాలో వాహనాల నుంచి టోల్‌వసూలు చేసుకొనే కాంట్రాక్టు ఉన్నప్పటికి వారు తప్పుకోవడంతో మూడు ఏజన్సీలకు ఈ బాధ్యత తొలుత తాత్కాలికంగా ఇచ్చారు. ఈ జాతీయ రహదారిపై జిఎంఆర్ సంస్థకు టోల్ వసూలుచేసే కాంట్రాక్టు బాధ్యతన 2012లో పొందింది. ఒక సంవత్సరం ముందుగానే ఆ సంస్థ ఆ బాధ్యతలనుంచి నిష్క్రమించింది. దీనితో ఎన్‌హెచ్‌ఏఐ జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు టోల్ వసూలు చేసే కాంట్రాక్టు తాత్కాలికంగా రెండు ఏజన్సీలకు ఎన్‌హెచ్‌ఏ అప్పగించింది. పంతంగి, కొర్లపహాడ్ వద్ద స్కైలాబ్ ఇన్‌ఫ్రా, చిల్లకల్లు వద్ద కోరల్ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేసే బాధ్యతను చూసుకొంది. నేషనల్‌హైవే అధికారులు ఏడాది టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టును మూడు సంస్థలకు అప్పగించారు. ఇండియా మార్ట్‌కు పంతంగి టోల్ ప్లాజా కొర్లపహాడ్ ఈగల్ ఇన్‌ప్రాసంస్థకు, అష్మీరోడ్‌సర్వీస్ కంపెనీకి చిల్లకల్లు టోల్‌ప్లాజాలో టోల్ వసూలు చేసుకోవడానికి కాంట్రాక్టుఇచ్చింది. కొత్తసంస్థలు వచ్చే ఐదురోజుల్లో టోల్ ప్లాజా వసూలు బాధ్యతలు స్వీకరించనున్నాయి.

# బిడ్డింగ్ దశలో చౌటుప్పల్ - నందిగామ ఆరు వరసల రోడ్డు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** చౌటుప్పల్ -నందిగామ ఆరు వరసల రోడ్డు నిర్మాణం కోసం వివరణాత్మకమైన ప్రణాళిక నివేదిక(డిపిఆర్)కు బిడ్డింగ్ రూపొందించే దశకు చేరుకొంది. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి రోడ్డు విస్తరణ పనులు ఏడాదిలోగా ప్రారంభం చేసేందుకు వేగంపెంచారు. ఎన్‌హెచ్ 65 రహదారిపై ఉన్న 17 బ్లాక్‌స్పాట్స్‌ను ప్రమాద రహిత రోడ్డుగా తీర్చి దిద్దేందుకు 422.12కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు. డెత్ రోడ్డును సేఫ్ రోడ్డుగా తీర్చిదిద్దే ప్రక్రియ ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో వేగంగా జరుగుతోన్నది. నాగ్‌పూర్-విజయవాడగ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించిన టెండర్ పూర్తయినందున అపాయింటెడ్ డేట్ వచ్చేలోగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను త్వరతిగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కావాల్సిన 1941.65హెక్టార్ల భూసేకరణప్రక్రియ కూడా దాదాపు కొలిక్కి వచ్చింది. అటవీ భూముల సమస్యలను పరిష్కరించడానికి 73.04 హెక్టార్ల భూమిని కూడా ఇచ్చారు. రైతుల భూములకు మంచి ధరను ఇప్పించేందుకు ప్రభుత్వం చొరవతీసుకోవడంతో అక్టోబరు రెండో వారం వరకు మిగిలిన అతికొద్దిభూమి కూడా సేకరణకు మార్గం సుగమం అవుతున్నది.

# మత్స్యకారుల అభివృద్ధికి మెరుగైన ప్రణాళికలు

### చేపపిల్లల పంపిణీని ప్రారంభించిన మంత్రి సీతక్క

### ప్రమాదవశాత్తూ మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలుస్తాం

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవనోపాధికి అండగా నిలుస్తున్న రాయితీ చేప పిల్లల పంపిణీ ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకరళ్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. 18,700 చేప పిల్లలు 80-100 ఎంఎం సైజు గల కెట్లు, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేప పిల్లలను వదిలి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అనే సందిగ్ధతకు తెరదించారు. జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నామని, మంత్రి సీతక్క తెలియజేశారు. ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయిని చేపల పెంపకానికి జిల్లాలో అనువైన నీటి వనరులు ఉన్నాయన్నారు. మత్స్యకారులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రి సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం వైఫల్యమైందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రొత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ముదిరాజ్ కులస్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.

చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపల పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను చేపడు తుందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో, కుంటలలో చేపలు పెంచడానికి



శుక్రవారం ములుగు జిల్లాలో చేప పిల్లల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపిణీ చేసిందని అని అన్నారు. ఎదుగుతున్న నాయకు లను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణాల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహశీల్దార్ విజయ భాస్కర్, ఎంపిడివో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**మొదటి విడతగా 75 లక్షల చేప పిల్లల పంపిణీకి సర్వం సిద్ధం**

మత్స్యకారుల అభివృద్ధికి అండగా నిలువాలనే ఉద్దేశంతో గతంలో మాదిరిగానే 100 శాతం రాయితీపై చేప పిల్లలను జలాశయాలలో వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1 కోటి 57 లక్షల చేప పిల్లల సీడ్స్ అందజేసే ప్రక్రియలో ముందుగా 50 శాతం అంటే సుమారు 75 లక్షల చేప పిల్లల పంపిణీ అక్టోబర్ 7వ తేదీ నుంచి ప్రారంభిస్తాం.

జాకారం ఊర చెరువులో ఇంకా సుమారు 25 వేల చేప పిల్లలను వదలాలి. మొదటి విడత పూర్తయిన వెంటనే మిగిలిన 50 శాతం చేప పిల్లలన్ని కూడా నిర్ణీత సమయంలో పంపిణీ చేస్తాం. ములుగు జిల్లాలో మత్స్యకార సహకార సంఘాలు 50, సహకార సంఘాల్లోని సభ్యులు 4426 మంది, రిజర్వాయర్లు, చెరువులు 493, జిల్లాలో పంపిణీ చేసే చేప పిల్లల సంఖ్య 1 కోటి 57 లోల 18 వేల 926, పంపిణీ చేసే చేప పిల్లల విలువ 1 కోటి 73 లక్షల 14 వేల 228 రూపాయలని చెప్పారు.

# ముగిసిన యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు

### పెండింగ్‌లో మూడు వర్సిటీల సెర్చ్ కమిటీలు

### 9, 10 తేదీల్లో జరిగే అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకి దసరా లోపుగా రెగ్యులర్ వీసీలను నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన సెర్చ్ కమిటీల సమావేశాలు గత మూడు రోజులుగా నిర్వ హించారు. రాష్ట్రంలో ఉన్న 10 యూనివర్సిటీలకి సంబంధించిన సెర్చ్ కమిటీల్లో శుక్రవారం నాటికి ఏడు యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు పూర్తయ్యాయి. మరో మూడు యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 10 విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల(వీసీ)ను నియమించాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం .. అందుకు సంబంధించిన సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసి.. వాటి సమావేశాలను నిర్వహించింది. ఈ నెల 1న మహాత్మాగాంధీ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం జరిగింది. గురువారం 5 యూనివర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు జరగాల్సి ఉండగా.. వాటిలో మూడు సెర్చ్ కమిటీలు జరిగాయి.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నామినీలు అందుబాటులో లేకపోవడంతో రెండు యూనివర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు వాయిదా పడ్డాయి. ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీల సెర్చ్ కమిటీలు జరిగగా.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్(జేఎన్ఏఎఫ్ఏయూ) సెర్చ్ కమిటీలు యూజీసీ నామినీలు లేకపోవడంతో వాయిదా పడ్డాయి. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, తెలంగాణ, శాతవాహన యూనివర్సిటీల సమావేశాలు జరగాల్సి ఉండగా.. వాటిలో జేఎన్‌టీయూ, తెలంగాణ, శాతవాహన యూనివర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు జరగగా.. కాకతీయ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ వాయిదా పడింది. వాయిదా పడిన, కాకతీయ యూనివర్సిటీ, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్ఏఎఫ్ఏయూ సెర్చ్ కమిటీల సమావేశాలు ఈ నెల 9 లేదా 10 తేదిల్లో జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకి కొత్త వీసీలను దసరా లోపుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో సెర్చ్ కమిటీలు ముగిసిన 7 యూనివర్సిటీలతో పాటు మిగిలిన మూడు వర్సిటీల సెర్చ్ కమిటీలను పూర్తి చేసి దసరా లోపు 10 యూనివర్సిటీలకి వీసీలను నియమించనున్నట్లు తెలుస్తోంది.

ఈ యేడాది మే 21 నుంచి 10 యూనివర్సిటీలకి రెగ్యులర్ వీసీల పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి ఐఏఎస్ అధికారులను యూనివర్సిటీలకి ఇన్‌ఛార్జ్ వీసీలుగా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 10 యూనివర్సిటీలకి ఐఏఎస్ అధికారులు ఇన్‌ఛార్జ్ వీసీలుగా కొనసాగుతుండగా.. ఆర్‌జీయూకేటీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాలకి ఇద్దరు ప్రొఫెసర్లు ఇన్‌ఛార్జ్ వీసీలుగా కొనసాగుతున్నారు.

# నర్సంపేటలో కాసం ఫ్యాషన్స్ ప్రారంభం

### ఆటపాటలతో సందడి చేసిన అనసూయ భరద్వాజ్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** నర్సంపేట పట్టణంలో కాసం ఫ్యాషన్స్ 14వ స్టోర్‌ను సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్‌తో నిత్య నూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు. ఈ స్టోర్‌ను నర్సంపేటలో తాను



ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అనసూయ మాల్‌లోని లేడీస్ జెంట్స్ కిడ్స్‌వేర్ అంతా కలియతిరిగి సందడి చేశారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ కాసం ఫ్యాషన్స్‌లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో గత 4 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 14వ స్టోర్‌ను ప్రారంభించామని అన్నారు. ఈ వారంలో వనపర్తిలో కూడా మా స్టోర్లను నిర్మించబోతున్నామని చెప్పారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని తెలిపారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయికృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, యాంసాని ప్రవీణ్‌తో పాటు పుల్లూరు అరుణ్‌కుమార్, వరుణ్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 28 లక్షల టన్నులకు తగ్గిన బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో తగ్గుదల చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా బొగ్గు తీతలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో బొగ్గు ఉత్పత్తి 28 లక్షల టన్నులకు తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నుండి సెప్టెంబరు నెల వరకూ ఆరేళ్ల కాలంలో నిర్ధారించిన లక్ష్యాల్లో 75 శాతం మాత్రమే అధిక మించింది. ఈ ఆరు నెలలకు గాను 3.15 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, 2,84 కోట్ల టన్నులు మాత్రమే వెలికితీత జరిగింది. గత ఏడాది కంటే బొగ్గు ఉత్పత్తి తగ్గడం విశేషం. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి 3.16 కోట్ల టన్నుల బొగ్గు వెలికితీను లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో 90 శాతం మేర 3.13 కోట్ల టన్నులు ఉత్పత్తి జరిగింది. ఈ సారి అంతకంటే 15 శాతం మేర ఉత్పత్తి తగ్గుదల నమోదైంది.


వార్త

కోరికలు తీర్చుకునేందుకు, పనులు సానుకూలమయ్యేందుకు దైవాన్ని కొలిచే భక్తి భక్తికాదు. మనసును దైవమందు నిలపడానికి చేసే ప్రయత్నమే భక్తి.

-ఆర్. స్టీలీ


# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి మన రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, పెడుతూనే ఉన్నారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత రెండు, మూడు నెలలుగా విజృంభించిన విషజ్వరాలు ముఖ్యంగా సన్నజనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. నిన్న, మొన్నటివరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోతున్నాయి. గుండెజబ్బులకు వయసుతో తేడా లేకుండా చిన్నాపెద్ద అందరూ గురవుతున్నారు. వ్యాధి నిర్ధారణ కోసమే వేలాది రూపాయలుఖర్చు చేయాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల జ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో తదితర విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియనివి కావు. అయినా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? పరిశీలించాల్సిన సమయం ఇది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు అర్థాకలితో అలమటించేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. నీటి, వాయు కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ వస్తుందంటే కొన్ని నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ఢిల్లీలో వాయుకాలుష్యం కారణంగా గత యేడాది పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీయే కాదు భారతదేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. దీనికితోడు వాహన కాలుష్యం కూడా తోడవుతున్నది. అన్నింటికంటే మించి కేన్సర్ వ్యాధి మానవాళిపై పంజావిసరడం ఆందోళన కలిగిస్తున్నది. దీనిబారిన పడి లక్షలాది మంది ఆర్థికంగా చితికిపోతుంటే మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందకప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దేశంలో 2022లో పధ్నాలుగులక్షల అరవైనాలుగువేల కేన్సర్ కేసులు నమోదు కాగా అది మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్భైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. యాభైయేళ్లు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండడానికి వారి జీవనశైలి, సంబంధిత అలవాట్లే ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను జీవన శైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్‌బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మరొకపక్క పెరుగుతున్న ధూమపానం కూడా ఈకేన్సర్‌ను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. సిగరెట్ పొగ పీల్చేవారే కాదు, వారు పీల్చి వదిలిన పొగను పీలుస్తున్న చుట్టుపక్కల వారికి కూడా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అయితే దీనిపై సమగ్రమైన అవగాహన పెంచేందుకు అంతగా కృషి జరగడం లేదనే చెప్పొచ్చు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హానికలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా చెప్పుకునే పాలక పెద్దలు ఈ ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాలి. ప్రధానంగా ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ వైఖరిని విడనాడాలి. మరొకపక్క ప్రభుత్వ వైద్యరంగంలో మౌలికవసతులను కల్పించడంతోపాటు అవసరం మేరకు డాక్టర్లను, సిబ్బందిని నియమించాలి.



తన ధననష్టాన్ని, తన మానసిక దురవస్థను, తన ఇంట్లోని కలహాల్ని, తనకు జరిగిన మోసాన్ని, అవమానాన్ని రహస్యంగానే ఉంచడం వివేకి లక్షణం.

బైరన్



దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది. ఇచ్చి పుచ్చుకోవటాలు లేకుండా సంఘజీవితం ఉండదు.

హెచ్.లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## హద్దులు మీరుతున్న ఆరోపణలు

ఇటీవలకాలంలో రాజకీయ విభేదాలు లక్ష్యంగా చేసుకొని ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో నాయకులు హద్దు మీరుతూ విచక్షణారహితంగా మాట్లాడుతున్న మాటలు వివాదాస్పదం అవటమే కాకుండా సమాజంలో అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా సినీనటులు నాగచైతన్య విడాకులకు కెటిఆర్‌ను ముడిపెడుతూ తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తెలుగు సినిమా పరిశ్రమతోపాటుగా ప్రజలందరూ చర్చించుకోవడంతో తీవ్ర దుమారం రేగింది. ఒక మహిళా మంత్రిగా బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యపదవిలో కొనసాగుతూ కేవలం ప్రత్యర్థులను దూషించడానికి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీడియా కవరేజీల కోసం ఊగాహానాల ఆధారంగా మహిళానటిపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. ఏదైనా విషయాన్ని మాట్లాడేటప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించి మాట్లాడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## దసరాకు ప్రత్యేక బస్సులు నడపాలి

దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. తెలంగాణ ప్రజలకు ముఖ్యమైన పండుగ దసరా కావున ఎక్కువ మంది సొంతూర్లకు వెళ్తారు. అదే విధంగా స్కూల్, కాలేజీ పిల్లలకు సెలవులు ప్రకటించడంతో ఊరిబాట పడుతున్నారు. దీంతో ఎటు చూసినా బస్‌స్టాండ్‌లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. వారి ప్రయాణం సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలంటే సరిపడా బస్సులు నడపాలి. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## ఇంటర్‌లో హిందీ భాష!

మాతృభాష తర్వాత ఎంతో ప్రాధాన్యత గల రాజభాష అయినటువంటి హిందీభాషాపరీక్షల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పాఠాలను తగ్గించడం, ఇరవై మార్కులకే పాస్ మార్కులుగా ఉంచడం సరైనది కానేకాదు. ఇంటర్మీడియేట్‌లో ఏమాత్రం పరిచయం లేని సంస్కృత భాషకు బదులు హిందీని ప్రవేశపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## న్యాయస్థానాల ఆదేశాలు బేఖాతరు

రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులు అధికార దుర్వినియోగానికి, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వైనాలు వెలుగు చూస్తున్నాయి. అలాగే న్యాయస్థానాల ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు. సభ్యసమాజం తలదించుకునేలా పలువురు మహిళలను వేధింపులకుగురిచేశారు. ఇందుకు అప్పటిపాలకులదే పూర్తి బాధ్యత. ఎందుకంటే ఈ అధికారులకు ప్రలోభాలు ఎరవేసి వారుచెప్పిన విధంగా పనిచేసే విధంగా వ్యూహం పన్ని మరీ ఇరికించారు. అలాప్రలోభాలకు లోబడిన అధికారులుఇప్పుడు జైళ్ల పాలయ్యే దుస్థితికి వచ్చారు. ఇప్పటికైనా ఈఅధికారులు అప్పటి పాలకుల అనైతిక, చట్ట విరుద్ధకార్యకలాపాలను వాస్తవాలను వెల్లడించాలి. ప్రస్తుత ప్రభుత్వం నేరాలకు పాల్పడిన సూత్రధారులను, పాత్రధారులనుగుర్తించి కఠినశిక్షలు పడేలాచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రాజకీయ వివాదంగా తిరుపతి లడ్డూ

తిరుపతి లడ్డు వివాదం దాని చుట్టూ తిరుగుతున్న సామాజిక రాజకీయ వివాదాలు మొత్తానికి వెంకన్న బాబు భక్తులకు ఇటు సనాతన ధర్మ ప్రచారకులకు ఆవలంబించే భక్తులకు ఒక విధంగా మనోభావాలకు ఆటంకం కలిగించేలా ఉన్నాయి అనడంలో అనుమానం లేదు. రాజకీయ నాయకులు, సినిమా వాళ్లు కొందరు నాస్తిక వాదులు చేసేటువంటి ప్రసంగాలు, వీడియోలు, ఇంస్టాగ్రామ్‌లు మరింత రెచ్చగొడుతున్నాయి అనడంలో సందేహం లేదు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ చెప్పిన మాటలు మననంచేసుకొని అర్థంచేసుకొనిఏమాతానికైనా సమస్యను పరిష్కరించడంలో అందరి పాత్రఉంటేనే సెక్యూలరిజం అనవచ్చు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## హైడ్రాతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు

నగరంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. జనాభాకి తగిన రోడ్లు కొరవడ్డాయి. జంట నగరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్డు వైండింగ్ చేపట్టాలి. ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నేటికీ వాటి అమలు కాలేదు. ముఖ్యంగా నగరాలలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. గంటల తరబడి ప్రజల సమయంట్రాఫిక్ జామ్‌లో గడిచిపోతుంది. పెరిగే వాహనాలకు సరిపడ రోడ్ల విస్తరణ లేదు. ప్రభుత్వం తక్షణం నగరంలో రహదారులను విస్తరించాలి. దీనికి హైడ్రాను వినియోగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పొల్లుమాటలతో దిగజారుతున్న ప్రతిష్ట

**ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమనుకోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది.**

దామెర్ల సాయిబాబ

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. ఒకవేళ విరిగినా చికిత్స చేయించుకొని బతికించుకోవచ్చు. కానీ మాట జారితే వెనక్కి తీసుకోలేం. ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాధ్యతలు, అంతస్తులు అధికారం పెరిగేకొద్దీ మాట లకు విలువ పెరుగుతుంది. వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. ఎవరు ఎంత రెచ్చగొట్టినా, ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా కీలక బాధ్యతలు నిర్వహించే వ్యక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించా లి. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఇటీవల కొందరు నేతల మాటలకు అదుపు లేకుండాపోతున్నది. ఏమి మాట్లాడుతు న్నారో, ఎలాంటి భాష మాట్లాడుతున్నారో వారికే తెలియ కుండాపోతున్నది. కీలక పదవుల్లో ఉన్నవారు సైతం రెచ్చ గొట్టే విధంగా కొన్ని సందర్భాల్లో బూతులు మాట్లాడటానికి కూడా వెనుకాడడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా కొందరు నేతలు వాడుతున్న భాష సభ్యసమాజం తలదించుకునేలా చేస్తుంది. పత్రికల్లో రాయలేని భాష మాట్లాడుతున్నారు. అయితే గతంలో అలాంటి వారు వాడిన భాషను పత్రికలు ప్రచురించకపోవడంతో ప్రజలకు అంతగా తెలిసే అవకాశం లేదు. కానీ ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత యధాతథంగా కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా ప్రసారం అవుతున్నాయి. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో కూర్చొని టీవీ చూడలేని, వినలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సోషల్ మీడియా వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిపోతున్నది. వీరా మన ప్రజాప్రతినిధులు అంటూ ముక్కున వేలేసుకుంటున్న వారెందరో ఉన్నారు. అసలు రాజకీయంగా బూతులు మాట్లాడలేకపోతే నాయకులం కాలేమన్న భావన కొందరిలో పెరిగిపోతుండడం వల్లనే ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గౌరవంగా బతుకుతున్న మహిళలను కూడా ఈ రాజకీయాల్లోకి లాగుతున్నారు. ఇలా ఒకరినొకరు తీవ్ర పదజాలాలతో వ్యక్తిగతంగాదూషించుకున్న తర్వాత ఏదో సందర్భంలో కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా, ఆహ్లాదకరంగా నవ్వుతూ మాట్లాడుకోవడం చూస్తున్న వారు ఏమనుకుంటారో అనేది ఒక్కసారి ఆలోచించాలి. రాజకీయంగా వేసే అడుగులు, విమర్శలు రాజకీయాలకే పరిమితం కావాలి. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయ న్నది, సమీకరణలు ఎలా మారు తాయో, ఎప్పుడు ఏ పార్టీకి కప్పదాట్లకు పాల్పడుతారో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా కూడా నెలకొన్న పరిస్థితులు ఏ పార్టీతో ఎవరు పొత్తుపెట్టు కుంటారో, ఏ పార్టీతో ఒప్పందం చేసు కుంటారో వీటన్నింటి ని మించి రహస్య ఒప్పందాల గూర్చి చెప్పలేని, ఊహించలేని పరిస్థితి. కత్తులు దూసుకున్నవారే కలిసిపోతుంటారు. చొక్కాలు మార్చినట్టుగా పార్టీలు మారుస్తున్న ఈరోజుల్లో నైతిక విలువల గురించి ఆలోచించడంలో అర్థంలేదు. వందలసంఖ్యలో కార్యకర్తలను తీసుకొచ్చి పార్టీ కండువాను కప్పుతున్నారు. ఎంత మందిని తమతోపాటు పార్టీని మార్పించి కండు వాలు కప్పితే అంత గొప్పగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. పార్టీ నేతలు కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో పార్టీలు మారే సంప్రదాయం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఈ సంస్కృతి కొద్దోగొప్పో ఉంది. ఆనాడు పార్టీలు మార్చాలను కుంటే ప్రజలు ఏమనుకుంటారో, తమను భుజాన పెట్టు కొని మోసిన పార్టీ కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలనే జంకుభయం ఉండేది. సిద్ధాంతపరంగా వ్యతిరేకించి పార్టీలు మార్చిన వారుసైతం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసివారితో చర్చించి తాము ఎందుకు పార్టీని మార్చాల్సివచ్చిందో వివరించి తాము న్న పార్టీద్వారా ఇచ్చిన పదవులను, హోదాలను తృణప్రాయంగా త్యజించి పార్టీని మార్చేవారు. ఇప్పుడు వేళ్లమీద లెక్కపెట్ట గలిగినవారు మాత్రమే ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఈ కప్పదాట్లకు చట్టంలో ఉన్న లొసుగులు కూడా కారణంగా చెప్పొచ్చు. గతంలో పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని అడ్డుకునేందుకు రాజ్యాంగ సవరణే చేశారు. పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల అనర్హత సీట్ల ఖాళీకి సంబంధించి రాజ్యాంగంలోనే 101, 102, 190, 191 అధికరణను సవరించారు. పార్టీ ఫిరాయింపుల నిషేధానికి రాజ్యాంగంలో కొత్తగా పదో షెడ్యూల్డ్‌ను చేర్చారు. ఒకపార్టీ తరపున ఎన్నికైన తర్వాత మరో పార్టీలోకి చేరినా సొంత పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ఓటు వేసినా, విప్‌ను ధిక్కరించి ఓటింగ్‌లో పాల్గొనకపోయినా ఆ సభ్యుడు అనర్హుడవుతాడని పదో షెడ్యూల్డ్ స్పష్టం చేస్తోంది. ఆ తర్వాత అనేక రాష్ట్రాలు పదో షెడ్యూల్డ్ అమలుకు చట్టాన్నిచేశాయి. పదో షెడ్యూల్డు లోని ఒక నిబంధన ప్రకారం ఒక రాజకీయ పార్టీ నుంచి శాసన సభకు ఎన్నికైన సభ్యుల్లో మూడోవంతు సభ్యులు విడిపోయి ప్రత్యేకంగా ఒక పార్టీగా ఏర్పడితే వారికి ఫిరాయింపు చట్టం వర్తించదు. కానీ ఈ నిబంధనను అడ్డం పెట్టుకొని కప్పదాట్లు పెరగడంతో దీన్ని అడ్డుకునేందుకు 2003లో 91రాజ్యాంగ సవరణ చట్టంద్వారా తొలగించారు. కానీ ఒక పార్టీ మరొకపార్టీలో విలీనం అయితే మొదటి పార్టీలోని మూడింట రెండువంతుల మంది విలీనానికిఆమోదముద్ర వేస్తే ఆ సభ్యులపై అనర్హతవేటు పడదు. ఇలాంటి లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వాలనే కూల్చివేస్తున్నారు. పదో షెడ్యూల్డ్ కింద తీసుకునే చర్యలపై న్యాయస్థానాలకు విచారణ అధికారం ఉండదని ఆదిలో పేర్కొన్నా అది 368 వ రాజ్యాంగ అధికరణలో రెండో క్లాజుకు విరుద్ధమని సుప్రీంకోర్టు ఆ తర్వాత స్పష్టంచేసింది. మొత్తం మీద ఈ చట్టాలుకానీ నిబంధనలు కానీ ఫిరాయింపులను నిరోధించ లేకపోతున్నాయి. పలానా సభ్యులు పార్టీని ఫిరాయించారని సభాపతులకు తెలియ చేసినా దానిపై ఎటూ తేల్చకుండా నానబెట్టడంతో చట్టం నిరుపయోగంగా మారుతున్నది. స్పీకర్ ఎంతకూ నిర్ణయాలు తీసుకోవడం లేదని, కల్పించుకోవాలని న్యాయ స్థానాలను ఆశ్రయించారు. మణిపూర్‌లో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి బిజెపిలోకి ఫిరాయించిన శాసనసభ్యుడిపై అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ 2017లో స్పీకర్‌కు పలు పిటిషన్లు అందాయి. దీంట్లో జోక్యం చేసుకున్న సుప్రీం కోర్టు నాలుగు వారాల్లో పరిష్కరించాలని స్పీకర్‌ను కోరింది. ఇక తెలంగాణలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయిం చిన ముగ్గురు శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాల న్న పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని గత నెల తొమ్మిదోతేదీన తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అలా జరగకపోతే ఈ వివాదాన్ని తామే సుమోటోగా స్వీకరించి తేలుస్తామని స్పష్టంచేసింది. స్పీకర్లు నిర్ణయం తీసుకోకుండా ఏళ్ల తరబడి కాలం గడపడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. వారికి నిర్దిష్టమైన కాలపరిమితులు నిర్ణయిస్తే సమస్యకుకొంతవరకు పరిష్కారం లభించవచ్చు. ఏదిఏమైనా చట్టాలు ఎన్నిచేసినా ఈ కప్పదాట్లు ఆగడం లేదు. ఆ విషయం అలా వదిలిపెడితే ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమను కోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో పొల్లు మాటలతో తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నారు. చోటామోటా నాయకులు సైతం తమ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. ఇలాంటి భాష వాడినప్పుడు బహిరంగ సభల్లో కేరింతలతో పాటు చప్పట్లు కొట్టవచ్చు. ఆ చప్పట్ల కోసమే కొందరు నేతలు అలాంటి భాషను మాట్లాడుతుండవచ్చు. ఇది సభ్యతా సంస్కారం కాదు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు అలాంటి భాష మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. ఈ దుస్సంస్కృతి గ్రామాలకు కూడా విస్తరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో పెద్దలు ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. ముఖ్యంగా కప్పదాట్లను నియంత్రించేందుకు చట్టాల్లో ఉన్న లొసుగులను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ●

## ఒక్క మాట

# మూఢనమ్మకాల నిర్మూలనలో అవగాహన అవసరం

దుంగ జయరాం

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాజిల్లాలోని ఒక గ్రామంలో 15 సెప్టెంబరు 2024నాడు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తోసహా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులను కొట్టి చంపారు. అలాగే ఇదే కారణంతో రాష్ట్రంలో బలోదబజార్ భటపరా జిల్లాలో సెప్టెంబర్ 12నాడు 11 నెలల బాలుడితోసహా ఒక కుటుంబంలోని నలుగురు సభ్యులను హత్య చేశారు. ఇవన్నీ చేతబడి లేదా క్షుద్రపూజ చేస్తున్నారనే అనుమానంతో జరుగుతున్న హత్యలు. ఇవన్నీ మూఢనమ్మకాలు. ఇటువంటి దాడులు లేదా హత్యలను ఆపవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. నమ్మకాలు, విశ్వాసాలు మనుషులను అభివృద్ధి పథంలో నడిపిస్తే మూఢనమ్మకాలు మనుషుల పతనానికి కారణమవుతాయి. కొన్ని గ్రామాల్లో చిల్లంగి, బాణామతి, క్షుద్ర విద్యలు వలన ఆయా ప్రదేశాల్లో మరణాలు, పంట నష్టాలు, కుటుంబాలలో మరణాలు లాంటివి జరుగుతాయని అపోహ ఉంది. వీటికి కారణం ఆయా ఊర్లలో ఉన్న వ్యక్తి లేదా కుటుంబం చేతబడి చేశారని నమ్మి వాళ్లపై భౌతికంగా దాడి చేయడమో లేదా హత్య చేయడమో చేస్తూ ఉంటారు. ఈ యేడాది జాతీయ నేర గణాంక సంస్థ విడుదల చేసిన నివేదిక 2022లో క్షుద్రవిద్యలు కలిగి ఉన్నారనో లేదా చేతబడి చేస్తున్నారనో ఒక మూఢనమ్మకంతో దేశవ్యాప్తంగా 85హత్యలు నమోదయ్యాయి. ఇటువంటి మరణాలు 25 నమోదు చేసి ఛత్తీస్‌గఢ్ మొదటిస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 20, జార్ఖండ్‌లో 11, ఆంధ్రప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 3, తెలంగాణ అస్సాం, కేరళలో చెరో ఒకటి ఇటువంటి హత్యలు జరిగాయి. దేశం మొత్తం మీద ఈ కారణాలతో2015 నుండి 2021 వరకు 663 మంది బలయ్యారు. ఇటువంటి హత్యలలో జార్ఖండ్ 19.45, ఒడిశా14.03, ఛత్తీస్‌గఢ్14.93, మధ్యప్రదేశ్ 17.04 శాతాలతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మంత్రి విద్య, క్షుద్ర ప్రేరేపిత నేరాలపై ప్రత్యేకంగా వ్యవహరించే కేంద్రప్రభుత్వ చట్టం ఏదీ మన దేశంలో లేదు. రాఘవ్ లఖన్‌పాల్ అనే యంపి 2016లో ఎంపి మంత్రగత్తెల నిరోధక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినా కూడా ఆమోదం పొందలేదు. కొన్ని రాష్ట్రాలు వారికే పరిమితమైనట్లుగా చట్టాలు చేశాయి. బీహార్ అక్టోబరు 1999లో ప్రివెన్షన్ ఆఫ్ విచ్ (డైన్) ప్రాక్టీసెస్ పేరుతో చట్టాన్ని రూపొందించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 2005లో ఛత్తీస్‌గఢ్, 2013లో ఒడిశా, మహారాష్ట్ర 2015లో రాజస్థాన్, 2018లో, 2020లో కర్ణాటక రాష్ట్రాలు తెచ్చాయి. ఇటువంటి దాడులలో పురుషుల కంటే ఎక్కువగా స్త్రీల సంఖ్యే ఎక్కువ. పేదలు, సామాజికంగా వెనుకబడిన కులాలవారు, వృద్ధులు, ఒంటరి మహిళలు గిరిజనులు బాధితులుగా ఉంటున్నారు. నిందారోపణ బాధితులు రాళ్లతో కొట్టివేతకు, అవయవాల కోతకు, ఉరితీతకు, సజీవంగా దహనానికి గురవుతున్నారు. స్త్రీలపై హత్యాచారాలు కూడా జరుగుతున్నాయి. కొంతమందిపై గ్రామ బహిష్కరణకు కూడా గురవుతున్నారు. వారిలో కొంతమంది మానసిక క్షోభతో ఆత్మహత్యలుకూడా చేసుకుంటున్నారు. పేదరికం, మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, పుకార్లు ప్రచారం, ఆస్తి వివాదాలు వంటివి ప్రధాన కారణాలు. మానసిక ఆరోగ్య సమస్యలు లేదా వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా అజ్ఞానం మూఢనమ్మకాల కారణంగా మంత్రగాళ్లుగా నిందించబడుతున్నారు. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వలన చైతన్యం ఉండడం లేదు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంవలన ఆయా ప్రాంతాలలో మరణాలు ఎక్కువగా నమోదవుతాయి. ఇటువంటి మరణాలు మంత్రతంత్రాల ఫలితంగా జరుగుతాయనే అపోహపడతారు. మరికొన్ని కారణాలు చూస్తే ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. మహిళల ఆస్తిని హరించడానికి, లైంగిక అభివృద్ధిని నిరాకరించే చోటప్రతీకారం తీర్చుకోవడానికి, చిన్న చిన్న వివాదాలకు మహిళలను శిక్షించడానికి మంత్రగత్తే అని నింద వేస్తున్నారు. 2021లో జార్ఖండ్ ప్రభుత్వం కేంద్ర సహాయంతో ప్రాజెక్టు గరిమాను ప్రారంభించింది. బాధితులకు కౌన్సిలింగ్, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ, జీవనోపాధి అవకాశాలను అందించి వారికి సాధికారత కల్పించడం ద్వారా మంత్రగత్తెలపై దాడులను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ఈ మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించాలి. ఎక్కువగా ఇటువంటి హత్యలు జరిగే గ్రామాలలో మౌలికసదుపాయాలను కల్పించాలి. విద్యా, ఆరోగ్యం, వైద్యసౌకర్యాలు అందుబాటులోకి తేవాలి. పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాలి. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలి. కొంతమంది భూతవైద్యం పేరిటచేసే వ్యాపారులను అరెస్టుచేయాలి. సమాజం దృక్పథాన్ని మూఢనమ్మకాలపై నమ్మకాన్ని మార్చడానికి అవగాహన పెంచడానికి ఈ సమస్యను విద్యార్థుల పాఠ్యాంశాల్లోకి తేవాలి. ●

# పారిశుద్ధ్య కార్మికుల శ్రమశక్తిని గుర్తించలేరా?



మేకిరి దామోదర్

మనదేశ ప్రజానీకం ఆరోగ్యంగా ఆనందంగా అత్తరు సెంట్లు చల్లుకొని ఆదమరిచి నిద్రిస్తుంటే పారిశుధ్య కార్మికులు కోడికూత పొద్దున్నే నిద్రలేచి చెత్తాచెదారం, అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధ మయమైన వాసనలను అత్తరుల్లా పూసుకుంటూ శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు కూడళ్లు పరిశుభ్రంగా కలకలాడుతుంటాయి. అలాంటి వారి సేవలు అనన్యసామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పులేదు. దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజాశ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణప్రధానం అని వందేళ్లక్రితమే గాంధీ పిలుపునిచ్చారు. ప్రజారోగ్యం బాగుండాలంటే ఇల్లువాకిలితోపాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రతపైనే ఆధారపడి ఉంటుంది. అంతేకాదు ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని నొక్కి చెప్పారు. ఆయన ఆవేదనకు మన్నన దక్కడం లేదు. స్వతంత్ర భారతంలో 1981 నాటికిఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి అది కాస్త పారిశుధ్య వసతులు ఉన్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతం చేరింది. ఈ నత్తనడక ప్రగతి వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న 'స్వచ్ఛ భారత్‌కు' శ్రీకారం చుట్టారు నాటి, నేటి ప్రధాని మోడీ. కానీ నిధులు కేటాయించి ప్రచారం, పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనేలేదు. 'స్వచ్ఛభారత్' కింద నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ల వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం కమిటీ నిరుడు పేర్కొంది. స్వచ్ఛభారత్ పూర్తయిన సందర్భంగా ఈ ఉద్యమం విజయవంతం అయిందని పాఠశాలలో పిల్లలతోపాటు చీపురుపట్టి ఊడుస్తూ ప్రచారం చేశారు. ఈ విజయవంతానికి ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల జీవి



తాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో, పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యేచెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలుపట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునఃశుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తుంది. మరోవైపు పారిశుధ్య కార్మికులు బతుకుల్లో ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాలవారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాల్లోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల బతుకుల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో మహానగరాల్లో పారిశుధ్య మురికి పనులు చేస్తున్న కార్మికులు, ఎస్సీ, ఎస్టీ ఓబిసి వర్గా లవారే 92శాతానికిపైగా ఉన్నారు. మురుగు నీరుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రంచేసే సఫాయి (కార్మికు)లు అధికభాగం వారే ఉన్నారు. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిచేస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మూడువేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న 38వేల మంది కార్మికుల్లో 91.9 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిసిల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్సీవర్గం నుంచి అధికంగా 68.9శాతం మంది ఉండగా, 14.7 శాతం మంది ఓబిసిలు, 8.3శాతం మంది ఎస్టీలున్నారు. ఎనిమిది శాతంమంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల బతుకులను ప్రజాపాలనలో కూడా మార్చలేకపోతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికులు చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశింప చేసి వారిని ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. పాలకులు వారి వేతనాలు పెంచి ఆ వృత్తి పట్ల గౌరవం, భరోసా, భద్రత కల్పించి వాళ్ల బతుకుల్లో వెలుగు నింపాలి. పారిశుధ్య (సఫాయి) కార్మికులు యాచకులు కాదు. వారి వెలకట్టలేని శ్రమశక్తిని గుర్తించి న్యాయం చేయాలి. ●

# ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే..

## ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమైనీ



**టెహ్రాన్,అక్టోబరు 4:** పొరుగుదేశాలపై దాడులు చేస్తూ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయెల్ ఇక ఎంతోకాలం మనుగడ సాగించలేదని ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ఖొమైనీ అన్నారు.సుమారు ఐదేళ్ల తర్వాత ఆయన శుక్రవారం తన తొలి బహిరంగసభలో పాల్గొన్ని ప్రసంగించారు. వేలాదిగా తరలివచ్చిన మద్దతు దారులనుద్దేశించి టెహ్రాన్‌లోని ఒక మసీదువద్ద ఆయన ప్రసంగంలో ఇరాన్‌పై నిప్పులు చెరిగారు. పాలస్తీనా, లెబనాన్‌లకు మద్దతు పలుకుతున్న ఇరాన్ అధినేత తన ప్రసంగంలో ప్రతిచోటా ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని మూల్యం తప్పదనే హెచ్చరించారు. సభలో ఎలాంటిప్రమాదం రాకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. ఆయన పక్కనే అధునాతన తుపాకీని కూడా ఉంచారు. హమాస్ లేదా హెజ్‌బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎంతోకాలం పోరాటంచేయలేదని పేర్కొంటూ మేం అంతా మీతో మీవెంటే ఉంటాం అంటూ లెబనాన్, పాలస్తీనాలకు మద్దతునుప్రకటించారు. సుప్రీం నేతకు ప్రాణహాని ఉందని హెచ్చరికలు అందుతున్నా ఖొమైనీ తొలిసారి తన ప్రసంగం చేసారు. మంగళవారం నాటి క్షిపణి దాడుల తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. తన ప్రసంగంలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ప్రశంసలతో ముంచెత్తారు. నస్రల్లా మనతో లేకపోయినా ఆయన స్ఫూర్తి, ఆయన నడిచిన మార్గం ఎప్పటికీ మరువలేమని, జియోనిస్టు శత్రువుకు ఆయన నిరంతరం వణుకుపుట్టించిన వ్యక్తి అని అన్నారు. ఆయన అమరత్వం భావితరాలపై ఎంతోప్రభావంచూపుతుందని అన్నారు. నస్రల్లా మరణం వృధాగా పోనీయమని మనమంతా శత్రువుకు వనయతిరేకంగా పోరాటంచేయాల్సి ఉందేనని ఖొమైనీ చెప్పారు. హెజ్‌బొల్లా ఒక వృక్షాన్ని ఆశీర్వదిం చారని, ఈ మొక్క మహావృక్షంగా నస్రల్లా నాయకత్వంలో పెరుగుతుందని అన్నారు. లెబనాన్‌లోని రక్తమోడుతున్న ప్రజలందరికీ ముస్లిం సమాజం రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని లెబనాన్ జీహాద్‌కు మద్దతివ్వాలని, అల్‌అక్సా మసీదుకోసం పోరాడాలని కోరారు. అక్టోబరు ఏడోతేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి సరైనదేనని ఆయన అన్నారు. లెబనీయులు, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా వారి హక్కులను కాలరచే అంతర్జాతీయ చట్టం ఏదీ ఇప్పటివరకూ లేదన్నారు. శుక్రవారంన రపార్థనల తర్వాత నస్రల్లా కోసం నిర్వహించిన ప్రార్థనలు ముగించుకుని ఆయన బహిరంగసభకు వచ్చారు. ఇజ్రాయెల్ అమెరికాకు ఒక ఆటవస్తువుగా ఉపయోగపడుతోందని, ఈ ప్రాంతంలోని భూములు, వనరులపై నియంత్రణకోసం అమెరికాచేస్తున్న కుట్రలో ఇజ్రాయెల్ పావుగా పనిచేస్తోందని అన్నారు. జియోనిస్టులు, అమెరికన్లు కలలు కంటున్నారని, ఈ జియోనిస్టు సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని అన్నారు. జియోనిస్టులకు ఎలాంటి మూలాలు లేవని అస్థిరమైనదని, అమెరికా మద్దతువల్ల మాత్రమే కొనసాగుతోందన్నారు. ఇరాన్ అత్యున్నత నేతగా ఉన్న ఖమేనీ తమ దేశం ఇజ్రాయెల్‌పై 180కిపైగా క్షిపణులు దాడిచేసిన మూడురోజుల తర్వాత ప్రజల్లోకి వచ్చారు. 2020 జనవరిలో చివరిసారిగా ఇరాన్ అధినేత శుక్రవారం ప్రార్థనల్లో పాల్గొన్నారు. రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసి సొలైమానీని హత్యకు నిరసనగా ఇరాక్‌లోని ఆర్మీబేస్‌పై క్షిపణి దాడి అనంతరం చివరిసారి ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు. తిరిగి మళ్లీ మొదటిసారి ఆయన నస్రల్లాకు ప్రార్థనలు చేసి బహిరంగ సభలో పాల్గొన్నారు. హమాస్, హెజ్‌బొల్లా రెండు గ్రూపలకు ఇరాన్ సంపూర్ణ మద్దతునిస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌కు దక్షిణం, ఉత్తరం వైపులలో ఉన్న ఈ రెండుగ్రూపులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పోరు సలుపుతున్న సంగతి తెలిసిందే.



# రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా 3వ అంతస్తు నుంచి దూకేసిన డిప్యూటీ స్పీకర్

## ఆయనతోపాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా..

**ముంబయి, అక్టోబరు 4:**మహారాష్ట్ర సచివాలయంలో అనూహ్యసంఘటనలు చోటుచేసుకుని ఉద్రిక్తతలకు తావిచ్చింది.మహారాష్ట్ర డిప్యూటి స్పీకర్ నరహరి జిర్వాల్ మరో ఇద్దరు ఎమ్మెల్యేలు సచివాలయం మూడో అంతస్తునుంచి కిందకి దూకి తమ నిరసనను తెలిపారు. ఒక సామాజిక వర్గాన్ని షెడ్యూల్డు జాతుల జాబితాలో చేర్చడంపై వీరంతా నిరసన తెలిపారు. బిజెపి ఎంపి కూడా వీరినిరసనకు మద్దతు తెలిపారు. అయితే సచివాలయం మూడో అంతస్తు నుంచి కిందికి దూకేసినా సేఫ్టీనెట్ ఉండటంతో ప్రాణహానిజరగలేదు. 2018లోనే ఇలాంటి సంఘటనలు కొన్ని జరగడంతో అపట్లో అన్ని అంతస్తులకు సేఫ్టీనెట్ ఏర్పాటు చేసారు. అజితపవార్ వర్గానికి చెందిన జిర్వాల్ డిప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. అదేపార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రాలయంలోని మూడో అంతస్తు నుంచి దూకేసారు. ధంగార్ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వారు తీవ్రంగా వ్య తిరేకించారు. అంతకుముందు కొందరు గిరిజన ఎమ్మెల్యేలు కూడా మంత్రాలయ కాంప్లెక్స్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాద్‌షిండే, డిప్యూటి సీఎంలు అజిత్‌పవార్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు పాల్గొన్న కేబినెట్ సమావేశం బయట గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. దంగార్ కులస్తులు ప్రస్తుతం రాష్ట్రం లో ఒబిసి కేటగిరీలో ఉన్నారు. సోలాపూర్ జిల్లాలో ఈ కులస్తులు సుదీర్ఘకాలంగా తమ కులాన్ని ఎస్టీ కేటగిరీలో చేర్చాలని డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. దంగడ్‌లతో తమ కులం కూడా సమానమేనని అందువల్లనే ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఇప్పటికే దంగడ్ కులాన్ని రాష్ట్రాల్లో ఎస్టీజాబితాలో చేర్చారని తమకులాన్ని కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ధంగడ్ కులంకోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వాటికి తమకు అభ్యంతరంలేదని, అయితేఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన ఎమ్మెల్యేలు ప్రకటించారు.

# మొయిజ్జు నాలుగురోజుల భారత్ పర్యటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ఈనెల ఆరునుంచి పదో తేదీ వరకూ భారత్‌లో పర్యటించనున్నారు. అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికైన తర్వాత మొయిజ్జు మొదటిసారి భారత్‌లో పర్యటిస్తున్నారు. గతంలో ఈ ఏడాదిజూన్‌లో ఆయన భారత్‌కు వచ్చారు ప్రధానిమోడీ, కేబినెట్‌మంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా వచ్చారు. మొయిజ్జు తన పర్యటనలో తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ఆ తర్వాత ప్రధానిమోడీతో భేటీ అవుతారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఈపర్యటనలో రెండుదేశాలమధ్య పరస్పర సహకారంపెంపొందించుకునేవిధంగా మరింతగా సమగ్ర చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖప్రకటించింది. అంతేకాకుండా ముంబయి, బెంగళూరుల్లో కొన్ని బిజినెస్ కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారత్‌కు కీలక సముద్రజల భాగస్వామి. ప్రధానమంత్రి కార్యాచరణగా చెపుతున్న సాగర్ కార్యాచరణలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. పొరుగుదేశంతో సత్సంబంధాలు అన్న భారత్ విధానానికి అనుగుణంగా మాల్దీవులతో భారత్ సత్సంబంధాలనే కోరుకుంటున్నది. ఇటీవలే విదేశాంగమంత్రి జైశంకర్ మాల్దీవులు పరనయటించారు. చైనా సానుకూల వైఖరితో ఉన్న అధ్యక్షుడు మొయిజ్జు రెండోసారి ఎన్నికైన తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా విదేశాంగ మంత్రి పర్యటన జరిపారు. గత ఆగస్టులో జైశంకర్ తన పర్యటనలో మాల్దీవుల అధ్యక్షుడితో పాటు ఇతర ఉన్నతస్థాయి ప్రతినిధులను కూడా కలిసారు. మొయిజ్జు చైనా సానుకూల ధోరణులు అవలంబిస్తుండటంతో ఆదేశంలో భారత్ సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. రెండోసారి అధనయక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మాల్దీవుల్లో ఉన్న భారత సైనిక స్థావరాలన్నింటినీ ఖాళీచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆ తర్వాత ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. పైగా తన ప్రసంగంలో మాల్దీవులు భారత్‌తో అత్యంత సన్నిహిత సంబందాలునెరపుతున్న దేశంగా చెప్పుకొచ్చారు. మాల్దీవులకు అవసరం ఉన్నపుడల్లా భారత్ చేయూతనిచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు.

# ఆసుపత్రి నుంచి రజనీకాంత్ డిశ్చార్జి

**చెన్నై, అక్టోబరు 4:** కాలేయ సంబంధితసమస్యలపై ఆసుపత్రిలోచేరిన సూపర్‌స్టార్ రజనికాంత్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. జీర్ణాశయంలో సమస్యలు రావడంతో ఆయన వెంటనే ఆసుపత్రిలో చేరారు. ఎంపికచేసిన కొత్త విధానంలో శస్త్రచికిత్స అవసరంలేని పద్ధతిలో ఆయనకు స్టెంట్ వేసారు. గుండెనుంచి సరఫరా అయ్యే రక్తనాళంలో స్రావం అవుతుండటాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే ఆయనకు స్టెంట్ వేసారు. నాన్‌సర్జికల్ ట్రాన్స్ కేథర్ పద్ధతిలో ఈస్టెంట్ అమర్చినట్లు తెలిపారు.

ఈస్టెంట్‌ను ఆయన బృహద్ధమనిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో ఆయనకు ప్రస్తుతం ఎక్కువగా ఉన్న వాపును కట్టడిచేసారు. చెన్నైలోని అపోలో ఆసు పత్రిలో డా.ఆర్‌కె వెంకటాచలం ఆధ్వర్యంలో వైద్యనిపుణులు ఆయనకు చికిత్సలు అందిం చారు. తనకు సేవలందించిన అందరికీ రజనీ కాంత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తాను సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అభిమానులు, అన్నివర్గాలప్రజలు, చిత్ర పరిశ్రమకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మీర్జాపూర్ హైవేపై ట్రక్కు, ట్రాక్టర్ ఢీ

## 10 మంది కూలీలు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**లక్నో, అక్టోబరు 4:** రాష్ట్రంలోని మీర్జాపూర్‌లో గత రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో పదిమంది కార్మికులు చనిపోయారు. ట్రాక్టర్ ట్రాలీ, ఒక ట్రక్కు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఖచ్వా సరిహద్దుల్లో ఈప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు వారణాసివైపు వెళుతుండగా రోడ్డుపై ఒక ట్రక్కు వేగంగా వస్తూ అదుపుతప్పి వెనకనించి ట్రాలీని ఢీకొట్టింది. రాత్రి ఒంటిగంటప్రాంతంలో ప్రమాదం సమాచారం తమకు అందిందని జిటిరోడ్డుపై కచ్వా సరిహద్దుల్లో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మొత్తం 13 మంది వారణాసివైపు వెళుతుండగా ట్రక్కు ఢీకొట్టిందని 13 మందిలో పదిమంది అక్కడికక్కడే చనిపోయినట్లు మీర్జాపూర్‌ఎస్పీ అభినందన్‌కుమార్ తెలిపారు. ఇతర గాయపడినవారిని బనారస్ హిందూ వర్సిటీ ట్రామాకేర్ కేంద్రంలో చికిత్సలునిర్వహించారు. భదోహి జిల్లాలో పనులుచేసుకున్న అనంతరం 13 మంది దినసరికూలీలు ఇళ్లకు తిరిగిస్తున్నారు. వారి స్వగ్రామం వారణాసిలోని మిర్జాముదాద్‌కు వస్తుండగా ఈప్రమాదం జరిగింది. మృతదేహాలను మార్చురీకి తరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. ఈ ప్రమాదంపై నియోజకవర్గ ఎంపి అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రప్రభుత్వం, స్థానిక అధికారులు గాయపడిన క్షతగాత్రులక పూర్తి సాయం అందించాలనికోరారు. కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.



# మహారాష్ట్రలో పవార్ ఎన్సీపీలో చేరుతున్న బిజెపి మాజీ మంత్రి

**ముంబయి,అక్టోబరు 4:** అసెంబ్లీ ఎన్నికలు సమీపించేకొద్దీ మహారాష్ట్ర రాజకీయాలు మారుతున్నాయి. బిజెపి నాయకుడు మాజీ మంత్రి హరవర్ధన్ పాటిల్ త్వరలో శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్‌ను కలిసి ఆయన చర్చలు జరిపారు. శుక్రవారం పార్టీ కార్యకర్తలు మద్దతు దారులతో సమావేశం అయి తాను బిజెపినుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గత రెండునెలలుగా ఇందాపూర్ నియోజకవర్గం అంతటా పర్యటిస్తూ వివిధ వర్గాలప్రజలను కలుస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ప్రజలు పట్టుబడుతున్నారని, నా మద్దతుదారులతో మాట్లాడిన తర్వాతనే శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలోచేరాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే పుణెలోని ఇందాపూర్ నియోజకవర్గంలో ఎన్సీపీ ఎమ్మెల్యే దత్తమామ భర్నేపై పోటీచేయాలని హర్షవర్ధన్ భావిస్తున్నారు. ఈనెల 7వ తేదీ ఇందాపూర్‌లోజరిగే భారీ ర్యాలీలో ఎన్సీపీ ఎస్పీలో ఆయన చేరతారని మద్దతుదారులు ప్రకటించారు. ఆయన కుమార్తె అంకితా పాటిల్; పూణె జిల్లా మాజీ జడ్పీ సభ్యురాలు కూడా శరద్‌పవార్ వర్గంలో చేరనున్నట్లు సమాచారం. పాటిల్ ఇందాపూర్‌నుంచి నాలుగుసార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 2019 సెప్టెంబరులో కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరారు. ప్రస్తుతం ఇందాపూర్‌నుంచి ఎన్సీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనితో ఇక్కడినుంచి బిజెపి తమ అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపించడంలేదు. ఇందాపూర్ నుంచి తన అభ్యర్థిత్వంపై సరైన నిర్ణయం తీసుకోనందుకు బిజెపిపై అసంతృప్తితో ఉన్న పాటిల్ పార్టీమారాలనే నిర్ణయించుకున్నారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసిన తల్లిదండ్రులతో వెళుతున్న మాజీ సిఎం క్రేజీవాల్

# సిఎం నివాసాన్ని ఖాళీ చేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిఎం నివాసాన్ని ఖాళీ చేశారు. సివిల్ లైన్స్ ఏరియాలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని ఆ ఇంటినుంచి శుక్రవారం తన కుటుంబంతో కలిసి బయటకు వచ్చారు. ఇటీవల ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆప్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలోని బంగ్లాలో ఇకపై నివాసం ఉండనున్నారు. పంజాబ్‌కు చెందిన ఆప్ రాజ్యసభ ఎంపి అశోక్ మిత్తల్‌కు అధికారికంగా కేటాయించిన ఆ భవనం ఫిరోజ్‌షా రోడ్డులో ఉంది. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో అతిశీ నూతన సిఎంగా బాధ్యతలు చేపట్టారు.

దాంతో సిఎం నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఇటీవల పార్టీ కార్యకర్తలకు కేజ్రీవాల్ వెల్లడించారు. తమ ఇంటికి రావాలని, తమతో ఉండిపోవాలని పలు వురు చట్టసభ్యులు, కార్యకర్తలు ఆయన్ను కోరా రు. 2013లో తొలిసారిగా సిఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయన తిలక్ లేన్‌లో ఉం డేవారు. 2015లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఇంటికి మారారు.

# రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి..

## కేంద్రానికి శరద్ పవార్ సూచన

**ముంబయి, అక్టోబరు4:** మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు ప్రస్తుతం ఉన్న 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సీపి నేత శరద్‌పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరు చేసే సమయంలో ఇతర వర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50 శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్‌పవార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం మహారాష్ట్రలో బిజెపి, శివసేన, ఎన్‌సిపిలతో కూడిన మహాయుతి అధికారంలో ఉంది. ఎంవిఎం భాగస్వామ్య పార్టీలైన ఎన్సీపి, ఉద్ధవ్‌ఠాకరే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసి, రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30 స్థానాలు గెలుచుకున్నాయి. కాగా నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. విపక్షాలు చాలాసార్లు తనకు ప్రధానమంత్రి కుర్చీని ఆఫర్ చేశాయని నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను పవార్ కొట్టిపడేశారు. తాము అలాంటి ఆఫర్లేమీ చేయలేదని పార్టీలో అవసరమైనంతమంది ఎమ్మెల్యేలే లేనప్పుడు అలాంటి ఆఫర్ ఎలా చేస్తామని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడతామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందించే 10 శాతం కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేస్తామని తెలిపింది.

# రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ ఎన్ఐఎ డిఎస్‌పి అరెస్టు

## సిబిఐ వలలో చిక్కుకున్న మరో ఇద్దరు దళారులు





**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశంలోనే దర్యాప్తుల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్న ఎన్ఐఎకు చెందిన డిప్యూటి సూపరింటెండెంట్‌ను లంచం తీసుకుంటుండగా వలపన్ని సిబిఐ అధికారులు పట్టుకున్నారు. ఒక కేసులో నిందితులకు సానుకూలంగా వ్యవహరించేందుకుగాను ఈ ఎన్ఐఎ డిఎస్‌పి 20 లక్షలరూపాయలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. రమైయా కన్‌స్ట్రక్షన్ యజమాని రాకీ యాదవ్‌నుంచి సిబిఐకి ఫిర్యాదురావడం అపై ఎన్ఐఎ డిఎస్‌పి అజయ్‌ప్రతాప్‌సింగ్‌పై నిఘా పెట్టడంజరిగింది. తన కుటుంబాన్ని అక్రమకేసుల్లో ఇరికిస్తామని, వీరంతా అక్రమంగా లైసెన్సులేని ఆయుధాలు కలిగి ఉన్నారన్న కేసులు నమోదుచేస్తామని బెదిరిస్తూ వచ్చారు. ఎన్ఐఎ ఇటీవలే యాదవ్ ఇళ్లు కార్యాలయాలపై గత సెప్టెంబరు 19న దాడులుచేసింది. సెప్టెంబరు 26వ తేదీ ప్రశ్నించేందుకు రావాలని డిఎస్‌పి సింగ్ ముందు హాజరుకావాలని హుకం జారీచేసింది. ఆదాయపు పన్నుశాఖనుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన సింగ్ యాదవ్‌ను 2.5 కోట్లు చెల్లించాలని, లేదంటే తదుపరి పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. లేనిపక్షంలో మొత్తం ఆయన కుటుంబంపై కేసులునమోదుచేయాల్సి ఉంటుందని బెదిరించారని రాకీ యాదవ్ సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. నిందితుడు డిఎస్‌పి ముందు 25 లక్షలు గత సెప్టెంబరు 26న తీసుకురావాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి తన మధ్యవర్తి మొబైల్‌నంబరు ఇచ్చి చేతిరాతతోకూడిన లేఖను అందచేసాడు. అందుకు తగినట్లుగానే బాధితుడు 25 లక్షలు ఏర్పాటుచేసాడు. తన బంధువును పంపించి మధ్యవర్తి మొబైల్‌నంబరును సంప్రదించి ఎక్కవ సొమ్ము ఇవ్వాలో అక్కడ అందచేసినట్లు వివరించాడు. ఈసొమ్ము స్వీకరించేందుకు మధ్యవరినత బీహార్‌లోని ఔరంగాబాద్‌కు వచ్చాడు. డిఎస్‌పి సింగ్ నిందితుడు, ఆతడు పంపిన దళారీలతో కాంటాక్ట్‌లోనే ఉన్నాడు. మరోసారి ఈనెల 1వ తేదీ రావాలని 70 లక్షలు చెల్లించాలని ఇందులో సగం మొత్తం పాట్నాలో చెల్లించాలని ఆదేశం చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. మళ్లీ అదే చేతిరాతతోకూడిన లేఖను ఇచ్చి మధ్యవర్తి మొబైల్‌నంబరును కూడా ఇచ్చాడు. గయలో అక్టోబరు 3న ఈ సొమ్ముఅందచేస్తామని కూడా బాధితులు చెప్పాడు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ ఎన్ఐఎ ఉన్నతాధికారులకు కూడా తెలియజేసారు.

మొత్తం సమగ్ర పరిశీలన తర్వాత సిబిఐ ట్రాప్ చేసి ఎన్ఐఎ సహకారంతో డిప్యూటి సూపరింటెండెంట్‌ను అరెస్టు చేసింది. డిఎస్‌పితోపాటు ఆతడి ఇద్దరుఏజెంట్లను కూడా అరెస్టుచేసినట్లు సిబిఐతోపాటు ఎన్ఐఎ కూడా ప్రకటించింది. హిమాంశు, రితిక్‌కుమార్‌సింగ్ వీరిద్దరూ కూడా డిఎస్‌పికి దళారులుగా పని చేస్తున్నారు. గయా, పాట్నా, వారణాసిల్లో జరిపిన తనిఖీల్లో 20 లక్షల లంచం సొమ్మును కూడా స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్నికల నిర్వహణకు అంత తొందర దేనికి?

## ఎల్జీకి సుప్రీం జస్టిస్‌ల సూటిప్రశ్న



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలోని చివరిసీటు కోసం ఎన్నిక జరిపించేందుకు అంత తొందర ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను ఢిల్లీకోర్టు ప్రశ్నించింది. ఇందుకు సంబంధించి ఛైర్మన్ ఎన్నికపైనా స్టే ఉత్తర్వులు జారీచేసింది. జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ ఆర్ మహదేవన్ నేతృత్వంలోని బెంచ్ ఈకేసుకు సంబంధించి విచారణ చేపట్టింది. నామినేషన్ అంశం కూడా ఉంది. దానిని పర్యవేక్షించేందుకు అక్కడ మేయర్ ఉన్నారు. మీకు అధికారం ఎక్కడినుంచి వచ్చింది ఇలా జోక్యంచేసుకుంటూ పోతే ప్రజాస్వామ్యం ఏమవుతుంది. దీనిలో కూడా రాజకీయాలా అని న్యాయమూర్తులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను నిలదీశారు. అనంతరం బిజెపికి చెందిన సుందర్‌సింగ్ తన్వర్‌ను కమిటీలోకి ఎన్నుకోవడంపై మేయర్ షెల్లీ ఒబ్రాయ్ దాఖలుచేసిన పిటిషన్‌పై స్పందన తెలపాలని ఎల్జీని బెంచ్ ఆదేశించింది. మరోవైపు ఆప్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా బెంచ్ స్పందించింది ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించవద్దు. రెండువారాల తర్వాత చూడండి అని సూచన చేసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలో ఖాళీగా ఉన్న ఆరోస్థానం కోసం గతనెల నిర్వహించ తలపెట్టిన ఎన్నికల్లో చివరి క్షణాన ఎల్జీ సక్సేనా జోక్యంతో నాటకీయ పరిణామాలు జరిగాయి. అంతకుముందు జరిగిన ఎంసిడి సమావేశంలో కౌన్సిలర్లను తనిఖీ చేసారన్న కారణంగా తలెత్తిన గందరగోళం మధ్య స్థాయీ సంఘం ఎన్నికను మేయర్ షెల్లీ ఒబరాయ్ అక్టోబరు ఐదోతేదీకి వాయిదా వేసారు.

# మళ్లీ అదేచోట డొనాల్డ్ ట్రంప్ సభ: మీకు మద్దతుగా ఉంటా: ఎలాన్‌మస్క్



**వాషింగ్టన్, అక్టోబరు 4:** వచ్చే నెల అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జూలైలో పెన్సిల్వేనియాలోని ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం విదితమే. తాజాగా అదేచోట ట్రంప్ మరో సభలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈ సభకు తాను హాజరవుతానని ప్రపంచ కుబేరుడు ఎలానన మస్క్ పేర్కొన్నారు. 'ఐ యామ్ కమింగ్ బ్యాక్ టు బట్లర్' అంటూ డొనాల్డ్ ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేశారు. ఈ పోస్టును స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్ రీపోస్టు చేస్తూ.. 'నేను మీకు మద్దతుగా అక్కడ ఉంటాను' అని రాసుకొచ్చారు. ఇక, గత జూలైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయనను కాపాడారు. తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తానని గతంలో ట్రంప్ ప్రకటించారు. ఇక, ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఆయనపై హత్యాయత్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



## అసెంబ్లీని సందర్శించిన ఆస్ట్రేలియా మంత్రులు

### వారిని సన్మానించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రజాప్రతినిధుల బృందం శుక్రవారం తెలంగాణ అసెంబ్లీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ బృందంలో ఆ దేశ మంత్రులు రిచర్డ్ రీయర్డాన్, బ్రాండ్ బట్టిన్ ఉన్నారు. ఈ సందర్భంగా వారిని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు ఘనంగా సన్మా నించారు. మండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ తదితరులు స్వయంగా ఆస్ట్రేలియా ప్రజాప్రతినిధుల బృందానికి శాసనసభ, శాసనమండలి సభ మందిరాలను చూపించి, అన్ని విషయాలను వివరిం చారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా మంత్రులు రిచర్డ్ రీయర్డాన్, బ్రాండ్ బట్టిన్ మాట్లాడుతూ.. రాష్ట్ర లెజిస్లేచర్ సభలను చాలాగొప్పగా నిర్వ హిస్తున్నారని కొనియాడారు. లెజిస్లేచర్‌కు సంబంధించిన చాలా విషయాలను తెలుసుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యాలయాన్ని సందర్శించడం ఎంతో సంతో షంగా ఉందన్నారు.

## కాకా జీవితం కార్మికులు, పేదలతోనే మమేకం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:**పేదల ప్రజల హృదయాలలో దీపమై వెలిగిన మహనీయుడు కాకా(జి.వెంకటస్వామి) అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. జి.వెంకటస్వామి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యేగా,ఎంపీగా కేంద్రమంత్రిగా,సేవలందించారని,సింగరేణి కార్మికుల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమాల్లో కాకా అలుపెరగని పోరాటం చేశారని, 1969లో తెలంగాణ కోసం జైలుకెళ్లాడని సిఎం అన్నారు. ఆయన జీవితం కార్మికులు,పేదలతోనే మమేకమైందని,నిలువ నీడ లేని నిరుపేదలకు గూడు కల్పించారని గుడిసెల పోరాటం చేసి కొన్నివేల గుడిసెలు పేదల కోసం వేయించారని సిఎం కొనియాడారు.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో మల్లారెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి మల్లారెడ్డి భేటీ అయ్యారు. మల్లారెడ్డి మనుమరాలి వివాహానికి ఆహ్వానించేందుకు శుక్రవారం ఎర్రవెల్లిలోని కెసిఆర్ నివాసానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులతో కలిసి మల్లారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా వెడ్డింగ్ కార్డు ఇచ్చి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫోటో సోసల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే.

## గిరిజనులను రక్షించే బాధ్యత అటవీ శాఖ అధికారులదే

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** అటవీ శాఖ అధికారుల బాధ్యత కేవలం అడవులను రక్షించడం మాత్రమే కాదనీ, అక్కడ నివసించే గిరిజనుల రక్షణ బాధ్యత కూడా వారిదేనని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సే న్ నాయక్ అన్నారు. శుక్రవారం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పిసిసిఎఫ్ డోబ్రియాల్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల డిఎఫ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తాను కూడా అడవి నుంచి వచ్చిన గిరిజన బిడ్డనేననీ, వారి బాధలు తనకు తెలుసన్నారు. గిరిజనులకు వ్యవసాయం చేయడానికి చాలా చోట్ల పట్టాలు ఇచ్చి తీరా వ్యవసాయం చేద్దామంటే అటవీ అధికారులు బోరు వేయకుండా కరెంట్ కనెక్షన్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. అలాంటప్పుడు ఆ భూములకు పట్టాలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. అడవుల్లో నివసించే గిరిజనులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న చోట అటవీ అధికారులు టూరిజం డెవలప్‌మెంట్ చేయాలనీ, తద్వారా వారికి ఉపాధి లభిస్తుందన్నారు. అటవీ భూమిని ఆక్రమించకుండా అన్ని చోట్ల ఫెన్సింగ్ వేయాలని సూచించారు. అటవీ అధికారులకు ఆయుధాలు ఎందుకు లేవని ప్రశ్నించగా, ఆ అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని పిసిసిఎఫ్ సమాధాన మిచ్చారు. అంతకుముందు ఆయన అటవీ శాఖ గిరిజన అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## లక్ష ఎకరాలకు 13 వేలకే పరిమితం

### రాష్ట్రంలో నత్తనడకన పామాయిల్ సాగు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో భారీగా పామాయిల్ సాగును పెంచాలని సర్కార్ పట్టుదలతో ఉండగా, కంపెనీలు మాత్రం తగినంత శ్రద్ధ కనపరచడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఆయిల్ పామ్ సాగును లక్ష ఎకరాలకు పెంచాలని ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగును చేపట్టాలనే లక్ష్యాన్ని నిర్ధారించింది. ఇందుకు పలు పామాయిల్ కంపెనీలు ముందుకు వచ్చి పామాయిల్ నర్సరీలు, మెక్కలు నాటించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. అయితే అవి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ఘోరంగా వైఫల్యం చెందున్నాయి. లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టాలనే లక్ష్యానికిగాను, కంపెనీలు కేవలం దాదాపు 13 వేల ఎకరాల వరకే పంట వేయించాయి. ఖమ్మం, కొత్తగూడెం, గద్వాల, జనగామ, మహబూబాబాద్, నారాయణ్‌పేట్, సిద్దిపేట్, భువనగిరి జిల్లాల్లో 36 వేల ఎకరాల్లో పామాయిల్‌ను సాగు చేసేందకు ఇటీవల వరకూ 33,960 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోగా, ఇందులో 4,674 మంది పామాయిల్ పంటలను కంపెనీలు వేయించాయి. ఒక కంపెనీకి 17,600 ఎకరాల లక్ష్యాన్ని నిర్ధారించగా, 1,995 ఎకరాల్లోను, మరో కంపెనీ 9 వేల ఎకరాలు లక్ష్యానికి 1,095 ఎకరాలు, ఇంకో కంపెనీకి 7,500 ఎకరాలకు గాను 1,471 ఎకరాల్లో నే పాయాయిల్ నాటించాయి.

## వివిధ శాఖల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వివరాలివ్వండి

### డిపార్ట్‌మెంట్ హెడ్‌లకు ప్రభుత్వం ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ వాటి ఉపకాలకు చెందిన ఉద్యోగుల వివరాలను అందిగించాలని ప్రభుత్వం సంబంధిత డిపార్ట్‌మెంట్ల హెడ్లను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఫై నాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలను అప్‌డేట్ చేసేందుకు కొత్త మాడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల క్యాటగిరీలో ఉప వర్గీకరణకు ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సముదాయాల ప్రాతినిధ్య నిష్పత్తి కోసం వివరాలను సేకరించాలని సూచించింది. సుప్రీం ఆదేశాల మేరకు వాటి వివరాలను ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టిం పోర్టర్‌లో ఈ నెల 5వ తేదీలోగా పొందుపర్చాలని తెలిపారు.

# తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలి

### రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్‌తోపాటు జిల్లాల నాయకులు పాల్గొన్నారు. విద్యారంగంలో ఉన్న పలు అంశాలను ఆకునూరి మురళి చర్చించారు. వాటికి పరిష్కార మార్గాలను చూడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్ మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ-కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల సప్లిమెంటరీ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సర్వీస్ రూల్స్ రూపొందించి, ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ మరియు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇప్పించుటకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. 317 జీవోపై నియమించి కేబినెట్ సబ్ కమిటీ నష్టపోయిన ఉపాధ్యాయులను త్వరిత గతిన వారి సొంత జిల్లాలకి బదలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ నియామకాలు పూర్తయిన వెంటనే.. బదలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్‌టీ ఉపాధ్యాయులకి అన్ని రకాల సెలవులతోపాటు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని కోరారు. పీఆర్‌సీ గడువు ముగిసి ఏడాది గడిచిందని, వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి సమస్య పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ

### బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1 కోటి లక్షా 75వేలు.. విన్స్ బయో ప్రొడక్ట్స్ రూ.51లక్షలు, బొండాడ గ్రూప్ రూ.25లక్షలు, బాగ్యనగర్ గ్యాస్ రూ.25 లక్షలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం సిఎం సహాయ నిధి కోసం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళంగా ప్రకటించింది. ఈ మేరకు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి అసోసియేషన్ ప్రతినిధులు వి.సురేందర్,ఎస్.ఎన్.రెడ్డి అందజేశారు. విన్స్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ఎస్.ఎన్ డాగ,సీఈవో సిద్దార్థ డాగ రూ.51లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం బొండాడ గ్రూప్ సిఎండి బొండాడ రాఘవేంద్రరావు రూ.25లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు రూ.25లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి చెక్‌ను అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం రూ.10లక్షల చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి ది సిటిజన్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఎండీ కెవి సుబ్బయ్య,డైరెక్టర్ సోమలింగం గౌడ్ అందజేశారు.

**సిఎం రేవంత్‌రెడ్డితో జి మీడియా గ్రూప్ చైర్మన్ భేటీ**

సిఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో జీ మీడియా గ్రూప్ చైర్మన్ డాక్టర్ సుభాష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.

## స్వరాష్ట్రాల్లో తెలుగుభాషకు నిరాదరణ అవాంఛనీయం

### ప్రముఖ కవి, నటుడు తనికెళ్ల భరణి
### వైభవంగా సారస్వత పరిషత్తు ధర్మనిధి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం



ధర్మనిధి సాహితీ పురస్కారగ్రహీతలతో తనికెళ్లభరణి, శివారెడ్డి, చెన్నయ్య, వసుంధరారెడ్డి, రామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 4, ప్రభాతవార్త :** విశ్వవ్యాప్తంగా ప్రాచీన పురాతనభాషగా వెలుగొందుతున్న గొప్పనైన తెలుగుభాష ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరాధారణకు గురికావడం అవాంఛనీయమని ప్రముఖ కవి, నటుడు, దర్శకుడు తనికెళ్ళభరణి అన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ఉన్నపాటి భాషాభిమానం తెలుగువారికి లేదని, విదేశాల్ల 10వ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో చదువుతున్న పిల్లలు సొంతంగా పద్యాలురాసి అవధానాలు చేసేవిధంగా భాషాభిమానం ఫరిడవిల్లడం హర్షదాయకమన్నారు. చిన్ననాటినుండే పిల్లలకు తెలుగుభాష ఒంటపట్టించే బాధ్యత తల్లిదండ్రులదేనని, తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. తనికెళ్ళభరణి ఆత్మీయ అతిథులు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, డా. చింతపల్లి వసుంధరారెడ్డి, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, ఆచార్య రావికంటి వసునందన్, డా. పి.లక్ష్మీరెడ్డి, రింగు రామమూర్తి తదితరులతో కలిసి తెలుగు సాహిత్యంలోని విభిన్న ప్రక్రియలలో అశేష కృషి చేసిన ఎనిమిది మంది ప్రముఖులు ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ పురస్కారాన్ని ఆచార్య కాత్యాయని విద్మహేకి; ఆచార్య పాకాల యశోదారెడ్డి పురస్కారం డా. భాస్కరయోగికి; డా. బెజవాడ గోపాలరెడ్డి సాహిత్య పురస్కారం మోత్కూరి నరహరికి; డా. చింతపల్లి వసుంధరారెడ్డి జనపద సాహిత్య పురస్కారం ఆచార్య ఎన్.భక్తవత్సలరెడ్డికి; ఆలూరి బైరాగి కవితా పురస్కారం నాగవరం బాలరాంకు; డా. వానమామలై వరదాచార్యుల పురస్కారం డా, వెల్దండ సత్యనారాయణకు; ఆచార్య రావికంటి వసునందన్ సాహితీ పురస్కారం రేడియం(జె.కొండన్న)కు; డా. దివాకర్ల వెంకటావధాని పురస్కారం డా. తిరుమల శ్రీనివాసాచార్యలకు తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మనిధి సాహితీ పురస్కారాలతోపాటు 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పరిషత్తు తెలుగుభాషా సంస్కృతుల వికాసానికి అవిరళ, అవిచ్ఛిన్న కృషిసాగిస్తుందన్నారు.

## స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రారంభించిన నారాయణ స్కూళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** నారాయణ స్కూల్స్ తన కొత్త స్పోర్ట్స్ అఛీవ్‌మెంట్ రివార్డ్ పాలసీని ప్రకటించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు సాధించిన క్రీడా విజయాలను గుర్తించి, వారికి ప్రోత్సహకం అందించనుంది. విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడాసక్తిని ప్రోత్సహించడానికి నారాయణ సంస్థ చొరవ తీసుకుంది. వివిధ క్రీడాంశాల్లో విద్యార్థుల అభివృద్ధిని పెంపొందించుకుంటూ వారు విజయాన్ని సాధించడంలో మద్ధతుగా నిలవనుంది. స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ రివార్డ్ పాలసీలో భాగంగా విద్యార్థులు గుర్తింపు పొందిన పోటీల్లో సాధించిన విజయాల ఆధారంగా ఆర్థిక ప్రోత్సహం అందించబడుతుంది. జాతీయ స్థాయి క్రీడాంశాల్లో బంగారు పతక విజేతలకు రూ. 6వేలు, రజత పతక విజేతలకు రూ. 5వేలు, కాంస్య పతక విజేతలకు రూ. 4వేలు అందజేయబడుతుంది. రాష్ట్రస్థాయిలో బంగారు, రజతం మరియు కాంస్య పతక విజేతలకు వరసుగా రూ. 3వేలు, రూ. 2500, రూ. 2వేలు బహుమతిగా అందజేయబడుతుంది. జిల్లాస్థాయిలో బంగారు పతకం సాధించిన వారికి రూ. 1500, వెండికి రూ. 1200, కాంస్యానికి రూ. 1000 అందించనున్నట్టు ప్రకటించారు. వాటితోపాటు అంతర్జాతీయ క్రీడా వేదికల్లో పాల్గొనే విద్యార్థులకి ఫలితంతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ. 10వేల రివార్డ్ అందించనున్నట్టు నారాయణ విద్యా సంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప తెలిపారు. నారాయణ విద్యా సంస్థ క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. నారాయణలో అకడమిక్ పరంగా కానీ లేదా అథ్లెటిక్ పరంగా గాని విద్యార్థులు విజయాలను సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ పాలసీ 16 సెప్టెంబర్ 2024 తరువాత నిర్వహించబడే క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు వర్తిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే వ్యక్తిగత మరియు టీమ్ సభ్యుల కోసం ప్రత్యేక నిబంధనలను పొందపరిచింది. వ్యక్తిగత మరియు జట్టు ప్రయత్నాలకు సమానమైన రివార్డులను అందిస్తుంది. విద్యార్థులు విద్యాపరంగా రాణిస్తూనే వారి క్రీడాభిరుచులను కొనసాగించేలా ప్రేరేపించడమే నారాయణ లక్ష్యమన్నారు. విద్యార్థుల కృషి మరియు అంకితభావాన్ని గుర్తించడంతోపాటు జీవితాంతం వారికి మార్గదర్శకత్వం వహించే పట్టుదల, క్రమశిక్షణ మరియు జట్టు సమిష్టికృషి విలువలను పెంపొందించడమే నారాయణ లక్ష్యమన్నారు. నారాయణ విద్యా సంస్థ విద్యార్థుల సమగ్రాభివృద్ధిని కోరుకుంటోందని.. వారి పూర్తి సామార్థ్యాన్ని వెలికితీయటంలో వారికి సహాయపడుతుంది. ఎందుకంటే మీ కలలే నారాయణ కలలు.

## నీటమునిగి ముగ్గురు బాలుర మృతి

### ప్రాణాలు తీసిన చెరువులోని క్వారీ గుంతలు

**శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:** కొల్తూర్ గ్రామచెరువు నీటిలో ప్రమాద వశాత్తూ ముగ్గురు బాలురు మునిగి మృతిచెందారు. దసరా సెలవుల కార ణంగా ఆ ముగ్గురు సరదాగా చెరువు వద్ద ఆటలకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటి మునిగి మృతి చెందారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ చెరువులో ఈ ఘటన చోటుచేసుకుంది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల, స్థానికులు కథనం ప్రకారం.. కొల్తూర్ గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు హర్షవర్ధన్ (13), మణిహర్ష (14), మనోజ్ (10) తోటి విద్యార్థులు, స్నేహితులు కలిసి కొల్తూర్ చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో పడి మునిగిపోయారు.

అయితే చెరువులో చేపలు పడుతున్న వారికి బాలుర మృతదేహం ఒకటి ముందుగా వలకు చిక్కటం, అంతలోపే ముగ్గురు పిల్లలు చెరవువద్దకు వచ్చారని అనటంతో ఆ ముగ్గురు కూడ చెరవులో పడి మృతిచెంది ఉంటారని భావించి వెతకటంతో ఆ ముగ్గురి మృతదేహాలు వెలికి తీశారన్నారు. చెరువులో క్వారీ గుంతలు ఉండటం వల్లనే బాలురు చెరువు నీటిలో పడి మృతిచెంది ఉంటారని స్థానికులు పేర్కొన్నారు. చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేసినా మట్టి తవ్వకాలు ఆపలేదని, దాంతో ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులోకి కొత్త నీరుచేరి చెరువులో ఉన్న తవ్విన గుంతలు అని నీట మునిగి కనిపించకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు ఇంట్లో షార్ట్‌సర్క్యూట్

### ఏడేళ్ల బాలుడి సజీవదహనం

**మానకొండూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని ఈదుగట్టెపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అంగిడి సాయికుమార్(7)అనే బాలుడు సజీవదహనం అయ్యాడు. శుక్రవారం గ్రామస్థులు తెలిపిలన వివరాల ప్రకారం ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అంగిడి అనితరాజ్‌కుమార్ దంపతులకు రికిత(10),సాయికుమార్(7)అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలో విద్యుత్ వైర్లు తెగి ఇంటి ఎదుట ఉన్న పందిరి, ఇంట్లో భద్రపరుచుకున్న ప్లాస్టిక్ పరదలకు మంటలు అంటుకున్నాయి. ఇంట్లో పరదల పక్కనే నిద్రిస్తున్న సాయికుమార్‌కు మంటలు అంటుకొని కేకలు వేశాడు. ఇంటి ఆవరణలో ఉన్న తల్లిదండ్రులు ఇంట్లోనుండి వస్తున్న మంటలను చూసి కేకలు వేయగా చుట్టుపక్కల వారు ఇంటివద్ధకు వచ్చి తలుపులు ధ్వంసంచేసి బాలుడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ మంటల్లో ఖాళీ అక్కడిక్కడే మృతి చెందాడు.



ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 338

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 4, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 338 దరఖాస్తులు అందాయి. వీటిలో గృహనిర్మాణశాఖకు సంబంధించి 79 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలపై 52, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35, విద్యుత్‌శాఖకు సంబంధించి 35, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సం బంధించి 104, మొత్తం 338 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

# మావోయిస్టుల ఖిల్లాను బద్దలు కొట్టిన భారీ ఆపరేషన్

### కేంద్ర బలగాలకు తోడు ఛత్తీస్‌గఢ్ పోలీసు బలగాల మొహరింపు
### నక్సల్స్‌కు వరుస ఎదురుదెబ్బలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** దేశంలో మావోయిస్టులకు పట్టున్న ఏకైక ప్రాంతం అబూజ్‌మడ్‌లో నక్సల్స్‌కు వరుస ఎదురుద దెబ్బలు తగులుతున్నాయి. న క్సల్స్ కోటగా పేరొందిన ఈ ప్రాంతాన్ని ఇప్పటికే నలుదిక్కుల చుట్టుముట్టిన పోలీసు బలగాలు వరుసగా దాడులు చేస్తుండడం వల్ల తరచూ జరుగుతున్న ఎన్‌కౌంటర్ల లో పదుల సంఖ్యలో మావోయిస్టులు హతమవుతున్నారు. తాజాగా అబూజ్‌మడ్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటల్లో 35 మందికి పైగా నక్సలైట్లు మరణించడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టంగా చెప్పాలి.

దేశంలో మావోయిస్టులకు గతంలో అనేక ప్రాంతాలు పట్టున్నవిగా వుండేవి. అందులో ఛత్తీసగడ్ రాష్ట్రం ప్రముఖంగా వుండేది. ఇందులో నక్సల్స్ ఖిల్లాగా పేరొందిన అబూజ్‌మడ్ అతి కీలకమైనదిగా వుండేది. ఇప్పుడు అబూజ్‌మడ్ మినహా దేశంలోని ఏ ప్రాంతంలో కూడా నక్సలైట్లకు సురక్షిత ప్రాంతంగా వుందని మావోయిస్టులే చె ప్పుకోలేక పోతున్నారు. ఇక అబూజ్‌మడ్ వరకు వస్తే మావోయిస్టులకు పెట్టని కోటగా ఈ ప్రాంతం కొంతభాగం మహారాష్ట్రలో వుండడం విశేషం. అబూజ్‌మడ్ గురించి పోలీసులకు గతంలో పూర్తిగా సమాచారం లేకున్నా మారిన పరిస్థితుల్లో దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు వారి వద్ద వుందని నక్సలైట్లే అంగీకరిస్తున్నారు. ఈ ప్రా ంతం నిన్నమొన్నటి వరకు నక్సలైట్లకు శతృదుర్భేధ్యమైనది. ఛత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాలలో 3900 కిలోమీటర్ల మేరకు వ్యాపించి వున్న దట్టమైన అటవీ ప్రాంతంలో అబూజ్‌మడ్ వుంది. అబూజ్‌మడ్ అంటే స్థానిక భాషలో గుర్తు తెలియని కొండలు వున్న ప్రాంతం అని అర్థం. మావోయిస్టుల పరి భాషలో చెప్పే దండకారణ్యం అనేది కూడా ఈ ప్రాంతంలోనే వుండడం గమనార్హం. అబూజ్‌మడ్‌కు సంబంధించిన మ్యాప్ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఛత్తీస్‌ఘడ్ సర్కారు వద్ద లేదని చెబుతారు. కొండలు, గుట్టలు, కీకారణ్యాలు ఎక్కువగా వుండే అబూజ్‌మడ్‌లో ఆదివాసీలు, గిరిజన తాండాలు ఎక్కువగా వున్నాయి. మావోయి స్టులకు కావాల్సిన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి అంతా ఇక్కడే తయారవుతుంటుందని చెబుతారు. తెలంగాణలోని నల్లమల ప్రాంతంలో తమ పట్టు కోల్పోయాక మారిన పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టు అగ్ర నాయకులంతా అబూజ్‌మడ్‌లోనే మకాం వేశారని పోలీసుల వద్ద వున్న వివరాలు చెబుతున్నాయి. పూర్తిగా ద ట్టమైన అటవీ ప్రాంతం కావడం, ఇక్కడ నివసించే ఆదివాసీలు, ఇతర గిరిజన తెగల నుంచి మావోయిస్టులకు పూర్తి సహకారం అందుతుండడంతో అబూజ్‌మడ్‌లో గ తంలో పోలీసు బలగాలు వెళ్లలేక పోయాయి. ఈ క్రమంలోనే అబూజ్‌మడ్‌తో పాటు సమీపంలోని అనేక ప్రాంతాలలో మావోయిస్టులు జనతన సర్కారు పేరిట సమా ంతర ప్రభుత్వాన్ని నిర్వహించారు. జనతన సర్కారు పై ఆయా ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినట్లు గతంలో వెల్లడయ్యాయి. ఈ ప్రాంతంలో ఎలాంటి రవాణా సౌకర్యం లేక పోవడం, వైద ్యం, విద్య ఇక్కడి ప్రజలకు దూరంగా వుండడం కారణంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న జనతన సర్కారు చాలా కాలం పాటు సాగింది. ఇప్పటికీ కొన్నిచోట్ల జనతన సర్కారు వుందని చెబుతారు. అయితే అబూజ్‌మడ్ కేంద్రంగా మావోయిస్టులు చేబడుతున్న కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే ందుకు కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు రెండేళ్లుగా సత్ఫలితాలు ఇవ్వసాగాయి. గతంలో యుపిఎ సర్కారు ఆధ్వర్యంలో చేబట్టిన ఆపరేషన్ గ్రీన్ హంట్ కొంతమేర ఫలితాలు ఇవ్వగా ప్రస్తుత మోడి సర్కారు దీనికి మరింత పదును బెట్టి వేల సంఖ్యలో పారా బలగాలను రంగంలో దించింది. మావోయిస్టులపై పోరుకు కోబ్రా బలగాల పేరిట సిఆర్‌పిఎఫ్ నుంచి ప్రత్యేక సాయుధ బలగాలను చాలా కాలం క్రితం తయారు చేశారు. కేవలం మావోయిస్టులపై పోరు కోసమే కోబ్రా బలగాలను రూపొందించగా ఆ తరువాత ఐ టిబిపి, బిఎస్‌ఎఫ్ బలగాలలోని కమెండోలను వేల సంఖ్యలో మొహరించారు. వీరికి తోడుగా ఛత్తీస్‌గఢ్‌లోని సాయుధ బలగాలను రంగంలో దించారు. వీరికి దిశా ని ర్దేశం చేసేందుకు స్థానికులను కూడా పోలీసులతో కలిసి వెళ్లేలా వ్యూహం రచించారు. ఇక అ బూజ్‌మడ్‌కు సమీపంలోనే దట్టమైన అటవీ ప్రాంతం వున్న సుకుమా , బస్తర్ జిల్లాలున్నాయి. ఈ రెండు జిల్లాలలో కూడా నక్సలైట్లకు మంచి పట్టు వుందని పోలీసులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ పోలీసులు నక్సలైట్లపై ఉమ్మడి వ్యూహం అనుసరించి తెలంగాణలో నక్సలైట్లను రానివ్వకుండా ఇక్కడి పోలీసులు సఫల మయ్యారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఒ క్క ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 200 మందికి పైగా నక్సలైట్లు మరణించారని పోలీసులు చెబుతున్నారు. గడచిన రెండేళ్లుగా ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మావో యిస్టు పార్టీకి చెందిన పలువురు మరణించగా తాజాగా శుక్రవారం జరిగిన భారీఎన్‌కౌంటర్ మావో యిస్టు పార్టీకి తీరనినష్టం కలుగచేసిందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.

# జగన్మోహన్‌రెడ్డి ప్రజల ముందు దోషిగా నిలబడ్డారు

## ఆత్మరక్షణ కోసమే ఆయన విన్యాసాలు

## ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతోనే కొందరు టిటిడిని అగౌరవపరిచారని, తప్పు చేసిన వారందరిని దోషులుగా నిలబడే సమయం తొందరలోనే వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారంనాడు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు వెంకటేశ్వరస్వామి విషయంలో నిజం తప్ప వేరేది చెప్పరు అని నమ్ముతున్నారు కాబట్టే వెంటనే ప్రజా స్పందన తీవ్రంగా వచ్చిందన్నారు. దానికిక జగన్ మోహన్‌రెడ్డి భయపడిపోయి ఆయన్ను సమాజం ఎక్కడ వెలివేస్తుందో హిందుత్వానికి తానే ఛాంపియన్స్ అని చెప్పే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. ఆయన డిఫెన్స్ మెకానిజంలో నుంచి ఏదో చెప్పుకునే ప్రయత్నం చేసి ప్రజల ముందు దోషిగా నిలబడ్డారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ ఆత్మరక్షణలో పడికొట్టుకుంటుందని సొంత బంధువులుగా చెప్పుకునే వారే పక్క పార్టీలో చేరార న్నారు. తెలుగు దేశం పార్టీకి సంబంధించినంత వరకు తిరుమల తిరుపతి దేవస్థానం అనేది రాజకీయ అంశం కాదని, అదొక పవిత్రమైన ధార్మిక అంశమని, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అని చెప్పారు. చంద్రబాబు సుదీర్ఘమైన అంశాలను ప్రజల ముందు పెట్టారని, దీనిపై చర్చ జరగాలని, ఇది రాజకీయాలకు సంబంధం లేదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కమర్షియల్ యాక్టివిటీని చేయాలను కున్నారని, స్వామి వారిని సామాన్యులకు దూరం చేయాలని, 150 రూపాయల రూమ్ రెంట్‌ను 2000 రూపాయలు చేశారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మరక్షణలో పడి విలవిలలాడుతున్నారని, ఉన్న నమ్మకం కూడా కొట్టుకుపోతుందని భయంతోటి ప్రతి రోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన ఎన్నిసార్లు మీడియా ముందుకు వచ్చి మాట్లాడారని, ఎన్నిసార్లు తిరుమల తిరుపతి దేవ స్థానం గురించి మాట్లాడారో చెప్పండి ఎన్నిసార్లు స్వామి గొప్పతనంవారి గురించి మాట్లాడాడో చెప్పండి.. ఇవన్నీ ఆత్మరక్షణ కోసం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న విన్యాసాలు అని పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బ్రహ్మోత్సవాల ఆరంభం వేళ

# విరిగిన ధ్వజస్తంభం కొక్కీ!

## ఇదీ అపశ్రుతిగా భక్తుల భావన

## అపచారం జరగలేదంటున్న టిటిడి

**తిరుమల, అక్టోబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలో ఏటా తొమ్మిదిరోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ఇదివరకు ఎన్నడూ చోటుచేసుకోని విధంగా అపశృతి ఎదురైంది. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధమవుతున్న వేళ శుక్రవారం సాయంత్రం జరిగిన ధ్వజారోహణం ఘట్టానికి ఆలయం లోపల ఉన్న బంగారు ధ్వజస్తంభంపై భాగాన గరుడపటం వ్రేలాడదీయడానికి వినియోగించే కొక్కి విరిగిపోయింది. దీన్ని ఆ సమయంలో అర్చకులు, ఇంజనీరింగ్ సిబ్బంది గమనించడంతో వెంటనే మార్పుచేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇదీ ఒక అపశృతిగా భక్తులు బావించారు. అయితే టిటిడి అధికారులు మాత్రం తొలిరోజు ధ్వజారోహణానికి ధ్వజస్తంభం గరుడధ్వజపటం ఎగురవేసే తాలూకు కొక్కి పాడవడంతో కొత్తది మార్పుచేశామని ,ఇదీ అపచారం కాదని తెలిపారు. అంతేగాక ఉత్సవాలకు ముందు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయడం, ఏమైనా భిన్నమైన వస్తువులు వుంటే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి అమర్చడం జరుగుతుందన్నారు. దీన్ని అపచారం జరిగినట్లు చేస్తున్న ప్రచారంలో వదంతులు నమ్మవద్దని టిటిడి తెలిపింది.

# ప్రపంచ దేశాల్లో ఉద్రిక్తతలున్నా భారత్‌లో శరవేగంగా ఆర్థికవృద్ధి

## అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు భారత్ స్వీట్‌హబ్

## కౌటిల్య ఆర్థిక సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ప్రపంచ వ్యాప్తంగాభౌగోళిక పరిస్థితులు ఉద్రిక్తతలతో నిండి ఉన్న సమయంలో భారత్ ఏడుశాతం వృద్ధిని నమోదుచేస్తున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్‌లోపెట్టుబడులకు ఇదే సరైన సమయమని అంతర్జాతీయ ఇన్వెస్టర్లు భావిస్తున్నారని తెలిపారు. ఈ అనిశ్చితిలో పెట్టుబడులకు భారత్ స్వీట్‌హబ్‌గా మారిందని అన్నారు. శునరకవారం కౌటిల్య ఆర్థికసదస్సులో పాల్గొని ప్రసంగించిన మోడీ 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని అందుకు వ్యవస్థీకృత సంస్కరణలు అవసరం అని అన్నారు. మూడోసారి ఎన్డీయే పగ్గాలుచేపట్టిన తర్వాత ఉద్యోగాలు, నైపుణ్యం,సుస్థిరాభివృద్ధి, వేగవంతమైన విస్తరణ వంటి అంశాలపై దృష్టిసారించినట్లు ప్రధానిమోడీ చెప్పారు. భౌగోళిక అత్యవసర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రపంచమంతా భారత్ గురించి మాట్లాడుతున్నదంటే ఆయా దేశాలకు మనదేశం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. గడిచన పదేళ్లలో చేపట్టిన సంస్కరణలే అందుకు కారణమన్నారు. ప్రపంచంలోనే భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉందని ప్రస్తుతంఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతున్నట్లు మోడీచ ఎప్పారు. ప్రపంచంలో అత్యధికంగా టూవీలర్లు, ట్రాక్టర్లు తయారయ్యే దేశం మనదేనని చెప్పిన ప్రధాని మొబైల్‌ఫోన్ల తయారీలో రెండోస్థానంలో ఉన్నామన్నారు. సంస్కరణలు, పనితీరు మెరుగు, రూపాంతరం చెందేలా చేయడం అనేది తమ ప్రభుత్వం నిత్యం అమలుచేస్తున్న కార్యాచరణ అని అన్నారు. 140 కోట్ల భారతీయుల విశ్వాసమే మా బలమని అన్నారు. భారత అభివృద్ధికోసం మరిన్ని సంస్కరణలు తెచ్చేందుకు కట్టుబడి పనిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో 25 కోట్లమంది పేదరికంనుంచి బయటపడ్డారన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతంచేయడం,జిఎస్టీని తీసుకురావడం, దివాలా స్మృతి, గనులు రక్షణ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోతానసహం ఎఫ్‌డిఐ నిబంధనలు సరళీకృతంచేయడం వంటివి తమ ప్రభుత్వ విజయాలుగా ప్రధానిమోడీ అన్నారు.

# 'ఉగ్ర' జాబితా నుంచి తాలిబన్ల తొలగింపు

## రష్యా తాజా నిర్ణయం



**మాస్కో, అక్టోబరు 4:** ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనంచేసుకున్నప్పటికీ తాలిబన్ల పాలనను ప్రపంచదేశాలు అధికారికంగా గుర్తించడంలేదు. ఈక్రమంలో వారికి ఊరట కలిగించేనిర్ణయం వెలువడింది. ఉగ్రవాద సంస్థల జాబితానుంచి తాలిబన్‌ను తొలగించాలనిరష్యా నిర్ణయించింది ఇందుకు సంబంధించి అత్యున్నతస్థాయిలో ఒక నిర్ణయం తీసుకున్నట్లు రష్యా విదేశాంగ శాఖ ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఆగస్టు 2021లో అమెరికా బలగాల ఉప సంహరణ తర్వాత అక్కడిపాలన తాలిబన్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. అయినప్పటికీ ప్రపంచంలో ఏదేశం కూడా వారి ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించలేదు. కేవలంచైనా, యుఎఇలు మాత్రమే తాలిబన్ రాయబారులను అంగీకరించాయి. అయితే 2003లో తాలిబన్‌ను ఉగ్రవాదసంస్థల జాబితాలో చేర్చిన రష్యా వారితో సత్సంబంధాలు కొనసాగించేందుకు కసరత్తులు ప్రారంభించింది. ఈ ఏడాదిజులైలో ఇదే అంశంపై మాట్లాడిన పుతిన్ తాలిబన్ ఉద్యమాన్ని ఉగ్రవాదంపై పోరులోభాగంగానేచూస్తామని ప్రకటించారు. ఇపుడు జరుగుతున్న తాజా పరిణామాలపై రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌మాట్లాడుతూ ఆఫ్ఘన్‌ప్రభుత్వంతో తాము ఆచరణాత్మక సంప్రదింపులు జరిపే అవసరం ఉందన్నారు. ఆదేశంతో రాజకీయ, వాణిజ్య ఆర్థిక సంబంధాలను కొనసాగించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని అన్నారు. ఈ తాజా నిర్ణయం ఆచరణలోకి రావడానికి చట్టపరమైన పలు నిబంధనలు భర్తీచేయాల్సి ఉంటుందని ఆఫ్ఘన్ వ్యవహారాల రష్యా ప్రతినిధి చెప్పారు.

# ఎంపిలు, మాజీ ఎంపిలకు ప్రోటోకాల్ పాటించాలి

## అధికార లాంఛనాలతోనే అంత్యక్రియలు జరగాలి

## ప్రధాని మోడీ, స్పీకర్‌కు మాజీ ఎంపి గొట్టే భూపతి లేఖ

## సంబంధిత హోంశాఖకు పంపించామని

## కేంద్రమంత్రిత్వ శాఖ స్పందన

**హైదరాబాద్, అక్టోబరు 4:** ప్రోటోకాల్ సాంప్రదాయాలను అనుసరించి ప్రస్తుతం మంత్రులకు అనుసరిస్తున్న అధికార లాంఛనాలను ప్రస్తుత ఎంపిలు, మాజీ ఎంపిలకు కూడా వర్తింప చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లాపెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఎంపి గొట్టే భూపతి ప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలకు లేఖ రాసారు. లోక్‌సభ, రాజ్య సభల్లోని ప్రస్తుత ఎంపిలు, మాజీ ఎంపిలు అంద రికీ ఈ ప్రోటోకాల్ సాంప్రదాయం వర్తింప చేయాలని, వారు కన్నుమూసిన తర్వాత వారికి అధికార లాంఛనలతోనే అంత్యక్రియలు నిర్వహించే సాంప్రదాయం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ లేఖల కాపీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కూడా పంపించారు. తన విజ్ఞప్తిని పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆయనతన లేఖలో ప్రధానిమోడీ, లోక్‌సభ స్పీకర్, సంబంధిత కేంద్ర మంత్రులను కోరారు. మాజీ ఎంపి రాసిన లేఖలకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్పందించింది. ప్రముఖులు, వివిఐపిల అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడం అనే అంశం హోంశాఖ పరిధిలోకి వస్తుందని, అందువల్ల మాజీ ఎంపి రాసిన లేఖను అవసరమైన చర్యలుచేపట్టేందుకు హోంశాఖకు బదలాయిస్తున్నట్లు హోంశాఖ అండర్‌సెక్రటరీ శరద్ ద్వివేది మాజీ ఎంపి భూపతికి జవాబుగా లేఖ రాసారు. ప్రముఖులు, ఎంపిలు, మాజీ ఎంపిలకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పర్యవేక్షించేంది హోంశాఖ అయినందున తమ శాఖకు అందిన ఈ లేఖను హోంశాఖ పరిశీల నార్థం పంపించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అండర్ సెక్రటరీ లేఖలో భూపతికి వివరించారు.

# రూ.400 కోట్ల కేసులో అరెస్టు అయినా వీధుల్లో జల్సాలు చేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు






**చండీగఢ్, అక్టోబరు 4:** మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే ధరమ్‌సింగ్ చోకర్ కుమారుడు సికందర్ ఫ్యాన్సీకారులో హర్యానా రోడ్లపై తిరుగుతూ కనిపించడం దుమారం రేగింది. అనారోగ్యం సాకుతో ఆసుపత్రిలోచేరి ఆపై అక్కడినుంచి బయటకు వచ్చి తండ్రికోసం ఎన్నికల ప్రచారం చేయడం చర్చనీయాంశం అయింది. ఖరీదైన కారులో తిరుగుతూ సెల్‌ఫోన్ వాడుతూ బయటరాజభోగాలు అనుభవిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. 400 కోట్ల రూపాయల కుంభ కోణానికి సంబంధించిన ఆరోపణలపై సికందర్ ప్రస్తుతం జైలులో ఉన్నాడు. అనారోగ్యం కారణంగా జైలునుంచి రోహ్‌తక్‌లోని పిజిఐ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆతడికి కాపాలాగా ఉండాల్సిన పోలీసులు అక్కడ ఎవ్వరూ కనిపించలేదు.

ప్రతిరోజూ దర్జాగా ఆసుపత్రినుంచి బయటకు వచ్చి హర్యానా వీధుల్లో చక్కర్లు కొడుతున్నాడు. ఆతడివద్ద ఫోన్‌కూడా అందు బాటులో ఉండటంతో ఇష్టానుసారం తిరుగుతున్నట్లు కనిపించింది. త్వరలోనే ఎన్నికలు జరగనున్న క్రమంలో ఎమ్మెల్యే దరమ్‌సింగ్ ఆయనకుమారుడు సికందర్ ఇద్దరూ నిందితులుగా కూడా ఉన్నారు. ఇద్దరిపైనా ఈడీ కేసు నమోదు చేసింది. ఎమ్మెల్యే చోకర్‌కు హర్యానా పంజాబ్ హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. లేనిపక్షంలో అరెస్టుచేయాలని పోలీసులను ఆదేశించింది. సికిందర్ దాఖలుచేసిన బెయిల్‌పిటిషన్‌ను ఆగస్టులోనే హైకోర్టు కొట్టివేసింది. తర్వాతనుంచి అనారోగ్యకారణంతో జైలునుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాడు.

బెయిల్ తిరస్కరణకు గరయ్యాక రెండుసార్లు పిజిఐ ఆసుపత్రిలోచేరాడు. అక్కడ నిబంధనలు యధేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఆసుపత్రినుంచి బయటకు వస్తూ తండ్రికోసం ప్రచారంచేస్తున్నాడు. ఆసుపత్రినుంచి బయటకు వచ్చాక ఫార్చ్యూనర్ కారును నడిపాడని ఒక హోటల్‌లో నిద్రపోయాడని పార్టీ కూడా చేసుకున్నట్లు చెపుతున్నారు. దీనితో అప్రమత్తం అయిన ఈడీ సిసిటివిఫుటేజిలు పరిశీలిస్తోంది.

# సోమవారం మంత్రులతో ముఖాముఖి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గాంధీ భవన్‌లో జరిగే మంత్రులతో ముఖాముఖి సోమవారం నాటికి వాయిదా వేశారు. బుధవారం శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం కొత్తగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. శుక్రవారం నిజామాబాద్‌లో మహేష్‌కుమార్‌కు సన్మానం జరిపే కార్యక్రమం ఉండటంతో శుక్రవారం నాటి ముఖముఖి సోమవారంకు వాయిదా వేశారు. ప్రజలు విన్నపాలతో సోమవారం రావాలని కోరారు.

**గాంధీభవన్‌లో బతుకమ్మ సంబరాలు**

గాంధీభవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు నాయకత్వంలో బతుకమ్మసంబరాలు జరుపుతున్నారు. మహిళలు పెద్దఎత్తున వచ్చి బతుకమ్మ సంబారాలలోపాల్గొని చెరువుల పరిరక్షణకు కాంగ్రెస్ చేస్తున్న హైడ్రా చర్యలను సమర్థించాలని సునీతారావ్ కోరారు. గాంధీభవన్‌లో దీనికి ముందు టిపిసిసి మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ సమావేశం కూడా ఉంటుందని ఆమె తెలిపారు.

# ఉప్పల్ టి-20 మ్యాచ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## రాచకొండ సిపి సుధీర్‌బాబు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 4, ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12న జరుగనున్న భారత్, బంగ్లాదేశ్ టి-20 మ్యాచ్‌కు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు రాచకొండ సిపి సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో రాచకొండ పరిధిలోని డిసిపిలు, ఎసిపిలు, జిహెచ్‌ఎంసి, ఫైర్, ఎలక్ట్రికల్, తదితర సిబ్బందితోపాటు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న టి-20 మ్యాచ్‌కు అన్ని రకాల భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశమని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. టిక్కెట్ల పంపిణీ విషయంలో ఎటువంటి గందరగోళం లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. ప్రేక్షకులకు అసౌకర్యం లేకుండా పార్కింగ్ సదుపాయం కల్పించాలని, సాధారణ వాహనాలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని సూచించారు. స్టేడియం పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరి కదలికలు సిసి కెమెరాలలో నిక్షిప్తం అవుతాయని తెలిపారు. నకిలీ టిక్కెట్లు విక్రయించే వారిపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిక్కెట్ల పంపిణీ పారదర్శకంగా సాగుతుందని ఆయన తెలిపారు. ప్రేక్షకులు ఎటువంటి పుకార్లు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి, హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, డిసిపి కరుణాకర్, క్రైం డిసిపి అరవింద్‌బాబు, ఎస్‌ఒటి డిసిపి రమణారెడ్డి, మహిళా సెప్టీ డిసిపి ఉషా విశ్వనాద్, అడిషనల్ డిసిపి శ్యామ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు, జగన్‌మోహన్‌రావు తదితరులు

# ఇజ్రాయెల్ టెక్నాలజీతో వృద్ధులను యువకులుగా మారుస్తాం!

## కాన్పూర్‌లో వందలాది మందిని ముంచి

## రూ.35 కోట్లతో మోసకారి జంట పరార్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** మోసగాళ్ల మోసాలు కొత్తరూపం సంతరించుకున్నాయి. ఇప్పటి వరకు కొనసాగిన మోసాలకు భిన్నంగా వృద్ధులను ఇజ్రాయిల్ టెక్నాలజి సహాయంతో ఆక్సిజన్ థెరపీ ద్వారా పాతికేళ్ల యువకులుగా మారుస్తామని నమ్మించిన ఓ మోసకారి జంట వందలాది మందిని ముంచి 35 కోట్ల రూపాయలను దండుకుని పరారైన ఉదంతమిది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో వెలుగు చూసిన ఈ ఘటన ఆ రాష్ట్రంలో సంచలనం రేపింది. వివరాలు ఇలావున్నాయి. కాన్పూర్ కు చెందిన రాజీవ్‌కుమార్ దూబే అతని భార్య రష్మీ దూబే ఏం చదువుకున్నారో తెలియదు కానీ వున్నట్లుంది రివైవల్ వరల్డ్ పేరిట ఓ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఇటీ వలే ప్రారంభమైన ఈ కేంద్రంలో వందల సంఖ్యలో వృద్దులైన మహిళలు, పురుషులు రాసాగారు. ఇంతకు ఇక్కడకు ఇంతమంది వృద్ధులు రావడానికి గల కారణం ఏ మిటంటే ఇజ్రాయిల్ కొత్తగా రూపొందించిన టెక్నాలజీతో తాము ఆక్సిజన్ థెరపీని ప్రారంభించామని చెప్పసాగారు. భారత్‌లోని అన్ని నగరాలలో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోయిందని, దీనిలో ఆక్సిజన్ శాతం బాగా పడిపోయిందని, తాము అందించే ఆక్సిజన్ థెరపీ వల్ల నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పీల్చడం వల్ల వృద్ధులు స్వల్ప వ్యవధిలోనే పాతికేళ్ల కుర్రాళ్లుగా మారిపోతారని ఈ మోసకారి జంట నమ్మబలికింది, వీరి మాటలను నమ్మిన వందలాది మంది వృద్ధులు ఫోలో మంటూ ఈ కేంద్రానికి తరలివచ్చారు.

దీంతో ఈ జంట తమ వద్దకు వచ్చిన వారి నుంచి పది సెషన్లకు ఆరు వేల రూపాయలు వసూలు చేసింది. మూడేళ్ల రివార్డు సి స్టం పేరిట మరో పథకం ప్రారంభించి దీనికి 90 వేల రూపాయలు వసూలు చేసింది. అయితే ఎంతకాలం ఆక్సిజన్ థెరపీ తీసుకుంటే వృద్ధులు యువకులుగా మారుతారనే దానిపై ఈ మోసకారి జంట స్పష్టత ఇవ్వలేదు. అయితే వీరి మాటలు నమ్మిన రేణుసింగ్ అనే వృద్ధురాలు స్వల్ప కాలం చికిత్స కే 10.75 లక్షల రూపాయలు చెల్లించింది. అయితే ఈ థెరపీ వల్ల తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో ఆమె దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన పోలీసులు విచారణ చేబట్టే సరికి మోసకారి జంట బిచాణా ఎత్తేసి ఉడాయించింది. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాల గడువు 31వతేదీకి పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్)లో 2024-25 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకి గడువును పొడిగించారు. ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఓపెన్‌న స్కూల్ సొసైటీ డైరక్టర్ పీవీ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్‌లో చేరాలనుకునే వారు ఆన్‌లైన్‌లో ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. అభ్యర్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని శ్రీహరి సూచించారు.




# గరుడధ్వజ పటం ఊరేగింపుతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

## వైభవంగా ధ్వజారోహణం

**తిరుమల, అక్టోబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల కొండపై స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుడధ్వజపటం ఊరేగిన అనంతరం శుక్రవారం సాయంత్రం ఆలయంలోపల ధ్వజస్తంభంపై అధిరోహింపజేశారు. దీంతో తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులను ఆహ్వానిస్తూ ఆలయ మాఢవీధుల్లో గరుడుడు ఊరేగాడు. వేంకటేశ్వరుని వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్ని 'గరుధధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్పస్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య బంగారు ధ్వజ స్తంభంపై ఎగురవేశారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ఆరంభం జరిగింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం (పెసరపులగం) నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. టిటిడి ఇఒ శ్యామలరావు కంకణ భట్టర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, విఎస్ఒ సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# మురికివాడల కుటుంబంలో చిన్నారి 20 యేళ్లకు ఎంబిబిఎస్ డాక్టర్‌గా ప్రత్యక్షం

## బౌద్ధగురువు ప్రేరణతో ఉన్నతవిద్య అభ్యసించిన పింకీ



**సిమ్లా, అక్టోబరు 4:** ఆకలి మంటలు తీర్చుకోడానికి వీధుల్లో యాచన చేసి పొట్ట పోసుకున్న ఒక నిరుపేద చిన్నారి 20 ఏళ్ల తిరిగేసరికి ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌గా తిరిగి వచ్చింది. మెక్లాయిడ్ గంజ్ ప్రాంతంలో చెత్త ఏరుకుంటూ వీధుల్లో యాచనచేసి పొట్ట పోసుకునే కుటుంబంనుంచి వచ్చిన పింకి హర్యాన్ ఇపుడు చైనా ఎంబిబిఎస్ డిగ్రీతో స్వస్థలా నికి వచ్చింది. ఇందుకు కారణం అంతా కూడా టిబెట్‌నుంచి వచ్చి హిమాచల్‌లో ఆశ్రయం పొందుతున్న ఒక బౌద్ధ సన్యాసి ప్రేరణ అనే చెపుతోంది. వీధుల్లో ఈ చిన్నారని చూసిన బౌద్ధట్రస్టు డైరెక్టర్ లాబానసంగ్ జామ్యాంగ్ ఈమెను గుర్తించి తల్లితండ్రులను ఒప్పించి ఆమెను స్కూలులో చేర్పించాడు. అప్పటినుంచి చదువే పరమావధిగా సాగిన పింకీ అత్యున్నత మార్కుల్లో ఉత్తీర్ణత సాధించింది. నీట్‌లోకూడా అర్హతను సాధించిన ఫీజులు అత్యధికం కావడంతో సాధించలేకపోయింది ఎన్‌జిఒ ఉమాంగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అజయ్ శ్రీవాస్తవ ఈ బౌద్ధ ట్రస్టు డైరెక్టర్‌కు తోడ్పాటునిచ్చాడు. చివరకు 2018లో చైనాలోని ప్రతిష్టాత్మక వైద్యకళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఇటీవలే ధర్మశాలకు వచ్చింది. చైనా ఎంబిబిఎస్ డిగ్రీని పూర్తిచేసుకుని తనను ప్రోత్సహించిన జామ్యాంగ్‌తో కలిసి ఫోటోలు దిగింది. 20 ఏళ్ల తర్వాత హర్యాన్ అర్హత పొందిన వైద్యురాలిగా తిరిగి వచ్చింది. ఇకపై తాను నిరాశ్రయులు, నిరుపేదలు నిర్వాసిత కుటుంబాలకు వైద్యసేవలందిస్తానని ప్రకటించింది. మురికివాడల్లో జీవించిన తాను బౌద్ధగురువు ప్రోత్సాహంతోనే ఈస్థాయికి చేరుకోగలిగానని, తన చదువుకు సార్థకతకోసం నిరుపేదలు, నిరాశ్రయులకు వైద్యసేవలందిస్తానని పింకీ హర్యాన్ చెపుతోంది.

# తెరకెక్కనున్న 'దళపతి 69'



విజయ్ సినిమా కెరీర్‌లో ఆఖరి చిత్రం దళపతి 69ని అత్యంత వైభవంగా ప్రారంభించింది కెవియన్ ప్రొడక్షన్స్. పూజా కార్యక్రమాలతో భారీ సినిమాకు కొబ్బరికాయ కొట్టేశారు. నవరాత్రుల్లో రెండో రోజున ఈ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలు కావడం ఆనందంగా ఉందంటున్నారు మేకర్స్. సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణులు సమక్షంలో ఆత్మీయంగా జరిగింది దళపతి 69 మూవీ పూజ. శనివారం నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. దళపతి కెరీర్‌లో హిస్టారిక్ ప్రాజెక్ట్ ఇది. సిల్వర్ స్క్రీన్ మీద ఆయన చివరిసారిగా కనిపించనున్న చిత్రం ఇదే. దళపతి ఫ్యాన్స్‌కి ఇదొక ఎమోషనల్ ప్రాజెక్ట్. విజయ్ సరసన ఈచిత్రంలో పూజా హెగ్డే నాయికగా నటిస్తున్నారు. బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపిస్తారు. గౌతమ్ వాసుదేవ మీనన్, నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్ట్రెస్ ప్రియమణి, వెటరన్ యాక్టర్ ప్రకాష్ రాజ్, రెయిజింగ్ స్టార్ మమిత బైజు ప్రధాన పాత్రల్లో మెప్పించడానికి సిద్ధమవుతున్నాయి. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కెవియన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా వెండితెర మీద విలక్షణమైన నటనతో బాక్సాఫీస్‌ని షేక్ చేస్తున్న విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న సినిమా ఇది. అనిరుద్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తారు. ప్రదీప్ ఇ రాఘవ్ ఈ సినిమాకు ఎడిటింగ్ విభాగానిన హ్యాండిల్ చేస్తున్నారు. అనల్ అరసు యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. సెల్వ కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. పల్లవి సింగ్ కాస్ట్యూమ్స్ విభాగాన్ని హ్యాండిల్ చేస్తున్నారు. ధీరన్ అదిగారమ్ ఒంద్రు, మాస్టర్ సినిమాలకు పనిచేసిన సత్యన్ సూర్యన్..దళపతి 69ని మరో రేంజ్‌లో చూపి స్తారనే కాన్ఫిడెంట్స్ ఆల్రెడీ ప్రేక్షకుల్లో క్రియేట్ అయింది. ప్యాన్ ఇండియా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. తమిళ్, తెలుగు, హిందీలో 2025 అక్టోబర్‌లో విడుదల కానుంది. ఈ సినిమా విజయ్ లెగసీని దృష్టిలో పెట్టుకుని, ఆయన నటిస్తున్న చివరి సినిమాను అత్యంత భారీగా, తరాలు గుర్తు పెట్టు కునేలా తెరకెక్కించే పనిలో ఉన్నారు మేకర్స్.

# తెలుగు ఫిలిం ఛాంబర్ మీట్ ద ప్రెస్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని తెలుగు చలన చిత్ర పరిశ్రమకి ప్రాతినిధ్యం వహిస్తున్న అపెక్స్ బాడీ అయిన తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ మీడియాలో తెలంగాణకు చెందిన ఒక గౌరవనీయ మహిళా మంత్రి తెలుగు చలనచిత్ర పరిశ్రమకి చెందిన వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించి చేసిన అభ్యంతరకరమైన, ధృవీకరించబడని, వ్యక్తిగత వ్యాఖ్యల పట్ల బాధ, ఆవేదనను వ్యక్తం చేస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, తెలుగు సినీ సెలబ్రిటీలు, ఇతర ఫిల్మ్ ప్రాటర్నిటీ సభ్యులు చాలా మందికి సులువైన టార్గెట్‌గా మారారు. ఇతరుల దృష్టిని ఆకర్షించడం కోసం తెలుగు సినిమాకు సంబంధించిన వ్యక్తులపై చేసిన దుర్మార్గమైన, హేయమైన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా మొత్తం తెలుగు సినీ పరిశ్రమ ఏకతాటిపై నిలబడుతుందని తెలియజేయుచున్నాము. రాజకీయాలు, చలన చిత్ర పరిశ్రమ సమాజంపై గణనీయమైన ప్రభావాన్నిచూపుతాయి. ఈ రంగాలు పరస్పర సహకారం, గౌరవంఅందిపుచ్చుకుంటూ సమాజంలో తమ బాధ్యతను గుర్తెరిగిఉండడం చాలా కీలకం. రాజకీయ నాయకులు అపారమైన అధికారాన్ని కలిగి ఉంటారు. సినిమాలు సాంస్కృతిక కథనాలను రూపొందిస్తున్నాయన్నది వాస్తవం. ఈ రకమైన సంఘటనలు సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, వారు ఉండే ప్రపంచం యొక్క వ్యత్యాసాన్ని తెలియచేస్తూ హైలైట్ అవుతాయి. ప్రజాస్వామ్య దేశంలో వాక్ స్వాతంత్ర్యాన్ని ప్రభావవంతమైన వ్యక్తులు, అధికారంలో ఉన్న వ్యక్తులు దుర్వినియోగం చేయకూడదని పేర్కొనుచున్నాము. అనేక సంవత్సరాల నుంచి గమనించింది. ఏమనగా, వేరే ఏదైనా సమస్యను దృష్టిని మరల్చడం కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని వ్యక్తుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఒక ఫ్యాషన్‌గా మారింది. సంస్కృతిని ప్రభావితం చేయడంలో, సాధారణ ప్రజల దృక్కోణాలను రూపొందించడంలో ఫిల్మ్ ప్రాటర్నిటీ సహాయపడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రాజకీయాలు జీవితాలను ప్రభావితం చేసే విధానాలను రూపొందిస్తాయి. రాజకీయ నాయకులు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలి. సినిమాలు సమాజంలో సామాజిక బాధ్యతను తెలియచేసేలా ప్రతిబింబిస్తాయి. ఈ రెండు ప్రపంచాల మధ్య వ్యత్యాసాన్ని అందరూ అభినందిద్దాం, ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాలకు సమాజం యొక్క అభివృద్ధి కోసం నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్దాం. ఇలాంటి హేయమైన చర్యలను మానుకోవాలని, అందరినీ కోరుతున్నాము. మా మీడియా మిత్రులను నైతిక, వివేకవంతమైన సూత్రాలు, విలువలను పాటించవలసిందిగా కోరుతున్నాము. తెలుగు చలనచిత్ర పరిశ్రమ జాతి/లింగ/మత వివక్ష లేకుండా లౌకిక సంస్థగా ఎల్లప్పుడూ ముందంజలో ఉండి అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను తెచ్చిపెట్టింది. తెలుగు ఫిల్మ్ ఆఫ్ కామర్స్ ఇప్పుడు, భవిష్యత్తులో తమ సభ్యులకు అండగా నిలుస్తుంది. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన సభ్యుల వ్యక్తిగత జీవితాలతో ముడిపడి సున్నితమైన విషయాలపై ఎవరైనా ఈ విధంగా మాట్లాడిన యెడల అలాంటి వారిపై బలమైన తగిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడరాని మరొకసారి తెలియ చేస్తున్నాము.

# బాలీవుడ్‌లో దేదీప్యమానంగా 'రకుల్' కెరీర్

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ బాలీవుడ్ఓ దేదీప్యమానంగా సాగిపోతున్న విషయం విదితమే. సౌత్ నుంచి నార్త్‌కి వెళ్లిన నాటి నుంచి ఏదో సినిమాతో బిజీగానే ఉంది. ప్రేమించి నిర్మాత జాకీ భగ్నాని వివాహం చేసుకుంది. అతడిప్పుడు కొన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రకుల్ భర్తకు సహకారంగా నిలుస్తుంది. తాను చేయాల్సిందల్లా వెనుకుండి చేస్తుంది. జాకీ భగ్నానీ నిర్మించిన సినిమాలు వరుసగా వైఫల్యం చెందడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్నది తెలిసిందే. దేవర, ఫ్యాన్స్ కోసం ఆ సర్‌ప్రైజ్ వచ్చేసింది.



అయినా రకుల్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని అందిస్తూ ముందుకు సాగుతుంది. ఓ వైపు నటిగా కొనసాగుతూనే మరోవైపు ఇల్లాలుగా ఇంటిని చక్కదిద్దుతుంది. ఆ విషయం పక్కన బెడితే రకుల్‌కి తెలుగు సినిమాలో ఆ మధ్య ఓ గొప్ప అవకాశం వచ్చిన విషయం విదితమే. లెజెండరీ నటులు ఎన్టీఆర్ బయోపిక్‌లో భాగంగా శ్రీదేవి పాత్రలో నటించే అవకాశం రకుల్‌నే వరించింది. ఎంతో మంది సీనియర్ నటీమణులున్నా, వాళ్లందర్నీ కాదని దర్శకుడు క్రిష్ రకుల్ ఏరికోరి తీసుకున్నారు. గేమ్ ఛేంజర్ పై లైకా ఆశలు రకులు ఫేస్ కూడా కాస్త శ్రీదేవి రూపానికి దగ్గరగా ఉంటుంది అన్న కారణంగా ఆ ఛాన్స్ వరించింది. దర్శకుడు పెట్టుకున్న నమ్మకాన్ని రకుల్ నిలబెట్టిందనుకోండి. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి తన మనసులో ఏమనుకుంటుందో రివీల్ చేసింది. నా కెరీర్‌లో మర్చిపోలేని అద్భుతమైన క్షణాల్లో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రో నటించడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఓ గొప్ప గౌరవం. నాకు తెలిసి ఆమెలాంటి వారు ఎవరూ ఉండరు. తనలా నటించడం కూడా అసాధ్యం అన్నది నా అభిప్రాయం. ఆమె పాత్ర ఓ గొప్ప అనుభూతినిచ్చింది. శ్రీదేవి అన్ని భాషల్లోనూ నటించారు. అలా నటించడం చిన్న విషయం కాదు. మూడు షిఫ్టులు పనిచేసిన నటి. ఆమె అంటే నాకెంతో అభిమానం అన్నారు.

# 'జనక అయితే గనక' ప్రెస్‌మీట్

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హర్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా జనక అయితే గనక అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్‌లు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. రీసెంట్‌గా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈవెంట్‌లో దిల్‌రాజు మాట్లాడుతూ, ఇప్పటికే మా సినిమాను చాలా మందికి షో వేశాం. ఆ రియాక్షన్సే ఇప్పుడు మీడియాకు చూపించాను. త్వరోలనే మీడియాకి కూడా షో వేస్తాను. మీడియా ముందుకు షో వేయాలంటే కాస్త భయంగానే ఉంటుంది. కానీ మంచి సినిమాను తీశాం. కాబట్టి మీడియాకు ముందూనే షో వేస్తాను. సినిమా హిట్ అయితే అందరికీ సంతోషంగా ఉంటుంది. అక్టోబర్ 6న విజయవాడలో పబ్లిక్ షో వేస్తున్నాం. 8వ తేదీని తిరుపతిలో షో వేస్తున్నాం. హ్యాపీ డేస్, శతమానం భవతి చిత్రాలు ఓవర్సీస్‌లో ముందుగా రిలీజ్ చేశాను. ఆ సెంటిమెంట్‌తోనే ఇప్పుడు కూడా ఈ మూవీని ముందుగా అంటే అక్టోబర్ 10న ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తున్నాను. 11న ఇక్కడ ప్రీమియర్లు వేసి, 12న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నాం అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, మా చిత్రం అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ చూడండి. ఓ ఒక్కర్నీ కూడా నిరాశ పర్చదు. ఇప్పటి వరకు సినిమా చూసిన వాళ్లంతా కూడా బాగుందని చెబుతున్నారు అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, సందీప్ రెడ్డి ఈ కథను కరోనా టైంలో చెప్పాడు. ఇలాంటి పాయింట్‌తో అంటే దిల్‌రాజు ఒప్పుకుంటారా? లేదా? అని సందీప్ అనుకున్నారు. కానీ దిల్‌రాజుకి ఓ ఐదు నిమిషాలు చెప్పడం, ఆ పాయింట్ నచ్చడంతో ముందుకు జరిగింది. ఈచిత్రం మాకు చాలా స్పెషల్. సందీప్‌తో ఆరేళ్లుగా ప్రయాణం చేస్తూ వస్తున్నాను. ఐడియాలజీని నమ్మి ముందుకు వెళ్లండని సాయి దుర్గ తేజ్ చెబుతుంటారు అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, దిల్ రాజు, హర్షిత్‌కి, సుహాస్‌కి థాంక్స్. మా టీజర్‌ను లాంచ్ చేసిన ప్రభాస్‌కి థాంక్స్ అన్నారు. హీరోయిన్ సంగీర్తన



మాట్లాడుతూ, మా చిత్రం అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి. మా టీజర్, ట్రైలర్‌లకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కూడా అందరికీ నచ్చుతుంది అన్నారు.

# అక్టోబర్ 25న 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్‌ఫుడ్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి కనెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితేఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో ఉంది.



ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో ఉంటాయి అన్నారు. మూవీ టీమ్: హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి. కొరియోగ్రఫి: జెడి మాస్టర్.

# 'మేన్షన్ హౌస్ మల్లేష్' టైటిల్ పోస్టర్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షిభాస్కర్ల ప్రధాన పాత్రలలో బాల సతీష్ దర్శకత్వంలో కనక మేడల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ నిర్మిస్తున్న సినిమాకి మెన్షన్ హౌస్ మల్లేష్ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. డైరెక్టర్ శైలేష్ కొలను ఈసినిమా టైటిల్ పోస్టర్‌ని లాంచ్ చేశారు. హీరో శ్రీనాథ్ మాగంటి వైట్ అండ్ వైట్‌లో బ్లాక్ షేడ్స్‌తో కింగ్ చైర్‌లో కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తున్న టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్‌లో గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి డైనమిక్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కనిపించడం క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నారు. అమ్మ ముత్తు డివోపి కాగా, గ్యారీ బిహెచ్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహించారు. త్వరలోనే ఈ మూవీ థియేటర్స్‌లోకి రానుంది. తారాగణం: శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సాయి ప్రసన్న, పద్మ నిమ్మనగోటి, హరి రెబెల్. రచన, దర్శకత్వం: బాల సతీష్, నిర్మాత: రాజేష్, బ్యానర్: కనకమేడల ప్రొడక్షన్స్, సంగీతం:సురేష్‌బొబ్బిలి, డివోపి: అమ్మముత్తు, ఎడిటర్:గ్యారీబిహెచ్, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, పూర్ణాచారి, అనిరుద్ శాండిల్య మారంరాజు, తరుణ్ సైదులు, పబ్లిసిటీ డిజైన్: ది బ్రాండ్ వాండ్ పిఆర్వో: వంశీ-శేఖర్.



# 'క' నుంచి మాస్ జాతర సాంగ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొంది స్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. క సినిమా నుంచి మాస్ జాతర సాంగ్‌ను ఈ నెల 7వ తేదీన విడుదల చేయ బోతున్నారు. సామ్ సిఎస్ మ్యూజిక్ అందించిన క సినిమా నుంచి వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్ ఇప్పటికే రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మాస్ జాతర సాంగ్ మీద కూడా మ్యూజిక్ లవర్స్‌లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. క సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీరామ్ తదితరులు.



# ఈ నెల 5న 'మట్కా' టీజర్ లాంచ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మట్కా. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్ మూవీగా రూపొందుతున్న మట్కాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్ కుమార్ సినిమాటోగ్రాఫర్. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. షూటింగ్ చివరి దశలో ఉన్న మట్కా నవంబర్ 14న విడుదల కానుంది. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్. మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.





# నవరాత్రుల్లో నవరంగులు !



అమ్మవారిని నవరాత్రుల్లో ఒక్కో అవతారంలో పూజిస్తుంటారు కదా! అయితే, కొన్ని ప్రాంతాల్లో రూపానికి తగినట్లుగా తొమ్మిది రోజులూ తొమ్మిది రంగుల దుస్తులను ధరించి భక్తులు దుర్గామాతను కొలుస్తారు. అవేంటంటే..

**మొదటి రోజు : శైలపుత్రి ..** ఈ రోజు పర్వతపుత్రిని తెలుపురంగు దుస్తులు ధరిస్తారు. ఇది ప్రకృతికీ, సంతానానికీ, శాంతికీ, వృద్ధికీ, ప్రశాంతతకూ ప్రతీక అట.

**రెండోరోజు : బ్రహ్మచారిణి** ఈ రోజు ఆకుపచ్చరంగు దుస్తులు ధరిస్తారు. ఇది ప్రకృతికీ, సంతానానికీ, శాంతికీ, వృద్ధికీ, ప్రశాంతతకూ ప్రతీక అట.

**మూడోరోజు : చంద్రఘంట ..** నవరాత్రి మూడోరోజున చంద్రఘంట రూపంలో అమ్మ వారిని పూజిస్తారు. ఈ రంగు సమతుల భావోద్వేగాలకు ప్రతీక. మనలోని కోపం, బాధ, సంతోషం.. లాంటి భావోద్వేగాలు అదుపులో ఉండాలని దీని అంతర్థాం.

**నాలుగోరోజు: కూష్మాండ..** దేవిని ఈ రోజు నారింజ రంగు దుస్తులు వేసుకుని పూజిస్తారు. ఈ రంగు మనలో ఉల్లాసాన్నీ, సానుకూల దృక్పథాన్నీ, ఉత్సాహాన్నీ నింపుతుంది.

**ఐదో రోజు: స్కందమాత..** పసుపు రంగు సంతోషానికీ, ఆశకీ, కాంతికీ చిహ్నమట.

**ఆరోరోజు : కాత్యాయని..** ఎరుపు రంగు ధైర్యసాహసాలకు చిహ్నం. విజయమానికి ప్రతీక. మనలో అంతులేని శక్తిని నింపుతుందట.

**ఏడోరోజు: కాళరాత్రి,** నీలి వర్ణం ముక్తినీ, గాంభీర్యాన్నీ సూచిస్తుంది. ఈ రంగు దుస్తుల్లో అమ్మవారిని పూజించడం వల్ల మనలో స్థిరత్వం, ప్రశాంతత కలుగుతాయి.

**ఎనిమిదోరోజు : మహాగౌరి ,** గులాబీరంగు ప్రేమ, ఆప్యాయత, సామరస్యాలను సూచిస్తుంది. మనోహరంగా ఉండి, బంధాలను మరింత దగ్గర చేస్తుంది.

**తొమ్మిదోరోజు : సిద్ధిధాత్రి..** ఊదా రంగు దుస్తులు ధరించడం ద్వారా జ్ఞానోదయం, విలాసం, వైభవం, శ్రేష్ఠత లభిస్తాయి. సకల సంపదలూ, ఐశ్వర్యాలూ కలుగుతాయని భావిస్తారు. ఇలా దుస్తులే కాదు, ఇంటినీ, మందిరాన్నీ ఈ రంగుల పూలు, ఆకులతోనూ ఈ తొమ్మిదిరోజుల పాటు అలంకరిస్తారట. తద్వారా మనసంతా సానుకూల ఆలోచనలతో ఉండాలన్నదే వీటన్నింటి పరమార్థమట. □

## కొబ్బరి పువ్వు



కొబ్బరి పువ్వు తినడానికి రుచిగా ఉండడమే కాకుండా ఎన్నో ఆరోగ్యకరమైన పోషకాలను కూడా కలిగి ఉంటుంది. □

# సమాజ సేవా నిధుల కోసం..



'అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి' అనుకునే వారు చాలామందే! కానీ ఈ విషయాన్ని చేతల్లో నిరూపిస్తోంది భారత సంతతికి చెందిన టీనేజర్ ప్రిషా తాప్రే. సమాజ సేవ చేయాలన్న లక్ష్యాన్ని చిన్న వయసులోనే ఏర్పరచుకున్న ప్రిషా.. ఈ క్రమంలో పేద చిన్నారుల ఆకలి తీరానచలనుకుంది. ఈ ఆలోచనతోనే ఈ దిశగా పనిచేస్తోన్న ఓ స్వచ్ఛంద సంస్థ కోసం నిధులు సేకరించేందుకు ఇటీవలే ఇంగ్లీస్ ఛానల్‌ను ఈదింది. తద్వారా ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంది ప్రిషా. సమాజ సేవలో ఇది ఆరంభం మాత్రమే! అంటోన్న ఈ అమ్మాయి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసు కుందాం..



ప్రిషా తల్లిదండ్రులది ముంబయి. కొన్నేళ్ల క్రితమే ఇంగ్లండ్‌లోని వాట్‌ఫోర్డ్ సిటీకి వెళ్లి స్థిరపడ్డారు. అక్కడే పుట్టి పెరిగింది ప్రిషా. చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉండే ఆమె.. మరోవైపు క్రీడల పైనా మక్కువ పెంచుకుంది. ఈ ఇష్టంతోనే 12 ఏళ్ల వయసులోనే ఈతను ఎంచుకున్న ప్రిషా అక్కడి వాట్‌ఫోర్డ్ స్విమ్మింగ్ క్లబ్‌లో శిక్షణ తీసుకుంది. వివిధ రకాల క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు కూడా సాధించింది.

**11 గంటలు.. 21 మైళ్లు!...** సమాజ సేవ చేయాలన్నది ప్రిషా మరో ఆకాంక్ష. ఈ క్రమంలో గతేడాది ఛానల్‌కు సంబంధించిన రిలే బృందంలో చోటు దక్కించుకున్న ఈ టీనేజర్. ఈతకు సమాజసేవతో ముడిపెట్టి నిధులు సమకూర్చాలనుకుంది. ఈ ఆలోచనతోనే భారత్, యుకె వ్యాప్తంగా పేద చిన్నారుల సంక్షేమం కోసం పాటు పడుతూ.. వాళ్ల ఆకలి తీర్చుతొన్న 'అక్షయ పాత్ర ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థకు నిధులు సమకూర్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదాలని సంకల్పించుకుంది. ఇందులో భాగంగానే అక్కడి డోవర్ నుంచి క్యాప్ గ్రిస్ నెజ్ ప్రాంతం వరకు సుమారు 21 మైళ్ల దూరాన్ని 11 గంటల 48 నిమిషాల్లో ఈది. ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఒకరిగా గుర్తింపు సంపాదించుకుంది పిషా. ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదడమంటే సవాలే! ఎందుకంటే మంచు గడ్డల్లాంటి చల్లటి నీళ్ల, నీటిలో దాడి చేయడానికి సిద్ధంగా ఉండే జెల్లీ ఫిష్‌లు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్ని తట్టుకొని లక్ష్యాన్ని పూర్తి చేశానంటే నమ్మలేక పోతున్నా. ఈత ప్రారంభించిన తొలి మూడు గంటలు సవాలుగా అనిపించింది. ఆపై ఆడుతూ పాడుతూ ముందుకు సాగాను. అంటోంది టీనేజర్.

**ఇది ఆరంభమే:..** అక్షయ పాత్ర ఫౌండేషన్ నిధుల సమీకరణలో భాగంగా ఇటీవలే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈది సుమారు రూ.4.09 లక్షల నిధుల్ని సమీకరించిన ప్రిషా.. సమాజ సేవలో తాను చేసిన మొదటి మంచి పని ఇదే అంటోంది. భారత్, యూకెల్లో చిన్నారుల సంక్షేమం కోసం కృషి చేస్తోన్న అక్షయ పాత్ర ఫౌండేషన్ కోసం నిధులు సమీకరించడం సంతోషంగా ఉంది. తొలి ప్రయత్నంలోనే సుమారు రూ.4 లక్షలకు పైగా నిధులు సమీకరించగలిగాను. సమాజ సేవలో భాగంగా నా జర్నీ దీంతోనే మొదలైంది. ఇది చాలా సంతృప్తిగా అనిపిస్తోంది. అందుకే దీన్ని ఇలాగే కొనసాగించాలనుకుంటున్నా.. అంటోంది ప్రిషా. ఇలా చిన్న వయసులోనే పెద్ద మనసుతో ఆలోచిస్తోన్న ఈ ఇండో-బ్రిటన్ అమ్మాయి ప్రయత్నాన్ని చాలామంది కొనియాడుతున్నారు. □

## నేడు అలంకరణ

# శ్రీ అన్నపూర్ణ దేవిగా దుర్గమ్మ



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో మూడవ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిబిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేథాశక్తి, వృద్ధి చెందు తుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్‌సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహి స్తుంది. ప్రపంచ సృష్టి పోషకరాలు 'అమ్మ' అనే అంతరార్థం ఈ అవతారంలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. బుద్ధి, జ్ఞానాలను ఈ తల్లి వరంగా ప్రసాదిస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచే భక్తుల పోషణాభారం వహించటమే కాక, జ్ఞాన సంపద, వైరాగ్యం కలిగించి తద్వారా అత్యుత్తమమైన మోక్ష మార్గం ప్రసాదిస్తుందని ఆర్షవాక్యం.

**అలంకారం:** అమ్మవారిని గడపపచ్చ వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహీదేవ్యన్నం స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దధ్యన్నం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్







# దాండియా ఆడదాం..

దేశవ్యాప్తంగా నవరాత్రి సందడి మొదలైంది. ఓవైపు భక్తి భావన.. మరోవైపు నృత్యాలతో కోలాహలం. చిన్నాపెద్దా ఓ చోట చేరి నవరాత్రులన్నీ సందడిగా గడిచిపోతాయి. నవరాత్రి అనగానే గుర్తొచ్చేది దాండియా కూడా! ఈ గుజరాతీ జానపద నృత్యం మనకీ కొత్తేమీ కాదు. స్నేహితులతో సరదాగా అలా ఆడిపాడడానికి ఉత్సాహం చూపేవారూ ఎందరో! అయితే దాండియా అంటే సంగీతానికి తగ్గట్టుగా పాదం కదిపేయడమే కాదు. ఆహార్యమూ నృత్యం చేస్తున్నట్లే ఉంటుంది. అలలుగా కదిలే గాగ్రా.. ఆ సందడికి సవ్వడి చేసే గవ్వలూ, మువ్వలూ.. వెలుగులకు తళుక్కుమనే అద్దాలూ! ఇక పెద్ద జుంకీలు, పట్టీలు, నెక్లెస్‌లు, గాజులను జతచేస్తే పెరిగే అందమే వేరు. కానీ తొలి ప్రాధాన్యం మాత్రం రంగురంగులతో మెరిసిపోయే వస్త్రాలదే ! దాండియా నృత్యంలో మనది అందె వేసిన చేయి కాకపోయినా.. ఆ వస్త్రధారణలో నలుగురితో అలా అలా ఆడిపాడినా వచ్చే సంతృప్తే వేరు. మీరూ ఆ ఆనందాన్ని ఆస్వాదించాలనుకుంటే ఈ గాగ్రా లేదా చనియా చోలీలను చూసేయండి. కోట్‌తో, అటాచ్‌డ్ చున్నీతో వేగంగా సిద్ధమవడంలో సాయం చేయడమే కాదు.. సౌకర్యవంతంగానూ అనిపిస్తాయి. మనమూ వీటిని ప్రయత్నించి మురిసిపోదామా? సరదాగా చేద్దామా.. □





# నేడు నానబియ్యం బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం:** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు.

## చెలి చిట్కా

పాలలో పుదీనా ఆకులు వేస్తే విరగవు

## ఆరోగ్య భాగ్యం

# అక్యులార్ ట్యూబర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

కంటికి వచ్చే క్షయ వ్యాధినే అక్యులార్ ట్యూబర్క్యులోసిస్ అని అంటారు. ఇది 1.4-5.74% మందిలో కన్పించే గ్రాన్యులో మాటస్ ఇన్ఫెక్షన్ ఇండియాలో 0.11.5/ ఆఫ్రికాలో 2.8% అమెరికాలో 0.5%, చైనా 12.4% ఇటలీ 13.8%,ఇరాక్ 11.4 జపాన్‌లో 20%, బోస్టన్ 9.86%, సౌదీలో 17.8% మందిలో అక్యులార్ ట్యూబర్క్యులోసిస్ కన్పిస్తుంది. దీని వల్ల కంటి చూపులో తేడా కాకుండా కంటికి డామేజ్ కల్గి శాశ్వత అంధ్యత్వం వస్తుంది.

ఇది పల్మోనరీ టి.బి. వున్న వారిలో వస్తుందని చెప్పలేము. రక్తం, గళ్ళతో కలుషితం కావడం వల్ల, లింఫాటిక్స్ ద్వారా వస్తుంది.

ఇది హైలర్ గ్రంధికి టి.బి. ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వస్తుంది. హైలర్ గ్రంథి పగిలినప్పుడు బాసిల్లె రక్తంలో కలిసి కంటికి వచ్చే అవకాశం ఉంది. పెరి బ్రాంభియల్ గ్రంథులు టి.బి. అప్పర్ లోబ్స్‌లో ఉన్నప్పుడు వస్తుంది. ఇది నయమైన చాలా కాలం తర్వాత కంటికి వచ్చే అవకాశం ఉంది. ట్యూబర్క్యులస్ ప్రోటీన్ హైపర్ సెన్సివిటీ వల్ల వస్తుంది.

ఇది 4 రకాలుగా వస్తుంది.

ఎ. ఫాలిన్ బాడీ రియాక్షన్: టిస్యూ సెన్సివిటీ తగ్గడం వల్ల వస్తుంది. ఇవి దానంతట అదే తగ్గిపోతుంది. లేదా కోరాయిడ్, ఐరిస్, రెటీనా పై చిన్న మిలియరీ ట్యూబర్క్యుల్స్ లాగా ఉంటుంది.

బి. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న, ఇన్ఫెక్షన్స్ వల్ల హైపర్ సెన్సివిటీ ఏర్పడిన వస్తుంది.

సి. యుక్త వయస్కుల్లో సిస్టిమిక్ ఇన్ఫెక్షన్ తగ్గిన తర్వాత వస్తుంది. ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో క్రానిక్‌గా ఉంటుంది. తరుచుగా వచ్చే ఆస్కారముంది. ఉదా: స్క్లీరో కెరటైటిస్.

డి. పెద్దవారిలో వస్తుంది. క్రానిక్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. **ఉదా:** క్రానిక్ యువైటిస్.

చరిత్ర : 1707లో మొదటి అక్యులార్ క్షయ కంటికి రావడం గుర్తించారు ఇది ఎండమిక్ ఏరియాలో ఎక్కువగా వస్తుంది. 1855లో ఎడ్వర్డ్ వాన్ జాగర్, 1867 కోన్హమ్ అనే ఇద్దరు శాస్త్రవేత్తల కృషి ఫలితంగా



కోరాయిడల్ ట్యూబర్క్యుల్‌కి మొదట రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కంటికి క్షయ వస్తుందని అందరికి తెలియ వచ్చింది. **రకాలు: 2 రకాలుగా ఉంటుంది.**

**ఇంట్రా అక్యులార్ టైప్ :** డైరక్ట్ ఇన్ఫెక్షన్, ఇన్‌డైరక్ట్ ఇన్ఫెక్షన్ ఇది హైపర్ సెన్సివిటీ రెస్పాన్స్ మైకో బాక్టీరియల్ ఆంటిజెన్స్‌ను బట్టి ఉంటుంది. ఇది యుని (ఒక ప్రక్క), బై లెటరల్ రెండు ప్రక్కల వస్తుంది.

**సూపర్ ఫిషియల్ టైప్ :** ఇది రెండు రకాలుగా ఉంటుంది.

- ప్రైమరీ ఇన్ఫెక్షన్, • సెకండరీ ఇన్ఫెక్షన్

**ప్రైమరీ ఇన్ఫెక్షన్ :** టి.బి. కాంజెక్టివైటిస్ : బైటి నుంచి ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు వస్తుంది. ఇది శరీరంలో ఎక్కడైనా రావచ్చు. అరుదుగా వస్తుంది. పిల్లలు, యుకనత వయస్కుల్లో వస్తుంది. ఇది క్యుటేనియస్ టి.బి. ల్యూపస్ ఇన్ఫెక్షన్ వల్ల కనురెప్పలు, కంజెక్టివా (కనుగుడ్డు తెల్ల భాగం), కార్నియా ఎఫెక్ట్ అవుతుంది. కార్నియల్ అల్సరేషన్ ఏర్పడుతుంది. □


# క్రిములు ఫ్రిజ్‌లో..

చాలా వరకూ స్కిన్ కేర్ ఉత్పత్తులపై ఎండ తగలని, చల్లగా ఉండే ప్రదేశాల్లో ఉంచమనే ఉంటుది. చర్మానికి చల్లగా వేసే ప్యాక్‌లు ఎంత హాయిగా అనిపిస్తాయో! అలాంటప్పుడు వీటినీ ఫ్రిజ్‌లో పెట్టి వాడుకుంటే..? ఆహార పదార్థాలు త్వరగా పాడవకుండా ఫ్రిజ్‌లో పెడతాం కదా! అది స్కిన్ కేర్ ఉత్పత్తులకూ వర్తిస్తుంది. సహజ, సేంద్రియ ఉత్పత్తుల్లో నిల్వ కారకాలు వాడరు. దీంతో త్వరగా పాడయ్యే అవకాశమెక్కువ. ఇలాంటప్పుడు వాటిని ఫ్రిజ్‌లో పెడితే త్వరగా పాడవ్వవు. కళ్లు ఉబ్బడం, మంట పుట్టడం లాంటివి జిగిరితే చల్లని నీటిలో తడిపి, పిండేసిన వస్త్రాన్ని కళ్లపై ఉంచుతాం. కీర, బంగాళదుంప ముక్కల్ని చల్లగా ఉంచినా త్వరగా ప్రయోజన ఉంటుంది గమనించారా? ముఖం మంటగా ఉంచినప్పుడు, ఏవైనా అలర్జీలు వచ్చినా చల్లగా ఏదైనా ఉంచితే ఎంత హాయిగా ఉంటుంది? అన్నీ ప్రయోజనాలే. ఇంకెందుకు ఆలస్యం.. క్రీములన్నీ ఫ్రిజ్‌లో పెట్టేద్దాం అంటారా? ఆగండాగండి..చల్లదనం చర్మానికి మంచిదే!కానీ అన్నింటికీ ఒకే మంత్రం అంటేఎలా? ఐ క్రీములు అలసిన కళ్లను సేదతీరుస్తాయి. ఉబ్బు,గీతలు వంటివీ తగ్గస్తాయి. వీటిని పెడితే ప్రయోజనమే. జెల్ ఆధారిత, షీట్ మాస్క్‌లుకూడా చల్లగా ఉన్నప్పుడు మరింత ప్రయోజనాన్ని అందిస్తాయి. పైగా చర్మానికి తాజా లుక్‌ని ఇస్తాయి. వీటినీ పెట్టొచ్చు. ఇక సీరమ్‌లు.. ముఖ్యంగా విటమిన్ సి ఉన్నవి ఆక్సిడేషన్‌కి గురయ్యే అవకాశమెక్కువ.కాబట్టి, వీటికీ చోటివ్వొచ్చు. అలోవెరా జెల్, రోజ్‌వాటర్, మిస్ట్‌లు.. అన్నీ మేలు చేసేవే! అయితే ఆయిల్ బేస్డ్, క్లే ఆధారిత ఉత్పతత్తులను పెడితే వాడటానికి ఇబ్బందిగా మారతాయి. ఇక క్రీముల్లో బోలెడు పదార్థాలను వాడతారు. అవి వేటికవే విడిపోయేప్రమాదం ఉంటుంది. సన్‌స్క్రీన్‌దీ అదే పరిస్థితి. కాబట్టి, వాటిని గది ఉష్ణోగ్రతకే పరిమితం చేస్తే సరి. అయితే వాటి మూతలు గట్టిగా పెడుతున్నారా అన్నది గమనించుకోవడం మాత్రం తప్పనిసరి. □



# ఎముకల ఆరోగ్యం కోసం..

మహిళలకు ఎదురయ్యే సమస్యల్లో ఆస్టియో పోరోసిస్ ఒకటి. ఎముకలు బలహీనపడి, విరిగిపోవడం ఈ సమస్యలోకని పిస్తుంది. పురుషులతో పోల్చితే మహిళల్లోనే ఆస్టియో పోరోసిస్ రిస్క్ ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు హార్మోన్ల మార్పులే కారణమంటు న్నారు. ముఖ్యంగా ఎముక ఆరోగ్యంలోకీలకపాత్ర పోషించే ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు మెనోపాజ్‌కు చేరువయ్యే మహిళల్లో తగ్గిపోతాయి. ఫలితంగానే ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు. ఈ క్రమంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే



కొన్ని పదార్థాలు తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్నారు.

- వెన్న తొలగించిన పాలు, కప్పు పెరుగు తీసుకోవడం వల్ల రోజువారీ శరీరానికి కావాల్సిన క్యాల్షియంలో 30 శాతం వరకూ అందుతుంది. అలాగే విటమిన్'డి'ని కూడా పొందచ్చు.
- . ఛీజ్‌లో కూడా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. అయితే ఇందులో క్యాలరీల శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మోతాదుకు మించకుండా తీసుకోవాలి.
- కోడిగుడ్లలో క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. శరీరానికి అవసరమైన విటమిన్ 'డి' కూడా అందుతుంది. కాబట్టి రోజుకో గుడ్డు తీసుకోవడం తప్పనిసరి.
- పాలు, పాల పదార్థాలు నచ్చని వారు పాలకూర తీసుకోవచ్చు. కప్పు ఉడికించిన పాలకూరలో రోజులో శరీరానికి అవసరమైన క్యాల్షియంలో 25 శాతం వరకూ అందుతుంది. దీంతోపాటు పీచు, ఇనుము, 'ఎ' విటమిన్ కూడా శరీరానికి అందుతాయి. □

# పాస్తా రుచిగా

పిల్లలు ఎప్పుడైనా స్పైసీ స్నాక్ కావాలని మారాంచేస్తే మసాలా పాస్తాను తయారు చేయండి.

**కావలసినవి :** పాస్తా-ఒకటిన్నర కప్పు,చిన్నగా తరిగిన, అల్లం, వెల్లుల్లి ముక్కలు-అర టీస్పూన్ చొప్పున, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి-రెండు చొప్పున, క్యారెట్, క్యాప్సికం ముక్కలు టేబుల్‌స్పూన్ చొప్పున, ఉప్పు-రుచికి సరిపడా, చిన్నగా తరిగిన టొమాటోలు-రెండు మిరియాలపొడి-పావు టీస్పూన్, గరంమసాలా, కారం, ధనియాల పొడి-అర టీస్పూన్ చొప్పున, టొమాటోసాస్-టేబుల్‌స్పూన్, రెడ్‌చిల్లీసాస్-టీస్పూన్, కొత్తిమీర తురుము-గుప్పెడు.

**తయారీ :** గిన్నెలోని ఐదు కప్పుల నీళ్లు తీసుకుని వేడిచేయాలి. కొద్దిగా ఉప్పు, కాస్త నూనె వేయాలి. ఇలా నూనె వేయడం వల్ల పాస్తా అతుక్కోకుండా పొడిపొడిగా ఉంటుది. నీళ్లు మరుగుతున్నప్పుడు గోధుమ పాస్తా వేసి మెత్తగా ఉడికించాలి. నీళ్లు లేకుండా వడకట్టుకుని ప్లేటులో వేసుకోవాలి. కడాయిలో నూనె పోసి అల్లం, వెల్లుల్లి తరుగు, తర్వాత ఉల్లిపాయ, పచ్చిమర్చి ముక్కలు, క్యారెట్, క్యాప్సికం, టొమాటో ముక్కలు వేసుకుని వేయించాలి. మూడు వంతులు వేగిన తర్వాత మరియాల పొడి, కారం, గరం మసాలా, ధనియాల పొడులను వేయాలి. □



# టీమిండియాలోకి డేంజరస్ బౌలర్!



## 6న టి20 సిరీస్‌కు టీమ్ సిద్ధం

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ నుండి ఈ సిరీస్ మొదలు కానుంది. మొదటి టీ20 మ్యాచ్ ఈ నెల 6వ తేదీన గ్వాలియర్ వేదికగా జరగనుంది. రెండో టి20 9వ తేదీన ఢిల్లీ వేదికగా, మూడో టి20 12న హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి. రెండు మ్యాచ్‌ల టెస్టులో బంగ్లాదేశ్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక గ్వాలియర్‌లో ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం ఇప్పటకే టీమిండియా జట్టును ప్రకటించగా, ఈ సారి కొందరు కొత్త ముఖాలను కూడా చేర్చారు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే సీనియర్లకు భారత్ సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. యువ జట్టును ఎంపిక చేశారు.

ఈ టీమ్‌కు సూర్యకుమార్ నాయకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఫాస్ట్ బౌలర్ మయాంక యాదవ్ పేరు కూడా ఉంది. మయాంక్ యాదవ్ తన వేగం, ఖచ్చితమైన లైన్ అండ్ లెన్త్ కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024తో వెలుగులోకి వచ్చాడు. మయాంక్ తొలిసారిగా జాతీయ స్థాయికి చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా లేదా అనే విషయం ఏమీ చెప్పలేకుండా ఉంది. ఈ జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, హార్ధిక్ పాండ్య, రియాన్ పరాగ్, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణయ్, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్, జితేశ్ శర్మ, నితీస్‌రెడ్డి, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. కాగా యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి నిచ్చిన నేపథ్యంలో అభిషేక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. వన్ డౌన్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆ తర్వాత రియాన్ పరాగ్, రింకూ సింగ్, హార్ధిక్ పాండ్యా, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ వరుసగా క్రీజులోకి వచ్చే అవకాశం ఉంది. పేస్ ఆల్ రౌండర్లుగా హార్దిక్, దూబే తుది జట్టులో ఉండటం దాదాపుగా ఖరారైంది. దీంతో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి ఎదురు చూపులు తప్పేలా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రవి బిష్ణోయ్ ఎంపిక దాదాపు ఖరారు అయినట్లే. వరుణ్ చక్రవర్తికి నిరాశ తప్పేటట్లు కనిపిస్తోంది.



## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

### 16 పతకాలతో అదరగొడుతున్న అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లు అదరగొట్టేస్తున్నారు. 19 దేశాలు తలపడుతున్న ఈ పోటీల్లో టీమిండియా పతకాల పట్టికలో దూసుకుపోతోంది. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ హవా కొనసాగుతోంది. భారత్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాలను కైవసం చేసుకుంటున్నారు. పురుషుల విభాగంలో టీమిండియా త్రయం తాజాగా స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ముకేశ్ నేలపల్లి, రాజవర్ధన్, హర్సిమర్ సింగ్ రత్తా 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో మెరుపులు మెరిపించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్ర స్థానంలో కొనసాగుతోంది.

ఇప్పటి వరకూ భారత్‌కు 16 పతకాలు లభించాయి. ఇందులో 11 బంగారు పతకాలు ఉండగా, ఒక రజత పతకం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. అంతకు ముందుకు భారత్ క్రీడాకారిణి ఖుషి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషనల్‌లో ఖుషీ 477.3తో మూడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది బరిలోకి దిగిన ఫైనల్లో నార్వేకు చెందిన సినోవీ బర్గ్ 458.4తో స్వర్ణం, నార్వేకు చెందిన కరోలిన్ లుండ్ 458.3తో రజతం సాధించారు. అంతకు ముందు అర్హత రౌండ్‌లో ఖుషి ఏడో స్థానంలో నిలిచింది. నలుగురు క్రీడాకారిణులు పాయింట్లు సమమవగా, కౌంట్ బ్యాక్‌లో ఖుషి ఏడు, ఇటలీకి చెందిన అనా షివాన్ 8వ స్థానం సాధించి ఫైనల్లో అడుగు పెట్టారు.

## మ్యాచ్ ఫిక్సింగ్‌లో..
## శ్రీలంక స్పిన్నర్‌పై నిషేధం

**న్యూఢిల్లీ:** శ్రీలంక స్టార్ క్రికెటర్, లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రవీణ్ జయ విక్రమపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) కొరడా ఝుళిపించింది. ఈ లంక స్పిన్నర్‌ను ఏడాది పాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి బ్యాన్ విధించింది. ఐసిసి అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు జయవిక్రమ అంగీకరించడంతో అతనిపై నిషేధం విధించింది. ఇందులో భాగంగా కోడ్‌లోని ఆర్టికల్ 2, 4, 7ని జయ విక్రమ ఉల్లంఘించినట్లు తేలింది. జయ విక్రమ చివరిసారిగా 2022లో శ్రీలంక తరపున ఆడాడు.

అంతకు ముందుకు జయ విక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపింది. 25 ఏళ్ల జయ విక్రమ మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించారని ఐసిసి ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు, 2021 లంక ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అతనిపై ఈ అభియోగాలు మోపింది. జయ విక్రమ లంక ప్రీమియర్ లీగ్‌లో 2021లో జఫ్న కింగ్స్ తరపున ఆడగా, ఆ జట్టు టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత 2024 సీజన్‌లో జయ విక్రమ దంబుల్లా సిక్సర్ తరపున ఆడాడు.

# టీమిండియాకు బిగ్ షాక్



## విక్టరీతో మహిళా టోర్నీ ప్రారంభించిన పాకిస్థాన్

### ఈ రెండు జట్ల మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్-2024 రెండవ మ్యాచ్ పాకిస్థాన్-శ్రీలంక మధ్య గ్రూప్ ఎలో చేరింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. శ్రీలంకను 31 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక శ్రీలంక మహిళా జట్టు తన మొత్తం ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్‌తో మ్యాచ్‌కు ముందు శ్రీలంకపై విజయం పాకిస్థాన్‌కు మనో ధైర్యాన్ని పెంచిందనే చెప్పాలి. పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా 30 పరుగులు, 2 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది. టాస్ గెలిచిన పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. అయితే చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్ గుల్ ఫిరోజా 2 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆమె భాగస్వామి మునిబా ఆలీ 11 పరుగులు అందించింది. సిద్రా అమీన్ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేక 10 బంతుల్లో 12 పరుగులు చేసి 32 పరుగుల వద్ద 3వ వికెట్‌గా ఔటైంది. ఒమైమా సొహెల్ 18 పరుగులు చేయగా, నిదా దార్ 22 బంతుల్లో 23 పరుగులు చేసింది. ఈ క్రమంలో మరికొన్ని వికెట్లు పడిపోయాయి. దీని వల్ల పాకిస్థాన్‌కు 100 స్కోరు చేయడమే కష్టమేమో అనిపించింది.

కానీ చివరి ఓవర్లలో ఫాతిమా సనా తుఫాను బ్యాటింగ్‌తో 20 బంతుల్లో 3 ఫోర్ల సహాయంతో 30 పరుగులు చేసింది. ఇందులో ఒక సిక్స్ కూడా ఉంది. శ్రీలంక తరపున ఉదేశిక ప్రబోధిని 3 వికెట్లు, సుగంధిక కుమారి 3 వికెట్లు తీశారు. కాగా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంకకు మూడో ఓవర్‌లోనే తొలి భారీ దెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు కేవలం 6 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత విష్మి గుణరత్నే సహా కొన్ని వికెట్లు వేగంగా పడిపోయాయి.. గుణరత్నే బ్యాట్ నుండి 20 పరుగులు వచ్చాయి. ఇతర బ్యాట్సమెన్లలో నీలక్షిక సిల్వా మాత్రమే గరిష్టంగా 22 పరగులతో రెండంకెల స్కోరు చేరుకోవడంలో విజయవంతమైంది. ఇది కాకుండా ఎవరూ గణనీయమైన సహకారం అందించ లేకపోయారు. పాకిస్థాన్ తరపున సాదియా ఇక్బాల్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టింది. శ్రీలంకపై అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించిన పాక్ జట్టుకు తదుపరి సవాల్ భారత్ జట్టుతోనే ఉంది. ఈ రెండు జట్ల మధ్య ఈ నెల 6వ తేదీన మ్యాచ్ జరగనుంది.

## ఇరానీ కప్‌లో ముంబాయి భారీ స్కోర్

### లక్ష్య ఛేదనలోనరెస్టాఫ్ ఇండియా దూకుడు



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్‌లో రంజీ ఛాంపియన్ ముంబాయ్ జట్టు భారీ స్కోరు సాధించింది. 537 పరుగులు చేసి ముంబయి ఆటగాళ్లు సత్తా చూపించారు. అయితే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించే దిశగా బరిలోకి దిగిన రెస్టాఫ్ ఇండియా దూకుడును ప్రదర్శిస్తోంది. లక్నో వేదికగా జరుగుతున్న ఇరానీ కప్ రంజీ ఛాంపియన్ మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా ఆ జట్టు 74 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ 212 బంతుల్లో 151 పరుగులతో నాటౌట్‌గా 12 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి శతకంతో మరిశాడు. ఇక ఇషాన్ కిషన్ 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ 30 పరుగులతో నిలకడగా ఆడుతున్నాడు. కాగా తొలి ఇన్నింగ్స్‌లో రెస్టాఫ్ ఇండియా ఇంకా 248 పరుగులు వెనుకవడి ఉంది. అంతకు ముందు ఓవర్ నైట్ స్కోరు 9 వికెట్ల నష్టానికి 536 పరుగులతో ఆట ప్రారంభించిన ముంబయ్ ఒక్క పరుగు మాత్రమే జత చేసి ఆలౌట్ అయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.